అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

బుధవారం 15-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 9 | సంచిక : 45 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 16 పేజీలు | వెల : 6.50

త్రిపుర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌పై దాడి

చీర, జాకెట్టు చించి బీజేపీ శ్రేణుల అరాచకం

- బీజేపీ ఎమ్మెల్యేకు సహకరించటంలేదంటూ బరితెగింపు



అగర్తల : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో ఎనలేని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న బీజేపీ రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని సైతం ఎన్నికల్లో వినియోగించుకునేందుకు బరితెగిస్తోంది. సహకరించని నేతలపై భౌతిక దాడులకు పాల్పడుతోంది. ధర్మనగర్ సిట్టింగ్ ఎమ్మెల్యే విశ్వబంధుసేన్ తరపున ప్రచారానికి సహకరించలేదనే అక్కసుతో సొంత పార్టీకి చెందిన సీనియర్ నేత, పైగా త్రిపుర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ బర్నాలి గోస్వామిపై మహిళా మోర్చా నాయకులతో దాడి చేయించారు. ఈ దాడిలో ఆమె చేతికి ...5లో

బీబీసీపై ప్రతీకారం

ఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో ఐటీ సోదాలు

- పాత్రికేయుల ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌లు స్వాధీనం
- కేంద్ర దర్యాప్తు సంస్థలతో సర్కార్ కక్ష సాధింపు
- అబ్బే..ఇది కేవలం ఐటీ సర్వే : సంబంధిత అధికారులు
- ఐటీ అధికారులకు సహకరిస్తున్నాం : బీబీసీ
- మోడీ సర్కార్‌పై ప్రతిపక్షాల ఆగ్రహం
- అదానీ అక్రమాలపై విచారణ లేదు..ఎందుకు? : ప్రతిపక్షాలు

BBC NEWS

అదానీ వ్యవహారంలో వాస్తవాలు బయటకు రావాలని దేశం యావత్తు కోరుకుంటుంటే... కేంద్రం మాత్రం బీబీసీని టార్గెట్ చేసింది. అదానీ గ్రూప్ ఆర్థిక అవకతవకలు, అక్రమాలపై విచారణ జరపకుండా.. పాలకులకు వ్యతిరేకంగా వార్తా కథనాలు రాసిన మీడియా సంస్థలపైకి కేంద్ర దర్యాప్తు సంస్థల్ని ప్రయోగిస్తున్నది. మంగళవారం బీబీసీ కార్యాలయాలపై ఐటీ సర్వేలు, దాడులు దేశ రాజకీయాల్లో సంచలనం రేపాయి. ఐటీ, సీబీఐ, ఈడీలను ప్రయోగిస్తూ మీడియా సంస్థల్ని బెదిరిస్తోందని 'ద ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా' ఆందోళన వ్యక్తం చేసింది. బీబీసీలో ఐటీ సోదాలు.. దేశంలో పత్రికా స్వేచ్ఛపై జరిగిన దాడిగా అభివర్ణించింది.



న్యూఢిల్లీ : గుజరాత్ అల్లర్లపై సంచలనాత్మక డాక్యుమెంటరీ రూపొందించిన బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ (బీబీసీ)పై మోడీ సర్కార్ ప్రతీకార చర్యలకు దిగింది. భారత్‌లోని బీబీసీ కార్యాలయాలపై మంగళవారం ఆదాయపు పన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. బీబీసీ-ఢిల్లీ, ముంబయి కార్యాలయాల్లో ఐటీ అధికారులు సర్వే నిర్వహించారని జాతీయ మీడియాలో వార్తా కథనాలు వెలువడ్డాయి. పన్ను ఎగవేత ఆరోపనలపై ఈ దర్యాప్తు సాగుతుతోందని తెలిసింది. బీబీసీలో పనిచేస్తున్న సిబ్బంది ఫోన్లను ఐటీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సిబ్బంది ఎవర్నీ బయటకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వలేదు. సోదాలు మొదలైన కొద్ది గంటలకు కొంతమందిని వారి ఇండ్లకు పంపినట్టు వార్తలు వెలువడ్డాయి. ఐటీ దాడుల వ్యవహారంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.

"ఇది కేవలం సర్వే మాత్రమే. ఐటీ దాడులు కాదు" అని ఐటీ అధికారులు మీడియాకు తెలిపారు. పన్నుల అవకతవకల ఆరోపణలపై ఈ సర్వే నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఉద్యోగులు కంప్యూటర్లు వాడొద్దని, ఇంట్లోనే ఉండాలని అధికారులు చెప్పినట్టు తెలుస్తోంది. పాత్రికేయుల ఫోన్లను, ల్యాప్‌ట్యాప్లను కూడా స్వాధీనం చేసుకున్నారని సమాచారం. అవకతవకలకు సంబంధించి ఏవైనా ఆధారాలు గుర్తిస్తే, ఈ సర్వేను కాస్తా ఐటీ సోదాలుగా మార్చే అవకాశముందని సంబంధిత అధికారుల్లో ఒకరు మీడియాకు చెప్పారు. తమ కార్యాలయాల్లో ఐటీ విభాగం నిర్వహిస్తున్న సర్వేపై బీబీసీ స్పందించింది. "ప్రస్తుతం ముంబయి, ఢిల్లీలోని బీబీసీ కార్యాలయాల్లో ఐటీ అధికారులున్నారు. మేం వారికి సహకరిస్తున్నాం. ఈ వ్యవహారం త్వరలోనే సద్దుమణుగుతుందని ...8లో

అప్రకటిత ఎమర్జెన్సీ : కాంగ్రెస్



ప్రధాని మోడీపై వీడియో ప్రసారం చేసినందునే ఐటీ దాడులు జరుగుతున్నాయని కాంగ్రెస్, సమాజ్‌వాదీ, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్..తదితర పార్టీలకు చెందిన విపక్ష నేతలు అభిప్రాయపడ్డారు. దేశంలో ...8లో

బీజేపీ చేతిలో ఐటీ, సీబీఐ, ఈడీ కీలుబొమ్మలు : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఐటీ, సీబీఐ, ఈడీ లాంటి సంస్థలు బీజేపీ చేతిలో కీలుబొమ్మలుగా మారాయని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. వాట్ ...8లో

బడి ఎరుగని పల్లెలు..!

ఆదివాసీ పిల్లలకు అందని ప్రాథమిక విద్య

- పాఠశాలల నిర్మాణంలో ఐటీడీఏ అలసత్వం
- అక్షరాలకు దూరమవుతున్న చిన్నారులు
- పట్టించుకోని అధికారులు

కొండ కోనల మధ్య అలరారుతున్న అందమైన పల్లెలివి. ప్రకృతి రమణీయతకు అద్దం పడుతున్న ఈ పల్లెల్లో అక్షరజ్ఞానం లేకుండా పోతోంది. శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధి చెందిన ఈ రోజుల్లోనూ ఏజెన్సీ ప్రాంతాల్లో కనీసం బడులు లేవంటే ఆశ్చర్యం కలుగకమానదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ గ్రామాల్లో ఇప్పటికీ బడులు నిర్మించలేదు. గతంలో కొన్ని చోట్ల పాకల్లో నడిచినవి నేడు కనుమరుగయ్యాయి. దీంతో అక్కడ నివాసముంటున్న ఆదివాసీ గిరిజన చిన్నారులకు అక్షరాలు నేర్పేవారు లేరు. బడులను అభివృద్ధి చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యాభివృద్ధికి పాటుపడుతున్నమని చెబుతున్న ప్రభుత్వాలు.. ఏజెన్సీ ప్రాంతంలో కనీసం బడి కూడా లేని విషయాలపై దృష్టిసారించడం లేదు. ఫలితంగా ఈ పేద గిరిజన చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ఆశ్రమ పాఠశాలల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఏజెన్సీ పరిధిలో ఇలాంటి బడులు 920 వరకు ఉండగా.. వీటి పరిధిలో సుమారు 15వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఐటీడీఏ ఏర్పడి అనేక ఏండ్లు గడుస్తున్నా ఏజెన్సీ పరిధిలోని కొన్ని పల్లెల్లో ఇప్పటికీ బడులు లేవు. జిల్లా వ్యాప్తంగా మొదటి నుంచి అసలు బడులే లేని గ్రామాలు సుమారు 20వరకు ఉంటాయని అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. దాంతోపాటు ఇటీవల రేషనలైజేషన్‌లో ఎత్తేసినవి అదనం. ఇలా పాఠశాలలు లేని ఏజెన్సీ గ్రామాలు చాలా ఉన్నాయి. దీంతో ఈ గ్రామాల పరిధిలోని విద్యార్థులు ప్రాథమిక విద్యకు దూరమవుతున్నారు. కొందరు ఆటల్లో.. మరికొందరు చిన్నారులు పనుల్లో నిమగ్నమవుతున్నారు. విద్యకు దూరమవడంతో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోంది. విద్యాహక్కు చట్టం ప్రకారం 20మంది పిల్లలు ఉన్న చోట తప్పనిసరిగా బడిని ఏర్పాటుచేసి చదువు చెప్పాలనే నిబంధన ఉన్నప్పటికీ ఐటీడీఏ అధికారులు ...5లో

ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం పీచర గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన పిల్లలు వీరు. ప్రస్తుతం ఈ గ్రామంలో 23మంది చిన్నారులు ఉన్నారు. కానీ ఇక్కడ బడి లేకపోవడంతో ఈ బాలలు ప్రాథమిక విద్యకు దూరమవుతు న్నారు. ఇంటి వద్దే ఉంటూ ఆటలతోనే కాలం గడుపుతున్నారు. ఈ గ్రామంలో పదేండ్ల కిందట పశువుల పాకలో బడిని ఏర్పాటుచేసి ఉపాధ్యాయుడిని నియమించారు. కొన్నాండ్లపాటు కొనసాగినా వివిధ కారణాలతో ఎత్తివేశారు. దీంతో ఈ విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు హైకోర్టు బ్రేక్

కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం

- మార్చి 14 వరకు ఎలాంటి ప్రక్రియ చేపట్టొద్దు



నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

ఉపాధ్యాయ బదిలీలకు బ్రేక్ పడింది. హైకోర్టు ఆదేశాలతో ఈ ప్రక్రియ నిలిచిపోయింది. మార్చి 14వ తేదీ వరకు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనికి సంబంధించిన వివరాలను పాఠశాల విద్యాశాఖ మంగళవారం రాత్రి లేదా బుధవారం విడుదల చేసే అవకాశమున్నది. పదో తరగతి వార్షిక పరీక్షలు ముగిసిన తర్వాతే వేసవి సెలవుల్లో ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను చేపట్టే అవకాశమున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. స్పౌజ్ టీచర్లకు పది అదనపు పాయింట్లు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ నాన్ స్పౌజ్ టీచర్లు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై మంగళవారం విచారణ జరిగింది. పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ మూడు నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయి. ఆ తర్వాత మూల్యాంకనం ప్రక్రియ ఉంటుంది. అనంతరం ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టేందుకు వీలుగా ప్రతిపాదనలు రూపొందించి విద్యామంత్రి పి సబితా ఇంద్రారెడ్డి ఆమోదం కోసం పంపించినట్టు తెలిసింది. మంగళవారం రాత్రి లేదా బుధవారం దీనిపై స్పష్టత వచ్చే అవకాశమున్నది. అయితే ...5లో

పోరాడి సాధించుకోవాలి

అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలి

- ఇందిరాపార్కు వద్ద అంగన్‌వాడీల మహాధర్నా
- ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్డ్ బెనిఫిట్స్ కల్పించాలి : సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూలకంటి డిమాండ్
- మార్చి 1,2,3 తేదీల్లో ర్యాలీలు, వంటావార్పు, కలెక్టరేట్ల దిగ్బంధనం : జయలక్ష్మి



నవతెలంగాణ- సిటీబ్యూరో

రాష్ట్రంలో 35వేల అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సుమారు 70వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, మినీ టీచర్లు, హెల్పర్స్ సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాడాలి.. కొట్లాడి హక్కులు సాధించుకోవాలని సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. పెరుగుతున్న ధరల వల్ల ఒక్క కుటుంబం కనీస ...10లో

ముంబయి టూ హైదరాబాద్‌కు డ్రగ్స్

యువతులను డ్రగ్స్‌కు బానిసలుగా చేసి లైంగికదాడులు

- రాచకొండ కమిషనరేట్ పరిధిలో అంతర్జాతీయ ముఠా అరెస్ట్
- 110కిలోల గంజాయి, డ్రగ్స్ స్వాధీనం



నవతెలంగాణ-సిటీబ్యూరో / హయత్‌నగర్

హైదరాబాద్‌లో పెద్దఎత్తున డ్రగ్స్.. దాన్ని సరఫరా చేస్తున్న ముఠాలను నార్కొటెక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్‌తోపాటు టాస్కఫోర్సు పోలీసులు పట్టుకున్నారు. ముంబయి నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాల సభ్యులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి 110కిలోల గంజాయితోపాటు 244గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ వివరాలు వెల్లడించారు.

మహారాష్ట్రకు చెందిన డ్రగ్స్ సప్లయర్ వికాస్ మోహన్ కోడ్మూర్ అలియాస్ విక్కీ, జునైద్ షేక్ షంషుద్దీన్, జతిన్ బాలచంద్ర భలేరావు, జావేద్ షంషైర్ అలీ సిద్దిక్ ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఇదిలా ఉండగా మరో ముఠాకు చెందిన బిల్కిస్ మహ్మద్ సులేమాన్ షేక్ అలియాస్ గర్ సవుద్దిన్ రాంపురవాలా, ముర్తుజా షేక్ అలియాస్ షైబాజ్‌తోపాటు మరో ముఠాకు చెందిన మెహ్రాజ్‌కాజీ ...5లో

కదంతొక్కిన స్పెయిన్ ప్రజలు

ప్రజారోగ్య వ్యవస్థ పరిరక్షణ కోసం భారీ ఉద్యమం

- పెడ్రో ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ప్రదర్శనలు



మాడ్రిడ్ : ప్రజారోగ్య వ్యవస్థను పరిరక్షించుకునేందుకు స్పెయిన్ ప్రజానీకం ఉద్యమబాట పట్టారు. అక్కడి పెడ్రో ప్రభుత్వం అనుసరిస్తున్న వినాశకర చర్యలను నిరసిస్తూ భారీ ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. గత ఆదివారం చేపట్టిన భారీ ర్యాలీల్లో ...5లో


నేటినుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

2,201 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

- 3.55 లక్షల మంది హాజరు
- సర్వం సిద్ధం చేసిన అధికారులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. మార్చి రెండో తేదీ వరకు ఇవి జరుగుతాయి. ఈ పరీక్షలను పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు సర్వంసిద్ధం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జనరల్ విద్యార్థుల కోసం 1,709, ఒకేషనల్ విద్యార్థుల కోసం 492 కలిపి మొత్తం 2,201 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. జనరల్ విద్యార్థులు ...5లో



నేటి నుంచి హౌరాలో వ్యకాస అఖిల భారత మహాసభ

ప్రారంభించనున్న సంఘం అధ్యక్షులు ఎ.విజయరాఘవన్

- 17న భారీ బహిరంగ సభ
- ముఖ్య అతిథిగా కేరళ సీఎం పినరయి విజయన్
- 16న పలు అంశాలపై సెమినార్లు
- హాజరుకానున్న ప్రకాశ్ కరత్
- అరుణారుణమైన హౌరా



ఫోటో కెఎస్.హరి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత పదో మహాసభ పశ్చిమ బెంగాల్‌లోని హౌరాలో బుధవారం ప్రారంభం కానుంది. ఈనెల 18 వరకూ ఆ మహాసభ కొనసాగనుంది. కామ్రేడ్ జ్యోతిబసునగర్‌లోని కుమార్ సిరార్కర్, సారంగధర్ పాశ్వాన్ వేదికగా అది కొనసాగనుంది. మహాసభ ప్రారంభ సూచికగా బుధవారం ఆ సంఘం అఖిల భారత అధ్యక్షులు ఎ.విజయ రాఘవన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. సంబంధిత ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. మహాసభ నేపథ్యంలో గురువారం వివిధ అంశాలపై సెమినార్లు నిర్వహించనున్నారు. ముఖ్య వక్తగా ప్రకాశ్ కరత్ హాజరై 'కార్పొరేటీకరణ, హిందూత్వ ప్రమాదం..వ్యవసాయ కార్మికులపై ప్రభావం' అనే అంశంపై ప్రసంగించనున్నారు. ఈనెల 17న జరిగే భారీ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ముఖ్య అతిథిగా హాజరవుతారు. 20 రాష్ట్రాలకు చెందిన 732 మంది ప్రతినిధులు, పరిశీలకులు మహాసభకు హాజరుకానున్నారు. తెలంగాణ నుంచి 81 మంది, ఆంధ్రప్రదేశ్ నుంచి 45 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. వీరితో పాటు అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హన్నన్‌మొల్లా, విజ్జుకృష్ణన్, సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్‌తోపాటు పలు సంఘాల నాయకులు హాజరై సౌహార్ద్ర సందేశాలివ్వనున్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే పనికి పూనుకున్న తర్వాత వస్తున్న మార్పులు, గ్రామీణ భారతంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మహాసభలో ప్రధానంగా చర్చించనున్నారు. వ్యవసాయ కూలీలకు ...5లో

కాంగ్రెస్‌లో కల్లోలం

పొత్తులపై నోరుజారిన వెంకన్న

- బీజేపీకి ఆయుధం... బీఆర్‌ఎస్‌కు ఆనందం
- భగ్గుమన్న క్యాడర్.. ఆయనపై క్రమశిక్షణ చర్యలకు హస్తం నేతల పట్టు





నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్‌లో కల్లోలం రేగుతుందనీ, రాష్ట్రంలో హంగ్ వస్తుందనీ, బీఆర్‌ఎస్‌తో పొత్తు ఉంటుందంటూ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం లేపుతున్నాయి. ఆయనపై పార్టీ నేతలు భగ్గుమంటున్నారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్‌ను డామేజ్ చేశాయంటూ ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. కోమటిరెడ్డి కంటే ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ నయం అంటూ కొంత మంది సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయంటూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సందర్భాల్లో కాంగ్రెస్‌పై, రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయన...ఇటీవలే దారికొస్తున్నారనే పరిస్థితి నెలకొంది. ఈ వ్యాఖ్యలతో ఆయన మళ్లీ దారి తప్పాడు అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. బీఆర్‌ఎస్‌తో సై అంటున్న కాంగ్రెస్‌ను ఆయన వ్యాఖ్యలు కలవరపెడుతున్నాయి. బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీలో లేదనే విషయం స్పష్టమైందనీ, బీఆర్‌ఎస్‌కు బీజేపీకి పోటీ ఉంటుందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఏమీ లేకపోయినా ఉన్నట్టు ప్రచారం చేసుకుంటున్న బీజేపీ చేతికి కొబ్బరికాయ దొరికినట్టైయింది. కాంగ్రెస్ అంతర్గత విభేదాలను అకాశంగా మార్చుకోవచ్చు అనే సంబరపడుతున్నది.పార్టీలో చర్చించకుండా వ్యక్తిగత అభిప్రాయాల ను చెప్పి పార్టీలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారంటూ టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్, పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలంటూ పార్టీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి డిమాండ్ చేశారు. ఏ పార్టీతో పొత్తు ఉందంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ సభలో చెప్పిన విషయాన్ని కూడా కోమటిరెడ్డి గుర్తుంచుకోకపోవడమేంటని ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఆ పార్టీ నేత అద్దంకి దయాకర్ బహిరంగంగా పార్టీలో ఉంటే ఉండండి. లేకపోతే వెళ్లిపోండి' అంటూ ప్రకటించారు. ఆ తర్వాత ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కానీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అనేక సార్లు రేవంత్‌రెడ్డి లక్ష్యంగా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి, తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని గెలిపించేందుకు కృషి చేశారు. ఎన్నికల్లో ప్రచారం చేయకుండా కుటుంబ సభ్యులతో కలిసి విదేశీ పర్యటనకు వెళ్లారు. అంతటితో ఆగకుండా మునుగోడులో కాంగ్రెస్‌పార్టీకి డిపాజిట్ దక్కదంటూ వ్యాఖ్యానించి, పార్టీ నుంచి విమర్శలు ఎదుర్కొన్నారు. తాజా వ్యాఖ్యలతో మరోసారి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. కొద్దిరోజుల క్రితం రాష్ట్రానికి వచ్చిన కొత్త ఇంచార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన సందర్భంలో రేవంత్‌రెడ్డితోనూ భేటీ అయ్యారు. ఇద్దరూ కలిసి ఫోటోలకు ఫోజులిచ్చారు. దీంతో పార్టీకి కలిసిపోయామంటూ ఓ సంకేతం ఇచ్చారని పార్టీ నేతలు భావించారు. పార్టీ భావించినట్టు ఆ ఐక్యత ఎంతో కాలం ఉండలేదని ఇప్పుడు ఆవేదన చెందుతున్నారు. చివరకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి మద్దతుగా ఉన్న మాజీ ఎంపీ వి. హనుమంతరావు కూడా రివర్స్ అయ్యారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు చేసి క్యాడర్ మనోభావాలు దెబ్బతీస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి మాత్రం రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేస్తుందనీ, ఇతర పార్టీ మెజార్టీకి రాకపోతే తెలంగాణ రాజకీయం కాంగ్రెస్ చేతిలో ఉంటుందంటూ విశ్లేషించారు.

సెంట్రల్ బ్యాంక్‌లో అగ్నిప్రమాద మాక్‌టెస్ట్

హైదరాబాద్ : అగ్ని ప్రమాదం జరిగితే ఎలా అప్రమత్తంగా ఉండాలో సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసులో మాక్‌టెస్ట్‌ను నిర్వహించారు. దీన్ని గౌలిగూడ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ప్రదర్శించి చూపారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాంక్‌కు చెందిన 230 మందికి పైగా ఉద్యోగులు పాల్గొని.. ఆసక్తిగా గమనించారు.



BANKA BIOLOO LIMITED

R/o: A-109 Express Apartments, Lakdi ka Pool, Hyderabad - 500004
C/o: Prestige Phoenix, 5 th floor, 1405, Uma Nagar, Begumpet, Hyderabad - 500016
+91 7780301502 • info@bankabio.com • www.bankabio.com • CIN: L90001TG2012PLC082611

31-12-2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్ అలోన్ ముగిసిన త్రైమాసికం 31-12-2022 Unaudited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 Unaudited	ముగిసిన సం॥ 31-03-2022 Audited	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 31-12-2022 Unaudited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 Unaudited	ముగిసిన సం॥ 31-03-2022 Audited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1064.02	3054.37	3908.75	1081.18	3451.92	3920.45
నికర లాభం (పన్నుకు ముందు,మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటమ్స్)	184.49	314.73	326.00	161.08	303.08	330.89
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)	184.49	314.73	326.00	161.08	303.08	330.89
పన్ను తర్వాత నికర లాభం (మినహాయింపు గల మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత)	129.90	264.10	305.87	108.64	252.45	310.76
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/ (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత)	129.90	264.10	309.27	108.64	252.45	314.17
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	1084.66	1084.66	1084.66	1084.66	1084.66	1084.66
రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వ్ మినహాయించి) బ్యాలెన్స్‌షీట్‌లో పేర్కొన్న విధంగా	2924.94	2924.94	2660.84	2917.98	2917.98	2665.53
వాటా ఒక్కింటికి రాబడి (వార్షికం కానిది) ఎ) బేసిక్	1.20	2.43	2.97	1.00	2.33	3.02
బి) డైల్యూటెడ్	1.20	2.43	2.97	1.00	2.33	3.02

1) పైన పేర్కొన్న స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు రివ్యూ చేయబడినవి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 13, ఫిబ్రవరి, 2023 తేదీన నిర్వహించిన వారి యొక్క సమావేశంలో ఆడిట్ కమిటీ ద్వారా ప్రతిపాదించబడటంతో పాటు ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ పైన పేర్కొనబడినవి. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: (www.nseindia.com)పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bankabio.comపై అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2023

For Banka BioLoo Limited
సం/-
నమిత సంజయ్ బంక
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 05017358

EVEREST ORGANICS LIMITED

{CIN L24230TG1993PLC015426}
Reg.Office: Aroor Village, Sadasivpet Mandal, Sanga Reddy (Medak) District, Telangana-502291, India
Website: www.everestorganicsltd.com Email ID: eolcs0405@gmail.com, e.cs@everestorganicsltd.com
Phone No.040-40040783, Fax No. 040-23115954

Unaudited Financial Results for the Quarter and Nine Months ended 31st Dec, 2022 Rs.in Lakhs

S.No.	Particulars	For the Quarter Ended 31st Dec. 2022 Unaudited	30th Sep. 2022 Unaudited	31st Dec, 2021 Unaudited	Nine Months Ended 31st Dec, 2022 Unaudited	31st Dec, 2021 Unaudited	Year Ended 31st March,2022 Audited
1.	Total Income from Operations (net)	4,329.42	4,597.20	4,687.00	13,229.46	14,494.81	20,004.66
2.	Net Profit before Tax	124.69	101.16	16.87	(66.90)	132.75	173.93
3.	Net Profit / (Loss) from ordinary activities after tax	152.01	93.86	6.49	(29.57)	85.39	114.37
4.	Net Profit / (Loss) for the period after tax (after Extraordinary items)	152.01	93.86	6.49	(29.57)	85.39	114.37
5.	Total Comprehensive Income for the period attributable to owners of the Company [Comprising Profit for the priod (after tax) and other Comprehensive Income (after tax)]	152.01	93.86	6.49	(29.57)	85.39	114.37
6.	Equity Share Capital	800.00	800.00	800.00	800.00	800.00	800.00
7.	Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year)	3,810.14	3,658.13	3,862.95	3,810.14	3,862.95	3,879.71
8.	Earnings per share (before extraordinary items) Basic and diluted						
	a) Basic	1.90	1.17	0.08	(0.37)	1.07	1.43
	b) Diluted	1.90	1.17	0.08	(0.37)	1.07	1.43

NOTE: 1. The above unaudited financial results for the quarter and nine months ended 31st Dec,2022 have been subject to a Limited Review Report by the Auditors, reviewed by the Audit Committee and approved by the Board of Directors at its meeting held on 14-02-2023.
2. The above is an extract of the detailed financial results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI. (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the unaudited financial results for the quarter and nine months ended 31-12-2022 together with Limited Review Report are available on the websites of the Stock Exchange (s) and the listed entity.

for EVEREST ORGANICS LIMITED
On behalf of the Board of Directors
Sd/-
Dr.S.K.SIRISHA
Managing Director
DIN: 06921012

Place:Hyderabad
Date: 14-02-2023

SALGUTI INDUSTRIES LIMITED

8-2-334/18, Road No 3, Banjarahills, Hyderabad - 500 034.
31.12.2021తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31-12-2021 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2021 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31-03-2022 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	2575.21	2460.29	2614.78	7950.93	8777.05	11188.21
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	2.10	2.31	(11.29)	7.14	0.53	10.17
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	2.10	2.31	(11.29)	7.14	0.53	10.17
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	23.03	6.51	(5.33)	29.09	23.16	(16.03)
5	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	23.03	6.51	(5.33)	29.09	23.16	(16.03)
6	ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/- చొప్పున)	753.67	753.67	753.67	753.67	753.67	753.67
7	గత అకౌంటింగ్ సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్ ప్రకారం రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహా రిజర్వు	-	-	-	-	-	-
8	వాటా ఒక్కింటికి రాబడి						
	బేసిక్ ఇపిఎస్ (రూ.)	0.31	0.09	(0.07)	0.39	0.31	(0.21)
	డైల్యూటెడ్ ఇపిఎస్ (రూ.)	0.31	0.09	(0.07)	0.39	0.31	(0.21)

ముఖ్యాంశాలు:
1. నివేదిక ఆడిట్ కమిటీచే సమీక్షించబడినది మరియు 13, ఫిబ్రవరి,2023 తేదీన నిర్వహించబడిన సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినది.
2. కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 మరియు ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విస్తృత వర్తింపు పాలసీల క్రింద నిర్దేశించిన కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఇఎన్‌డి ఏఎస్)కు అనుగుణంగా ఈ నివేదిక సిద్ధం చేయబడినది.
3. ప్రస్తుత సంవత్సరపు వర్గీకరణను నిర్ధారించుటకు అవసరమైనచోట గత సంవత్సరపు అంకెలు రీగ్రూప్/రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.
4. కంపెనీ ఒకే ఒక సెగ్మెంట్‌ను నిర్వహిస్తున్నది అనగా వొవెన్ సాక్స్ యొక్క తయారీ.

FOR SALGUTI INDUSTRIES LIMITED
సం/-
రజితా రెడ్డి సాల్గుటి
పూర్తి కాలపు డైరెక్టర్
DIN:00051603

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2023

KABSONS INDUSTRIES LIMITED

CIN-L23209TG1993PLC014458
NEW REGD. OFFICE : MADHUW VIHAR, 2ND FLOOR, PLOT NO.17, 8-2-293/82/C/17, JUBILEE HILLS, ROAD NO.7, HYDERABAD - 500 033 (Telangana) Tel: 040-23554970, E-mail: operationslpg@gmail.com
Grievance redressal division E-mail: kilshareholders@gmail.com, website: www.kabsons.co.in

EXTRACT OF THE STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER, 2022

Rs. In Lacs

PARTICULARS	Quarter ended 31.12.2022 Unaudited	Quarter ended 30.09.2022 Unaudited	Quarter ended 31.12.2021 Unaudited	Nine Months ended 31.12.2022 Unaudited	Nine Months ended 31.12.2021 Unaudited	Year ended 31.03.2022 Audited
Total Income from operations (net)	478.61	453.42	353.50	1233.34	864.05	1196.49
Net Profit / (Loss) for the period before tax, Exceptional and/or Extraordinary items.	50.63	36.61	38.93	57.70	152.05	156.3
Net Profit / (Loss) for the period before tax after Exceptional and/or Extraordinary items.	50.63	36.61	39.88	57.70	154.93	160.13
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items).	50.48	36.61	39.88	57.55	154.93	160.08
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive income (after tax)]	50.48	36.61	39.88	57.55	154.93	160.08
Paid-up equity share capital (Face Value of Rs. 10/- each)	1746.30	1746.3	1746.30	1746.30	1746.30	1746.3
Other Equity	(840.77)	(891.25)	(927.86)	(840.77)	(927.86)	(898.32)
Earnings Per Share (of Rs. 10/- each) - (for continuing and discontinued operations)						
Basic (in Rs.) :	0.29	0.21	0.23	0.33	0.89	0.92
Diluted (in Rs.) :	0.29	0.21	0.23	0.33	0.89	0.92

NOTE
1. The above results have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on Tuesday, February 14, 2023. The statutory auditors have issued an unmodified opinion on the above results.
2. The Financial Results of the company have been prepared in accordance with Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of the Companies Act 2013 read with the Companies (Indian Accounting Standards) Rules, 2015 as amended.
3. Expenses are recognised in statement of profit and loss using a classification based on the nature of expense method as per para 99 of Ind AS 1, Presentation of financial statements
4. The Company is engaged in Trading in LPG and leasing out bottling plants temporarily. There are no other reportable segments as per Indian Accounting Standard (Ind AS - 108).
5. The above is an extract of the detailed format of Unaudited Financial Results for the 3rd quarter and nine months ended 31st December, 2022 filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly and Nine Months Ended Un-Audited Financial Results are available on the Stock Exchange website (www.bseindia.com) and on the Company's website (www.kabsons.co.in)

For **Kabsons Industries Limited**
Sd/-
(Rajiv Kabra)
Managing Director
DIN:00038605

Place:Hyderabad
Date:14.02.2023

ఆడిట్ కోసం గ్రాంట్ థోర్టంట్ నియామకం

- అదానీ గ్రూపు వెల్లడి

న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ తీవ్ర ఆర్థిక అరోపణల నేపథ్యంలో అదానీ గ్రూపు తనపై విశ్వాసం పెంచుకునే పనిలో పడింది. ఇందుకోసం తమ కొన్ని కంపెనీల్లో స్వతంత్ర ఆడిటింగ్ కోసం అకౌంటెన్సీ సంస్థ గ్రాంట్ థోర్టంట్‌ను నియమించుకున్నది. అదానీ కంపెనీలు తీవ్ర ఎకౌంటెన్సీ అక్రమాలు, కృత్రిమంగా షేర్ల ధరలను పెంచుకోవడం, డొల్ల కంపెనీలతో విదేశాల నుంచి పెట్టుబడులకు పాల్పడుతుందని అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ ఓ రిపోర్టులో పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ దెబ్బతో అదాని కంపెనీ స్టాక్స్‌ల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. మరో వైపు అదానీ కంపెనీలకు అప్పులిచ్చిన బ్యాంక్‌లు, విత్త సంస్థలు, బీమా కంపెనీలు బెంబేలెత్తుతున్నాయి. అదానీ గ్రూపునపై వచ్చిన అరోపణలను తిప్పి కొట్టేందుకు.. అదానీ వాదనలను సమర్థించు కునేందుకు, ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచుకునేందుకు గ్రాంట్ థోర్టంట్ సంస్థను ఆడిటింగ్‌కు నియమించుకుని ఉండొచ్చని నిపుణులు భావి స్తున్నారు. నిధుల దుర్వినియోగం, స్వదేశీ నిధుల దారి మళ్లింపు, రుణాలను ఇతర అవసరాలకు వినియోగించడం వంటి ఆరోపణలపై ఆడిట్ ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంటుంది. కానీ.. గ్రాంట్ థోర్టంట్ ఏమి చేస్తుందో వేచి చూడాలి. మంగళవారం సెషన్‌లోనూ అదానీ కంపెనీల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.87 శాతం, పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ 2.06 శాతం, ఎసిసి 0.39 శాతం చొప్పున పెరగ్గా.. మిగతా స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. అదానీ టోటల్ గ్యాస్, తదితర సూచీలు 5 శాతం చొప్పున పతనమయ్యాయి.

Tyche Industries Limited

CIN:L72200TG1998PLC029809
C-21/A, Road No 9, Film Nagar, Jubilee Hills, Hyderabad-500096
31,డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(ఇపిఎస్ మినహా మిగిలినవి రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2022 UnAudited	30.09.2022 UnAudited	31.12.2021 UnAudited	ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2022 UnAudited	31.12.2021 UnAudited	ముగిసిన సం॥నికి 31.03.2022 Audited
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	2125.35	1604.42	1579.47	5398.54	4895.93	6642.35
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	622.05	312.89	221.12	1358.06	1023.36	1332.97
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	610.10	312.89	227.16	1346.11	1,029.40	1263.65
పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు ఐటెంలు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	456.78	233.37	181.28	1006.77	779.25	933.26
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	456.78	233.37	181.28	1006.77	779.25	940.13
ఈక్విటీ వాటా మూలధనం (వాటా ఒక్కింటికి చెల్లించిన విలువ రూ.10/-)	1,024.53	1,024.53	1,024.53	1,024.53	1,024.53	1,024.53
కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)						
(ఎ) బేసిక్:	4.46	2.28	1.77	9.83	7.61	9.18
(బి) డైల్యూటెడ్:	4.46	2.28	1.77	9.83	7.61	9.18

1. పై ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం పైన పేర్కొన్న సారాంశం త్రైమాసిక ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.tycheindustries.net వద్ద పొందుపర్చబడినవి.
2. పైన పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13,ఫిబ్రవరి, 2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
3. 31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి ...
4. ...
5. ...
6. ...

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున
of Tyche Industries Limited
జి.గణేష్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2023

VIVO BIO TECH LIMITED

CIN: L65993TG1987PLC007163
3rd Floor, Ilyas Mohammed Khan Estate, #8-2-672/5 & 6, Road No. 1, Banjara Hills, Hyderabad-500034. Telangana, India. Ph: 040-23312388 Website: www.vivobio.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం.

రూ.లక్షల్లో ఈక్విటీ షేర్ డేటాకు మినహా

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022 Un-Audited	30-09-2022 Un-Audited	31-12-2021 Un-Audited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 Un-Audited	31-12-2021 Un-Audited	ముగిసిన సంవత్సరం 31-03-2022 Audited
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	1,354.47	1,267.85	1,292.02	3,748.74	3,633.65	5,148.93
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల, మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	54.64	51.13	284.08	174.41	609.74	447.23
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	54.64	51.13	284.08	174.41	609.74	447.23
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	14.93	12.05	137.21	58.58	288.86	220.16
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	14.93	12.05	137.21	58.58	288.86	220.16
6	ఈక్విటీ వాటా మూలధనం	1,487.65	1,475.86	1,420.45	1,487.65	1,420.45	1,426.35
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు)						
	1. బేసిక్ :	0.10	0.08	0.97	0.40	2.03	1.56
	2. డైల్యూటెడ్ :	0.10	0.08	0.93	0.40	1.95	1.56

గమనికలు :
1. 31, డిసెంబర్,2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం పైన పేర్కొన్న ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13,ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. ఈ ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్లచే నిర్వహించిన పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
2. అన్ని సబ్సిడరీల యొక్క ఫలితాలతో కన్సాలిడేటెడ్ ఫలితాలు ఉన్నాయి అనగా వివోబయో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వివోబయో డిస్కవరీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సర్లోజిక్ లైఫ్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వివోబయో కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో దోనకంటి కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్)
3. సింగిల్ సెగ్మెంట్స్ అనగా బయో టెక్నాలజీని కంపెనీని ఆపరేట్ చేస్తున్నది. కావున సెగ్మెంటల్ రిపోర్టింగ్ అవసరం లేదు.
4. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ఎక్స్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.vivobio.com పై అందుబాటులో /oటాయి.
5. కంపెనీ యొక్క స్టాండ్అలోన్ ఫైనాన్సియల్ సమాచారం దిగువ విధంగా ఉంది. (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022 Un-Audited	30-09-2022 Un-Audited	31-12-2021 Un-Audited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 Un-Audited	31-12-2021 Un-Audited	ముగిసిన సంవత్సరం 31-03-2022 Audited
మొత్తం ఆదాయం	1,342.88	1,254.43	1,292.02	3,723.73	3,633.03	5,148.31
పన్నుకు ముందు లాభం	55.81	50.98	284.08	175.42	609.12	447.39
కాలవ్యవధి కొరకు లాభం	16.10	11.92	137.21	59.64	288.24	220.33

For Vivo Bio Tech Limited
సం/-
కళ్యాణ్ రామ్ ముంగిపూడి
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 02012580

తేది: 14-02-2023
ప్రదేశం: హైదరాబాద్

గ్రామ పంచాయతీ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలి

- మంత్రి ఎర్రబెల్లికి పాలడుగు భాస్కర్ బహిరంగ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) గౌరవాధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్‌కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని కోరారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనం రూ.26,000లు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర చేస్తున్న క్రమంలో కార్మికుల నుంచి వచ్చిన వినతులను జోడిస్తూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఆయన మంగళవారం బహిరంగ లేఖ రాశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాదయాత్ర బృందంతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పాలకుర్తి, దేవరుప్పల, లింగాల గణపురం మండలాల్లోని 89 పంచాయతీల్లో 298 మంది కార్మికులు పనిచేస్తుంటే వేతనాలు మాత్రం 204 మందికే ఇస్తున్నారనీ, కొత్తవారికి ఇవ్వట్లేదని తెలిపారు. 204 మందికి ఇస్తున్న జీతాన్ని 298 మంది పంచుకుంటున్నారనీ, దీంతో వారికి నాలుగైదు వేల రూపాయలకు మించి దక్కటం లేదని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేవరుప్పుల మండలంలోని శీత్యా, లక్ష్మణ, పడమటి తండాల్లో సర్పంచులు పంచాయతీ కార్మికులను బెదిరించడం దారుణమని పేర్కొన్నారు. లక్ష్మణ తండాలో ఒక్కరి జీతాన్ని ఇద్దరికి పంచడం దారుణమనీ, దీన్ని ఏడేండ్లుగా పనిచేస్తున్న ఓ కార్మికుడు ప్రశ్నిస్తే అతన్ని విధుల్లో నుంచి తీసేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ధర్మాపురం చుట్టుపక్కల పంచాయతీలలో పాత కార్మికులను తొలగించి సర్పంచులకు సంబంధించిన కుటుంబ సభ్యులను నియమించుకున్నారని తెలిపారు.

ఆ మూడు మండలాల్లో ఏడు నెలలుగా కార్మికుల వేతనాలు పెండింగ్‌లో పెట్టారనీ, జీతాల్లే కుండా వారు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి నియోజక వర్గంలోనే ఈ విధమైన సమస్యలతో కార్మికులు కొట్టుమిట్టాడటం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. పాలకుర్తి, దేవరుప్పులు, లింగాల ఘనపూర్ మండల కేంద్రాల్లో ఒక్క గ్రామ పంచాయతీ కార్మికుడికి కూడా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదని వాపోయారు. వాటిలో కొన్నింటిని పంచాయతీ కార్మికులను కేటాయించాలని కోరారు. కలెక్టర్, డీపీఓ, పంచాయతీ రాజ్ శాఖ అధికారుల సమక్షంలో కార్మికులతో చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలని ఆ లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ కారు ఢీకొని వ్యక్తి మృతి

మేడ్చల్ మున్సిపాల్టీ పరిధిలోని అత్వెల్లి వద్ద ఘటన



నవతెలంగాణ- మేడ్చల్

రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి కారు ఢీకొని వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అత్వెల్లి వద్ద జరిగింది. మేడ్చల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణానికి చెందిన గౌర్ల నర్సింహా(58) మంగళ వారం ఉదయం తన టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై డబిల్‌పూర్ గ్రామం వైపు 44వ జాతీయ రహదారిపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మేడ్చల్ మున్సిపాల్టీ పరిధి అత్వెల్లి వద్దకు చేరుకోగా అదే సమయంలో రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి సంస్థ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి కారు నర్సింహా ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మేడ్చల్ ఎస్ఐ శంకర్ గౌడ్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని అక్కడి నుంచి తరలించారు. డ్రైవర్ చంద్రాపురం శేఖర్‌పై కేసు నమోదు చేశారు. మృత దేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. అయితే, ప్రమాద సమయంలో కారులోనే ఉన్న వంటేరు ప్రతాప్ రెడ్డి వాహనం నుంచి దిగి కాసేపు ఘటన స్థలంలోనే ఉన్నారు. అనంతరం మరో వాహనంలో వెళ్లిపోయారు. మృతుడి కుటుంబీకులు మేడ్చల్ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకుని తమకు న్యాయం చేయాలని కోరగా.. వంటేరు ప్రతాప్ రెడ్డి అను చరులు వారితో మాట్లాడి రూ.6 లక్షలు అందజేస్తామని హామీ ఇచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

బీబీసీపై ఐటీ దాడుల్ని ఖండించిన ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



బీబీసీ ఛానల్ కార్యాలయాలపై ఐటీ దాడుల్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. ఇది కచ్చితంగా కక్ష సాధింపు చర్యే అని మంగళవారంనాడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఒక వ్యాపార సంస్థపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు చేయడాన్ని వ్యతిరేకిస్తున్న కేంద్ర ప్రభుత్వం, నిజాన్ని చూపించే ప్రయత్నం చేసిన బీబీసీపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పిందని విమర్శిం చారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన వారిని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారిపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం అలవాటుగా మారిందన్నారు. వాస్తవాలు చూపించే మీడియా గొంతును మోడీ ప్రభుత్వం నొక్కుతున్న విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ ఎప్పటి నుంచో చెబుతూనే ఉందని అన్నారు.

బిర్కెన్ స్టాక్ కొత్త స్టోర్ల ఏర్పాటు

హైదరాబాద్ : జర్మన్ ఫుట్‌వేర్ బ్రాండ్ బిర్కెన్ స్టాక్ హైదరాబాద్‌లో రెండు కొత్త స్టోర్లను ఏర్పాటు చేసినట్టు వెల్లడించింది. దీంతో దక్షిణాదిలో తమ ఉనికిని మరింత పెంచుకున్నట్లయ్యిందని బిర్కెన్‌స్టాక్ ఇండియా తెలిపింది. నగరంలోని నెక్సస్ మాల్, శరత్ సిటీ మాల్‌లో కొత్త స్టోర్లు ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొంది. దేశ వ్యాప్త విస్తరణలో భాగంగా జూబ్లిహిల్స్‌తో పాటు లులు మాల్, కొచ్చి, ఎక్స్‌ప్రెస్ అవెన్యూ మాల్, చెన్నయ్, బెంగళూరులోని ఓరియన్ మాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపింది.

సంపాదకీయం

అవునా? సీతమ్మా!


"భారత దేశ రెగ్యులేటర్లు అత్యంత శక్తి వంతులు! నిష్ణాతులు కూడా..!" అన్నది 'సీతమ్మ'. ఉంగరాల వేళ్ళతో సుప్రీం మొట్టికాయల తర్వాత ఒక ప్రధాన 'నిష్ణాత రెగ్యులేటర్' ఏమిచేస్తున్నదో తెలుసుకోవడానికే అనుకుంటా బహుశా భారత విత్తమంత్రి ఆర్.బి.ఐ. బోర్డు మీటింగుకు హాజరై ఉంటారు. మీరు పెద్ద కోర్టులో చెప్పాల్సిన మాటలు ముందే

అదానీ సంపద ఈ స్థాయిలో పెరిగింది ఈ మూడేండ్లుగానేగా! ఆయన్ని మూడో నెంబర్‌లోకి తేవడం కోసమేనా గత ఆరేండ్లుగా సెబీ సప్పుడు చేయంది! ఇప్పుడేమైంది? ఆయన జారుడు బండమీద జారి జారి పదిహేడో స్థానానికి చేరాడు కదా! మోడీ నుండి కేటీఆర్ వరకు పెట్టుబడులు దేశంలోకి దొర్లుకుంటూ వచ్చేస్తున్నాయని గప్పాలు కొడుతున్నారు కదా! భారత నియంత్రణా వ్యవస్థలపై నమ్మకం సడలిపోయిన తర్వాత ప్రపంచంలో ఏ పెట్టుబడిదారుడైనా ఇటువైపు తొంగిచూస్తారా?

మీడియాకి చెప్పి 'సబ్ జుడైస్' కేసులో ఎందుకు ఇరుక్కుంటారులేండి? మీరు చెప్పిన అత్యంత పురాతన రెగ్యులేటర్, రిజర్వు బ్యాంకు, సుప్రీం మొట్టికాయల దాకా ఎందుకు తెచ్చిందనేదే నేడు మీడియా ప్రశ్న! సగటు భారతీయుడు అడుగుతున్న ప్రశ్న.

"ఇప్పటిదాకా షేర్ మార్కెట్ మదుపుదారులకు జరిగిన నష్టం భవిష్యత్‌లో జరుగకుండా ఉండాలంటే మేము ఏమి చేయాలి? 20వ తేదీకల్లా తేల్చుమ"ని మరో కీలక నియంత్రణా సంస్థ సెబీకి దాదాపు వార్నింగ్ ఇచ్చింది సుప్రీంకోర్టు. తామే ఒక ఎక్స్‌పర్ట్ ప్యానెల్ ఏర్పాటు చేస్తామని చెప్పింది. ప్రభుత్వం గీసిన గీతల మధ్యే నడిచే 'నిష్ణాతులు' సర్కారీ నిష్ణాతులనేగా సుప్రీం అభిప్రాయం. అందుకేనేమో హడావుడిగా ఒక ఎక్స్‌పర్ట్ ప్యానెల్‌కు పచ్చజెండా ఊపింది ప్రభుత్వం!

కొన్ని కీలక ప్రశ్నలను ఇక్కడ ప్రస్తావించాలి. మొత్తం షేర్ హోల్డర్ల ప్రయోజనాలు కాపాడే నిష్ణాతులకమిటీనా, అదానీని కాపాడే కమిటీనా దేశానికి కావల్సింది? సెబీ (సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా) కచ్చితంగా అత్యంత నైపుణ్యం కలిగిన నిష్ణాతులతో నిండిన సంస్థే! దానిలో ఎవరికీ సందేహం ఉండాల్సిన పనిలేదు. సమస్య 'సెబీ'ది కాదు. దాన్ని నియంత్రించే పాలకులది. అదానీతో, అంబానీతో చెట్టాపట్టాలేసుకున్న పాలనది. 2017లో ఎకనామిక్ అండ్ పొలిటికల్ వీక్లీ నాటి సంపాదకుడు పరంజయ్ గుహా ఠాకూర్తా అదానీ మోసాల గురించి మొట్టమొదట ప్రస్తావించారు. అంత ప్రతిష్టాత్మక సంస్థ ఆయనకి ఉద్వాసన పలికే దాకా విశ్రమించలేదు మోడీ-1 సర్కార్. 2019లో మొదటిసారి, 2020లో రెండవసారి, 2022లో 3వసారి తృణమూల్ కాంగ్రెస్ సభ్యురాలు మహువా మొయిత్రా లోక్‌సభలో అదానీ 'దందా' గురించి ప్రస్తావిస్తే ఆర్థికశాఖ మంత్రులు సెబీ తీవ్రంగా పరిశీలిస్తోందని (సెబీ ఈజ్ సీజ్డ్ ఆఫ్ ద మ్యాటర్) సమాధానం చెప్పారు. తోటకూర కాడలు దొంగిలించినప్పుడే దండించి ఉంటే ఇంత పెద్ద దొంగనై జైలుకి పోవాల్సిన స్థితి రాకపోనుకదా!" అని దొంగరాముడు సినిమా చివరిడైలాగు గుర్తుచేసుకోవాలి! 2017 నుండి 2023 దాకా ఆరేండ్ల పాటు సెబీ తేల్చలేక పోయిందా? తేల్చే నైపుణ్యం అసలు దానికి లేదా? ఎవరైనా అడ్డుపడ్డారా? సెబీని అడ్డుకోగల శక్తివంతులెవరు? అదానీ షేరు ధర రూ.2000 ఉండగా మొన్న ఆయన ఎఫ్‌పిఒకి వెళితే చివరి నిముషంలో ముఖేష్ అంబానీ, నవీన్ జిందాల్ వంటివారు రూ.3200 పెట్టి భారీగా ఎందుకు కొన్నారు? అదానీ చాలా శక్తివంతుడే అని ప్రపంచానికి రుజువుచేసేందుకేనా? మొత్తం రూ.20వేల కోట్ల డబ్బును తోటిపెట్టుబడిదారులందరికీ తిరిగి చెల్లించేశాడాయన. ఇవన్నీ సెబీ పట్టించుకోవాల్సినవి కావా? దాని వాచ్‌డాగ్ పనిలో వీటన్నిటినీ చూసి కూడా కరవకపోతే పోయే, కనీసం మొరగదా? అని జనం ముక్కున వేలేసుకుంటున్నారు.



మారిషస్ వంటి చోట్ల తన డొల్లకంపెనీల ద్వారా మనీలాండింగ్ చేశాడని, రౌండ్ ట్రిప్పింగ్‌కి పాల్పడ్డాడని అదానీపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరగదా? సుప్రీంకోర్టు అభిప్రాయాలను కూడా ఒక 'లీడ్'గా వాడుకున్న సర్కార్ షేర్ మార్కెట్‌లో డబ్బు కోల్పోయిన మదుపుదారుల రక్షణ అనే పేర అదానీకే అడ్డంగా నిలబడటం సరైందేనా? డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ (డి.ఆర్.ఐ) అసలు మనదేశంలో ఉందా? పనిచేస్తోందా? అనే సందేహం ఎవరికైనా రాక మానదు. అదానీ సంపద ఈ స్థాయిలో పెరిగింది ఈ మూడేండ్లుగానేగా! ఆయన్ని మూడో నెంబర్‌లోకి తేవడం కోసమేనా గత ఆరేండ్లుగా సెబీ సప్పుడు చేయంది! ఇప్పుడేమైంది? ఆయన జారుడు బండమీద జారి జారి పదిహేడో స్థానానికి చేరాడు కదా! మోడీ నుండి కేటీఆర్ వరకు పెట్టుబడులు దేశంలోకి దొర్లుకుంటూ వచ్చేస్తున్నాయని గప్పాలు కొడుతున్నారు కదా! భారత నియంత్రణా వ్యవస్థలపై నమ్మకం సడలిపోయిన తర్వాత ప్రపంచంలో ఏ పెట్టుబడిదారుడైనా ఇటువైపు తొంగిచూస్తారా?

'అదానీ' అస్తమించని సామ్రాజ్యంలో చీకటి పడకుండా దివిటీలు పట్టుకు కాపలాకాసే వ్యక్తులు, వ్యవస్థలూ ఇంకా ఉన్నాయా? వాటిని నియంత్రించగలిగితేనే మన రెగ్యులేటరీ వ్యవస్థ సరిగా ఉన్నట్టు లెక్క సీతమ్మా!

వియత్నాంలో తమ మిలిటరీ మారణకాండను నిర్ధారించిన దక్షిణ కొరియా కోర్టు!

వియత్నాం! స్వాతంత్ర్యం, మూడు సామ్రాజ్యవాద దేశాల కబంధహస్తాల నుంచి విముక్తి కోసం మూడున్నర దశాబ్దాల పాటు అపార రక్తం ధారపోసి, త్యాగాలు చేసిన ఒక చిన్న దేశం. ఇలాంటిది ప్రపంచంలో మరొకటి లేదు. ఖండాలన్నింటినీ తన చెప్పుచేతల్లో ఉంచుకొనేంత బలం కలిగిన అమెరికా సేనలను ప్రాణాలు దక్కితే చాలు బతుకుజీవుడా అంటూ పారిపోయేట్లు చేసి ప్రజాశక్తితో ఎంత పెద్ద మిలిటరీనైనా మట్టికరిపించవచ్చు అని నిరూపించిన దేశం కూడా అదే!! అలాంటి వీర గడ్డకు చెందిన గుయన్ థీ ధాన్ (62) వేసిన కేసును తొలిసారిగా విచారించిన దక్షిణ కొరియా కోర్టు వియత్నాంలో మారణకాండకు దక్షిణ కొరియా మిలిటరీ కారణమని ఫిబ్రవరి మొదటి వారంలో సంచలనాత్మక తీర్పునిచ్చింది. ఫ్రెంచి వలసగా ఉన్న వియత్నాంను రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఆక్రమించింది. అది పతనమైన తరువాత తిరిగి ఫ్రాన్స్ ఆక్రమణలోకి వెళ్లింది. దాన్ని ఓడించిన తరువాత అమెరికా రంగంలోకి దిగి ఉత్తర వియత్నాంలోని సోషలిస్టు సమాజాన్ని, కమ్యూనిస్టులను, దక్షిణ వియత్నాంలోని జాతీయవాదులు, కమ్యూనిస్టులను అణచేందుకు చూసింది. దానికి మద్దతుగా తైవాన్‌లో తిష్టవేసిన చాంగ్‌కై షేక్ మిలిటరీ, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, లావోస్, కంపూచియా, ఫిలిప్పైన్స్, థాయిలాండ్, దక్షిణ వియత్నాం మిలిటరీలు వచ్చాయి. ఉత్తర, దక్షిణ వియత్నాంలలోని కమ్యూనిస్టులకు మద్దతుగా చైనా, సోవియట్ యూనియన్, ఉత్తర కొరియా, లావోస్, కంపూచియాల్లోని కమ్యూనిస్టు గెరిల్లాలు బాసటగా నిలిచారు.


ఎం. కోటేశ్వరరావు

వియత్నాంలో అమెరికా కూటమి జరిపిన మారణకాండకు గురికాని గ్రామం, పట్టణం లేదంటే అతియోక్తి కాదు, ప్రతి చెట్టూ, పుట్ట, రాయి, రప్ప దేన్ని కదిలించినా దుర్మార్గాలు-వాటికి ప్రతిగా పోరులో ప్రాణాలర్పించిన వారి కథలు, గాధలు వినిపిస్తాయి. అతివల కన్నీటి ఉదంతాలు కోకొల్లలు. అలాంటి మారణకాండలో ఏడు సంవత్సరాల ప్రాయంలో గాయపడి కోలుకున్న గుయన్ థీ ధాన్ అనే 62ఏండ్ల మహిళ 2020లో వేసిన కేసులో దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లోని ఒక కోర్టు తీర్పునిచ్చింది. దక్షిణ కొరియా మిలిటరీ జరిపిన దారుణంలోనే ఆమె గాయపడిందని చెప్పటమే గాక, కేసులో ప్రభుత్వం చేసిన వాదనలన్నింటినీ తోసి పుచ్చి ఆమెకు మూడు కోట్ల వన్‌లు (24వేల డాలర్లు) నష్టపరిహారం ఇవ్వాలని ఆదేశించింది. దీని మీద ప్రభుత్వ అప్పీలు చేస్తుందా? మరొకటి చేస్తుందా అన్నది వెంటనే వెల్లడి కాలేదు. ఫాంగ్ హట్ సమీపంలోని ఫాంగ్ నీ అనే వియత్నాం గ్రామంలో 1968 ఏప్రిల్ 12న దక్షిణ కొరియా మిలిటరీ మూకలు నిరాయుధులైన పౌరులపై అకారణంగా జరిపిన కాల్పుల్లో 70మంది మరణించగా 20మంది గాయపడ్డారు. వారిలో గుయన్ థీ ధాన్ ఒకరు. ఆ ఉదంతంలో అమెతల్లి, సోదరుడితో సహా కుటుంబంలోని ఐదుగురు మరణించారు. ఈ ఉదంతం గురించి అమెరికా మిలిటరీ రికార్డులలో నమోదు చేశారు. ఒక దక్షిణ కొరియా మిలిటరీ జవాను గెరిల్లాల కాల్పుల్లో గాయపడిన తరువాత ఈ ఉదంతం జరిగినట్లు పేర్కొన్నారు. అంటే గెరిల్లాలనేమీ చేయలేక సాధారణ పౌరుల మీద కక్ష తీర్చుకున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ దారుణానికి ఒడిగట్టిన తరువాత గెరిల్లాల దాడికి భయపడి సైనికులు పారిపోయినట్లు అమెరికా రికార్డుల్లో ఉంది.

దక్షిణ వియత్నాంలో అమెరికా జరుపుతున్నదాడులకు తోడుగా దక్షిణ కొరియా మూడు లక్షల 20వేల మంది సైనికులను అక్కడకు పంపింది. వారు అమెరికన్లతో కలసి లక్షల మందిని చంపారు. దాన్ని దక్షిణ కొరియా ప్రభుత్వం ఇంతవరకు అంగీకరించలేదు. ఈ దారుణం తరువాత మై లాయి అనేచోట అమెరికా మిలిటరీ ఇలాంటి ఊచకోతకే పాల్పడి పెద్ద సంఖ్యలో చంపింది. విమానాలు, మిలిటరీ శకటాలతో అమెరికా దాడి జరపగా గెరిల్లాలు భౌగోళిక అనుపానులు ఎరిగి ఉన్నందున తప్పించుకొని శత్రువులను దెబ్బతీశారు. వారికి తినేందుకు తిండి కూడా లేని స్థితిలో ఆహారాన్ని కూడా పరిమితంగా తీసుకొంటూ పోరు జరిపారు.

దశాబ్దాల పాటు సాగిన దుర్మార్గం, దాన్ని ప్రతిఘటిస్తూ సాగిన పోరులో మరణించిన వారి కచ్చితమైన సంఖ్యలు అందుబాటులో లేవు. అనేక మందిని అంతర్ధానం చేశారు, మిలిటరీ మరణాలను దాచారు. వియత్నాం పోరును రెండు భాగాలుగా చూడవచ్చు. 1945లో జపాన్ దురాక్రమణ నుంచి తిరిగి ఫ్రాన్స్ ఆక్రమించిన తరువాత 1954 జూలై 21వరకు ఒకటి, తరువాత జరిగిన పరిణామాలను రెండో అంకంగా చెబుతున్నారు. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా సమాచారం ప్రకారం 1945 నుంచి 1954వరకు ఫ్రెంచి సామ్రాజ్యవాదులతో కమ్యూనిస్టు నేత హోచిమిన్ తదితరుల నేతృత్వంలో సాగిన పోరును చరిత్రకారులు తొలి ఇండోచైనా వార్‌గా పిలిచారు. ఈ పోరులో కమ్యూనిస్టు గెరిల్లాలు, సాధారణ పౌరులు మూడు నుంచి ఐదులక్షల మంది వరకు ప్రాణాలర్పించారు. ఫ్రెంచి దళాలు, వారితో చేతులు కలిపిన స్థానికులు, కొద్ది మంది ఫ్రెంచి పౌరులు మొత్తం 92 నుంచి లక్షా పదివేల మంది వరకు మరణించారు. ఈ పోరు ముగింపు మరొక కొత్త పరిణామాలకు నాంది పలికింది. జెనీవాలో కుదిరిన ఒప్పందం ప్రకారం వియత్నాంను ఉత్తర-దక్షిణ భాగాలుగా విభజించారు. ఉత్తరవియత్నాం కమ్యూనిస్టుల ఆధీనంలోకి వచ్చింది. రెండు సంవత్సరాల్లో దక్షిణ వియత్నాంలో ఎన్నికలు జరిపి రెండు ప్రాంతాల విలీనం జరపాలని దానిలో ఉంది. ఆ ఒప్పందం ప్రకారం ఎన్నికలు జరిగితే దక్షిణ వియత్నాంలో ఫ్రెంచి అనుకూల శక్తులు ఓడిపోవటం ఖాయంగా కనిపించింది. దాంతో ఆసియాలో కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టేందుకు అమెరికన్లు ఫ్రాన్స్ స్థానంలో ప్రవేశించి విలీనాన్ని అడ్డుకున్నారు. దక్షిణ వియత్నాంలోని దేశభక్తులు, కమ్యూనిస్టులు వియట్‌కాంగ్ పేరుతో ఒక దేశభక్త సంస్థను ఏర్పాటు చేసి అమెరికా, స్థానిక మిలిటరీ నుంచి విముక్తికోసం పోరు ప్రారంభించారు. దానికి ఉత్తర వియత్నాం పూర్తి మద్దతు ఇచ్చింది. అది 1975 ఏప్రిల్ 30వరకు సాగింది. అమెరికా దళాలు అక్కడి నుంచి పారిపోయాయి.

దాడుల్లో 30లక్షల మంది అమెరికా సైనికులు పాల్గొన్నారు. దాడుల్లో అక్కడికక్కడే లేదా గాయాలు తగిలి చచ్చిన వారు గానీ 58,220 మంది, వీరుగాక దక్షిణ వియత్నాం కీలుబొమ్మ మిలిటరీ రెండు నుంచి రెండున్నరలక్షల మంది, మొత్తంగా మరణించిన వారు 3,33,620 నుంచి 3,92,364 మంది ఉంటారని లెక్క. ఈ కూటమికి చెందిన పదకొండు లక్షల మంది సైనికులు గాయపడ్డారని అంచనా. కమ్యూనిస్టు వియత్నాం మిలిటరీ, గెరిల్లాలుగానీ పదకొండు లక్షల మంది ప్రాణాలర్పించారు. అమెరికా దాని తొత్తుల దాడుల్లో ఇరవైలక్షల మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అంచనా.

దక్షిణ వియత్నాంలో అమెరికా జరుపుతున్నదాడులకు తోడుగా దక్షిణ కొరియా మూడు లక్షల 20వేల మంది సైనికులను అక్కడకు పంపింది. వారు అమెరికన్లతో కలసి లక్షల మందిని చంపారు. దాన్ని దక్షిణ కొరియా ప్రభుత్వం ఇంతవరకు అంగీకరించలేదు. ఈ దారుణం తరువాత మై లాయి అనేచోట అమెరికా మిలిటరీ ఇలాంటి ఊచకోతకే పాల్పడి పెద్ద సంఖ్యలో చంపింది. విమానాలు, మిలిటరీ శకటాలతో అమెరికా దాడి జరపగా గెరిల్లాలు భౌగోళిక అనుపానులు ఎరిగి ఉన్నందున తప్పించుకొని శత్రువులను దెబ్బతీశారు. వారికి తినేందుకు తిండి కూడా లేని స్థితిలో ఆహారాన్ని కూడా పరిమితంగా తీసుకొంటూ పోరు జరిపారు. అనేక రోజులు పస్తులు కూడా ఉన్నారు. సరైన పడకలు, నిదురలేని రోజులు అనేకం. సొరంగాలు తవ్వి రక్షణ తీసుకోవటమే గాక అమెరికా మిలటరీ మీద దాడి చేసి అడవుల్లో కనిపించకుండా తప్పించుకొన్నారు. ఇదంతా ఒక రోజు, ఒకనెల, ఏడాది కాదు పందొమ్మిది సంవత్సరాల పాటు పోరాడారు.



మై లాయి మారణ కాండ అమెరికా దుష్ట చరిత్రలో చెరగని మచ్చ. ఇలాంటి అనేక దారుణాలు జరిపిన అమెరికా, ఫ్రాన్స్, అంతకు ముందు జపాన్ జరిపిన దారుణాలను ఇప్పటికీ ఆ ప్రభుత్వాలు అంగీకరించటం లేదు. మరోవైపు మానవహక్కులు, మన్నూ అంటూ ప్రపంచానికి కబుర్లు చెబుతున్నారు. మై లాయిలో మరతుపాకులతో అమెరికన్లు జనాలను ఊచకోత కోశారు. విలియం కాలే అనే లెఫ్టినెంట్ నాలుగు గంటల పాటు ఆ మారణకాండను పర్యవేక్షించాడు. వందలాది మహిళల మీద లైంగిక దాడులు జరిపి నరికి చంపటంతో పాటు రెండు వందల మంది పిల్లలతో సహా 504మందిని చంపారు. వారందరినీ గోతుల్లో దించి ఎటూ వెళ్లకుండా మరతుపాకులతో కాల్చి చంపారు. ఈ ఉదంతాన్ని తరువాత కాలంలో అమెరికా మిలిటరీలో పాఠంగా చెప్పారంటే దుర్మార్గాలను ఎలా జరపాలో శిక్షణ ఇచ్చారన్నది స్పష్టం. వైమానిక దళ మేజర్ లాగాన్ సిషన్ పాఠాలు చెబుతూ మనం వారిని హీరోలుగా పరిగణించవచ్చని, మై లాయిలో ఎవరైనా హీరోలు ఉంటే వారే అని చెప్పాడంటే ఎంత దుర్మార్గంగా ఉంటారో వేరే చెప్పనవసరం లేదు. ఆ మారణకాండ జరిపినప్పుడు జనం మీదకు హెలికాప్టర్‌ను తోలిన ముగ్గురు పైలట్లను మూడు దశాబ్దాల తరువాత హీరోలుగా అమెరికా సత్కరించింది. విలియం కాలే మీద తప్పనిసరై విచారణ జరిపి శిక్ష వేశారు. తరువాత దాన్ని గృహనిర్బంధంగా మార్చారు, అది కూడా మూడున్నర సంవత్సరాల తరువాత వదలివేశారు. ఇలాంటి దుర్మార్గులను వదలివేసిన కారణంగానే తరువాత 2005లో ఇరాక్‌లోని హడితా అనే చోట అమెరికా ముష్కరులు

1945 నుంచి 1954వరకు ఫ్రెంచి సామ్రాజ్యవాదులతో కమ్యూనిస్టు నేత హోచిమిన్ తదితరుల నేతృత్వంలో సాగిన పోరును చరిత్రకారులు తొలి ఇండోచైనా వార్‌గా పిలిచారు. ఈ పోరులో కమ్యూనిస్టు గెరిల్లాలు, సాధారణ పౌరులు మూడు నుంచి ఐదులక్షల మంది వరకు ప్రాణాలర్పించారు. ఫ్రెంచి దళాలు, వారితో చేతులు కలిపిన స్థానికులు, కొద్ది మంది ఫ్రెంచి పౌరులు మొత్తం 92 నుంచి లక్షా పదివేల మంది వరకు మరణించారు. ఈ పోరు ముగింపు మరొక కొత్త పరిణామాలకు నాంది పలికింది.

మహిళలు, పిల్లలతో సహా 24మంది పౌరులను ఊచకోత కోశారు. దానికి ఒక్కడిని బాధ్యుడిగా చేసి మందలించి వదలివేశారు. ఆఫ్ఘనిస్తాన్‌లో కూడా అమెరికన్లు ఇలాంటి దుర్మార్గానికే పాల్పడ్డారు.

వియత్నాంలో దక్షిణ కొరియా మిలిటరీ దుర్మార్గాన్ని కోర్టు నిర్ధారించిన తరువాత కొరియాను ఆక్రమించినప్పుడు జపాన్ చేసిన దుర్మార్గాలను కూడా విచారించాలని, వాటిని జపాన్ అంగీకరించాలని దక్షిణ కొరియన్లు కొందరు ప్రదర్శన జరిపి డిమాండ్ చేశారు. జపాన్ సైనికులకు కొరియా మహిళలను బానిసలుగా మార్చి రాత్రుళ్లు బలవంతంగా అప్పగించి బలిచేశారు. వారిని "సుఖ మహిళలు"గా అభివర్ణించి దుర్మార్గానికి పాల్పడ్డారు. జపాన్ మాదిరి అక్రమాలు జరగలేదని బుకాయించకుండా మానవ హక్కుల పట్ల గౌరవం ఉన్నదిగా కొరియా నిరూపించుకోవాలని కూడా వారు కోరారు. దక్షిణ కొరియా క్రైస్తవ మతాధికారులు కూడా వియత్నాం బాధితులకు క్షమాపణలు చెప్పారు. వియత్నాంలో మారణకాండతో పాటు అమెరికా జరిపిన మరొక దుర్మార్గం ఏమంటే ఏజెంట్ ఆరెంజ్ పేరుతో రసాయన దాడులకు కూడా పాల్పడింది. దీని వలన భూమి, నీరు కలుషితం కావటంతో జనాలు అనేక రుగ్మతలకు గురికావటం, పంటలకు దెబ్బతగిలింది.అమెరికా జరిపిన ఈ దాడి వలన తమకు జరిగిన నష్టాన్ని పూడ్చాలంటూ కొన్ని కేసులను దాఖలు చేశారు. దీని బాధితులకు కూడా న్యాయం చేయాలి. మరి ప్రజాస్వామ్యం, మానవహక్కుల పరిరక్షణ గురించి కబుర్లు చెప్పే అమెరికా, ఫ్రాన్స్, జపాన్ ఇండోచైనా దేశాలు, కొరియన్లకు క్షమాపణ చెప్పటమే కాదు, నష్టపరిహారం చెల్లిస్తాయా!

సెల్: 8331013288



అవార్డులు నిర్జీవం - ఆదర్శాలు సజీవం

ఆర్థిక నేరస్తుడు గౌతమ్ అదానీ స్పాన్సర్డ్ అవార్డును తమిళ కవయిత్రి సుకీర్తరాణి తిరస్కరించి ఎందరికో ఆదర్శంగా నిలవడం శుభ పరిణామం. ఈ రకంగా ఆమె అవార్డుని స్వీకరించపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడమే కాకుండా ప్రతి ఒక్కరిని ఆలోచింప జేసిందనడంలో ఏమాత్రం సందేహం లేదు. అవార్డులను ప్రకటించగానే స్వీకరించాలనుకునే వారు కోకొల్లలు ఉన్న ఈ రోజుల్లో ఆమె తాను విశ్వసించిన ఆదర్శాల మేరకు ఆ అవార్డుని తిరస్కరించి భావి తరాలకు సరికొత్త సందేశాన్ని అందివ్వడం అభినందనీయం. ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ నిర్వహించే 'దేవి అవార్డ్స్' కోసం దేశవ్యాప్తంగా సుకీర్తరాణితో పాటుగా శాస్త్రవేత్త గగన్దీప్ కాంగ్, భరతనాట్యం నృత్యకారిణి ప్రియదర్శిని గోవింద్, పరోపకారి రాధికా సంతానకృష్ణ, స్క్వాష్ క్రీడాకారిణి జోష్నా చినప్ప తదితరులు మొత్తంగా 12 మంది మహిళా ప్రముఖులను ఎంపిక చేయగా, తమిళ కవయిత్రి సుకీర్తరాణి మాత్రమే అవార్డును తిరస్కరించడం గమనార్హం. ముఖ్యంగా సుకీర్తరాణి దళిత సాహిత్యానికి చేసిన కృషికి ఎంపికయ్యారు. 'నేను మొదట ఈ అవార్డును స్వీకరించడానికి అంగీకరించాను. కానీ ముఖ్యంగా ఈ అవార్డ్ ఈవెంట్‌కు ప్రధాన స్పాన్సర్ అదానీ అని తెలుసుకుని నేను నిర్ఘాంతపోయాను. నేను మాట్లాడే రాజకీయాలు, నేను నమ్మిన సిద్ధాంతాల కోసం అదానీ గ్రూప్ ఆర్థికంగా మద్దతు ఇచ్చే కార్యక్రమంలో అవార్డును స్వీకరించడం నాకు సంతోషంగా లేదు. కాబట్టి నేను 'దేవి అవార్డు'ని స్వీకరించడానికి నిరాకరి స్తున్నాను. అయితే నిపుణుల బృందం ఎంపిక తీర్పును మాత్రం గౌరవి స్తాను' అని పేర్కొనడం ఆమె విధేయత పటిమని స్పష్టంగా వెల్లడిస్తుంది.

1973లో తమిళనాడులోని వేలూరు జిల్లాలోని లాలాపేట్ అనే గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో సుకీర్తరాణి జన్మించారు. ఎకనామిక్స్, తమిళ సాహిత్యంలో మాస్టర్స్ పూర్తి చేశారు. ఆమె రాణిపేట జిల్లాలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో తమిళం బోధిస్తున్నారు. ఆమె చురుకైన స్త్రీవాది, సామాజిక కార్యకర్త. సుకీర్తరాణి తమిళంలో రాసే దళిత స్త్రీవాద కవయిత్రి. ఆమె కవితలు కులం, శరీరం చుట్టూ కేంద్రీకృతం అయ్యాయి. కుల వ్యవస్థ స్త్రీల శారీరక స్వేచ్ఛను ఎలా నిర్బంధిస్తుందో ఆమె తన రచనల ద్వారా బట్టబయలు చేశారు. ఆ ప్రాంతంలోని పది దళిత కుటుంబాలలో పాటుగా ఆమె ఒకరిగా పెరిగారు. ఆమె చిన్నప్పటి నుండి కుల వివక్షని ఎదుర్కొన్నారు. నేను ఇంటి బయట అడుగు పెట్టగానే కులం 'కుక్క'లా వెంటాడుతుంది అని ఆమె ఆవేదన చెంది తక్షణమే సామాజిక కార్యాచరణ దిశగా ప్రేరేపింపబడ్డారు.

కైపత్రి యెన్ కనవు కేల్, ఇరవు మిరుగమ్, కామత్తిప్పూ, తీండపడతా ముత్తం, అవలై మొజిపెయర్తాల్, ఇప్పదిక్కు ఏవల్ మొదలైన ఆరు కవితా సంకలనాలను సుకీర్తరాణి రచించారు. ఆమె తన రచనల ద్వారా మరుగున పడిన అనేక విషయాలను వెలుగులోకి తీసుకువచ్చారు. ముఖ్యంగా సుకీర్తరాణి కవితలు తమిళనాడులోని కళాశాల పాఠ్యాంశాలలో చేర్చబడ్డాయి. 2021 ఆగస్టులో ఢిల్లీ యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ ఏకపక్షంగా ఇంగ్లీష్ హానర్స్ సిలబస్ నుండి సుకీర్తరాణి రాసిన బామా అలియాస్ ఫౌస్టినా సూసైరాజ్ అనే పాఠ్యాంశాన్ని తొలగించడం సర్వత్రా విమర్శలకు గురైంది. ఆమె కవితలు ఇంగ్లీష్, మలయాళం, కన్నడ, హిందీ, జర్మన్ భాషలలోకి అనువదించబడ్డాయి.


జెజెసిపి బాబూరావు
9493319690

దళిత స్త్రీలు అధ్వాన స్థితుల్లో కొట్టు మిట్టాడుతున్న ప్రస్తుత తరుణంలో ఆమె ప్రధానంగా స్త్రీ విముక్తి గురించి ముఖ్యంగా దళిత మహిళల అభ్యున్నతిపై దృష్టిని కేంద్రీకరించి ఆ దిశగా పురోగమిస్తున్నారు. 'నమ్మిన ఆదర్శాల ముందు అవార్డులు ఏమాత్రం సరితూగవు' అని సుకీర్తరాణి నిరూపించారు. నిర్జీవ అవార్డుల కన్నా చరిత్రలో కలకాలం సజీవంగా మనగలిగే ఆదర్శాలు నూతన సమాజ నిర్మాణానికి బాసటగా నిలుస్తాయి అని నిస్సందేహంగా చెప్పవచ్చు. •



ఒక విధ్వంస కావ్యం

కళ్ళ ముందు కదలాడిన భూమి
కొన్ని కలలు కరుగుతూ కడు దుఃఖాన్ని నిలిపింది
సిరియా, టర్కీ ఇప్పుడు
ఓదార్పు లేని దుఃఖపు గూడులా మిగిలింది

ఏ క్షణం ఏ గూడు ఒరుగుతుందో
ఎప్పుడు ఏ గుండె కన్నీటిమయం అవుతుందో
అంతుచిక్కని గడియలు వెక్కిరిస్తున్నా
భారంగా గంటల్ని మోస్తూ ఉత్కంఠనల నడుమ ఊపిరి
అయోమయాన్ని మోస్తోంది

తప్పొప్పుల నడుమ
అక్కడి మనిషికి ఘోర తప్పిదమే జరిగింది
కలల జీవితం పేకమేడలా కూలాయి
తల్లికి, బిడ్డలు దూరమై తండ్రికి, కన్న పేగులు మాయమై
చుట్టూ వెలుగులు ఉన్నా
దుఃఖపు పెను చీకటి ఆవహించింది


మనిషి జీవనయానంలో అత్యాశ అడుగుల్లో
ప్రకృతిని విస్మరించి తప్పుల్ని తన తలపై రుద్దుకొని
తకరారుపై తన తలని నిలిపాడు
ప్రకృతి కోపాగ్నికి తనే బలిపశువై పోయాడు

మనిషికి కనువిప్పు కలగాలి
భూమిపై తనతో పాటు ప్రకృతిని కాపాడు కోవాలి
విపత్కర విధ్వంసాల నుండి
తనను తాను రక్షించుకోవాలి
ఏది ఏమైనా సిరియా భూకంపం
మనిషి చరిత్రలో ఒక విధ్వంస కావ్యంలా
నిలవడం కడు దుఃఖభరితం...!!

- మహబూబ్ బాషా చిల్లెం. 9502000415

పెన్షన్ సరుకు కాదు... ఉద్యోగి సామాజిక భద్రత

ప్రభుత్వ సేవలో నిమగ్నమైన ఉద్యోగికి వయసు మళ్ళిన తర్వాత ఆసరాగా ఉండేందుకు ప్రభుత్వం ఇచ్చేదే పెన్షన్. బ్రిటిష్ కాలం నుండి 1950 వరకు పెన్షన్ ఇవ్వటం అనేది ప్రభుత్వాలు బాధ్యతగా చేస్తూ ఉన్నాయి. 1951లో పోరాటాల ఫలితంగా పెన్షన్ గ్యారెంటీ స్కీమ్ ప్రవేశపెట్టబడింది. ప్రభుత్వాలు నిర్ధారించిన కొంత మొత్తంలో పెన్షన్ ఇచ్చేవారు. 1982లో సుప్రీంకోర్టు 'పెన్షన్ భిక్ష కాదు... హక్కు. ఇది ఉద్యోగి సామాజిక భద్రత' అని తీర్పు ఇచ్చిన తర్వాత త్రిబుల్ బెనిఫిట్ స్కీమ్ అమలులోకి వచ్చింది. పిఆర్‌సిలో స్కేళు మారినప్పుడల్లా పెన్షన్‌లో మార్పులు రావడం, ఉద్యోగి చరమాంకంలో అత్యంత గౌరవపదమైన భృతిగా ఉపయోగపడుతుంది. జనవరి 2004 తర్వాత అపాయింట్ అయిన ఉద్యోగికి న్యూ పెన్షన్ స్కీమ్ పేరుతో, షేర్ మార్కెట్ ఆధారిత పెన్షన్, గ్యారెంటీలేని పెన్షన్, మార్కెట్ శక్తుల దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి తీసుకునే పెన్షన్‌గా మారిపోయింది. ఈ నేపథ్యంలో ఉద్యోగి సామాజిక భద్రత కోసం ప్రభుత్వమే ఇవ్వాల్సిన పెన్షన్‌ని మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాల మీదికి ఎందుకు వదిలి పెట్టింది? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ బాధ్యత నుండి ఎందుకు తప్పుకుంటున్నాయి? పెన్షన్ అనేది నిజంగానే ప్రభుత్వానికి భారంగా మారిందా? పెన్షన్ ప్రభుత్వం ఇస్తే ఆర్థిక వ్యవస్థ అంధకారం అవుతుందా? పెన్షన్ ఉద్యోగి కొనుక్కోవలసిన (సరుకా) సాధనమా? పెన్షన్ హక్కు కాదా? ఇలాంటి ప్రశ్నలు వస్తున్నాయి.


ఎస్. వెంకటేశ్వర్లు

వస్తువు-సరుకు

తన అవసరాల కోసం ఉత్పత్తి చేసుకునేది వస్తువు. మార్కెట్లో క్రయవిక్రయాల కోసం ఉపయోగించేది సరుకు. సరుకు అనే భావన లాభనష్టాల గురించి మాట్లాడుతుంది తప్ప, బాధ్యత గురించి, సామాజిక అంశాల గురించి, ఆ మాటకొస్తే మానవత్వం గురించి మాట్లాడదు. 1947 నుంచి 1980 వరకు భారతదేశంలో సంక్షేమ రాజ్యం అమల్లో ఉంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు, ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు, ప్రభుత్వ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ కార్యక్రమాల్ని ప్రభుత్వమే అమలు చేసింది. 1980 తరువాత భారతదేశంలో ఆర్థికమాంద్యం ఏర్పడింది. విదేశీ మారక నిల్వలు కరిగిపోవడం, బంగారాన్ని సైతం కుదువ పెట్టాల్సి రావడం, అప్పుల కోసం ప్రపంచ దేశాల మీద ఆధార పడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఈ నేపథ్యంలో భారతదేశం అప్పు కోసం ప్రపంచ బ్యాంకు తలుపు తట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రపంచ బ్యాంక్ షరతులకులోబడి తెచ్చుకున్న అప్పు ఫలితంగా ప్రభుత్వం సంక్షేమ బాధ్యత నుంచి పక్కకు తప్పుకోవటం, ప్రజలకు కావలసిన ప్రతి అవసరం కొనుక్కోవటం (అంటే సరుకుగా మారిపోవటం) ప్రారంభమైంది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన నాటి నుంచి నేటి వరకు 32సంవత్సరాల కాలంలో ప్రతిదీ సరుకుగా మారిపోయింది. ప్రభుత్వం ఫెసిలిటేటర్‌గా మారి పోయింది. ఆఖరికి ప్రభుత్వ రంగ కంపెనీలను అమ్మడం కోసం, కార్పొరేట్లకు అప్పచెప్పటం కోసం కేంద్ర ప్రభుత్వం డిజిన్వెస్ట్‌మెంట్ మంత్రిత్వ శాఖను కూడా ఏర్పాటు చేసింది.

ప్రపంచంలో ఏర్పడిన ఆర్థికమాంద్యం వల్ల కార్పొరేట్లకు అవసరమైన పెట్టుబడుల వెతుకులాటలో ఉండగా... భారతదేశ ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పాటు ప్రభుత్వం దగ్గర ఉన్న వివిధ రకాల నిల్వలు, పెన్షన్ ఫండు నిల్వల మీద ప్రపంచ బ్యాంక్ కన్ను పడింది. పరిశ్రమలతో పాటు ఈ దేశంలో ఉన్న సహజ సంపదల మీద కూడా ప్రపంచ బ్యాంకు చూపు పడింది. అప్పుకెళ్లిన ప్రతిసారీ సంస్కరణల పేరుతో ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పుకుని ప్రయివేటు రంగానికి కేటాయింపులు చేసేందుకు ఒత్తిడి తేసాగింది. దీనిలో భాగంగానే ప్రజలకిచ్చే సబ్సిడీలపై కోతను విధిస్తోంది. ధరలు పెంచుతోంది. రైతాంగ వ్యతిరేక చట్టాలు తెస్తోంది. కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చేసింది. కార్పొరేట్లకు ఏ



కొద్దిపాటి నొప్పి తగలకుండా జాగ్రత్త పడుతోంది. ఎలాంటి పోరాటాలు జరగకుండా నిర్బంధాలు ప్రయోగిస్తోంది. గతంలో ప్రజలకి... ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హక్కులన్నిటిని ఒక్కొక్కటిగా వెనక్కి తీసుకుంటోంది. దానిలో భాగంగానే హక్కుగా ఉన్న పెన్షన్‌ను కాంట్రిబ్యూషన్ పెన్షన్‌గా మార్చింది. అంటే దేశంలో ప్రతిదీ సరుకుగా మాత్రమే

ప్రజల్లో ఏదైనా అంశం మీద అసంతృప్తి ఏర్పడితే దాన్ని చర్చల ద్వారా తగ్గించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. వినటం ప్రజాస్వామ్యంలో ఒక గొప్ప లక్షణం. వినకపోవడం ఎలాంటి ప్రజాస్వామ్యం? ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేసే వైపు ప్రభుత్వాలు నిలబడటం సరికాదు. కార్పొరేట్ల వైపు నిలబడితే ప్రతిదీ భారంగానే మారుతుంది.

అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వం కార్పొరేట్లకు కావాల్సిన నిధులు సేకరించే పని చేస్తుందన్నమాట.

ప్రతిదీ మానెటైజేషన్

భూమి, గనులు, రైల్వేలు, విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, గాలి, నీరు, పాలు... ఒక్కటేమిటి ఇప్పటి వరకు సహజ సంపదలుగా, ప్రభుత్వ రంగ సంస్థలుగా ఉన్న అన్నీ... ప్రయివేటు సేవలుగా మారుతున్నాయి. అన్ని రంగాల నుంచి ప్రభుత్వం తప్పుకొని, కార్పొరేట్లకు ఇచ్చేయడం ప్రారంభించింది. 400 రైల్వే స్టేషన్లు, 90 ప్యాసింజర్ రైళ్లు, 1400 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్, 15 రైల్వే స్టేడియంలు, 265 రైల్వే గూడ్స్ షెడ్లు మానిటైజేషన్ చేస్తున్నారు. 35 వేల కోట్ల విలువ కలిగిన టెలికం ఆస్తులు, 28,747 కోట్ల విలువ చేసే బొగ్గు గనులు, 761 ఖనిజ బ్లాక్స్, 12,828 కోట్ల షిప్పింగ్ అసెట్ల వేలం, 25 విమానాశ్రయాల మానెటైజేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. దీనివల్ల భవిష్యత్తులో విమానాశ్రయం గేటు దగ్గరికి వెళ్ళినా రైల్వే స్టేషన్‌కి పోయినా బస్ స్టేషన్‌కు పోయినా ఆఖరికి ప్రభుత్వ పార్కుల్లోకి పోయినా యూజర్ చార్జీల పేరుతో వందలాది రూపాయలు వసూలు చేసే పని జరుగుతున్నది. ఎంటర్‌టైన్‌మెంట్‌కు కూడా రుసుము చెల్లించాల్సిన పరిస్థితి. ప్రతిదాన్నీ ప్రభుత్వం సరుకుగా మార్చివేస్తున్నది.

ప్రభుత్వ వైఖరి మారాలి

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని చూడాలి. ప్రజల కష్టాల్ని, భారాన్ని తగ్గించడానికి ప్రభుత్వ ధనాన్ని వెచ్చించాలి. పన్నుల భారం నుండి, అధిక ధరల నుండి కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ప్రజలకి ప్రభుత్వానికి వారధిగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రాజ్యాంగబద్ధంగా ఇచ్చిన హక్కుల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ప్రజల్లో ఏదైనా అంశం మీద అసంతృప్తి ఏర్పడితే దాన్ని చర్చల ద్వారా తగ్గించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. వినటం ప్రజాస్వామ్యంలో ఒక గొప్ప లక్షణం. వినకపోవడం ఎలాంటి ప్రజాస్వామ్యం? ప్రజల పక్షాన నిలబడటం ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత. దీనికి భిన్నంగా కార్పొరేట్లకు, మార్కెట్ శక్తులకు లాభాన్ని చేకూర్చే విధానాన్ని అమలు చేసే వైపు ప్రభుత్వాలు నిలబడటం సరికాదు. కార్పొరేట్ల వైపు నిలబడితే ప్రతిదీ భారంగానే మారుతుంది. రోడ్లు వేయటం, ప్రాజెక్టులు కట్టడం, పరిశ్రమలు స్థాపించడం, రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికం రంగాల నిర్వహణ అన్నీ భారంగానే మారతాయి. దానితో పాటు సామాజిక భద్రతను ఇచ్చే పెన్షన్ కూడా భారంగానే మారుతుంది. కనుక ప్రభుత్వాలు కార్పొరేట్లకు లాభం చేకూర్చే వైపు కాకుండా ప్రజల సంక్షేమం వైపు ఆలోచిస్తే... పెన్షన్ సరుకు కాదు. సామాజిక భద్రతను ఇచ్చే ఆసరాగా మారుతుంది. ప్రభుత్వాలు ఈ దిశగా ఆలోచించేట్లు మనం పోరాటం చేయాలి. కార్పొరేట్లకు లాభాలను చేకూర్చే సిపిఎస్ లేదా జిపిఎస్‌కి వ్యతిరేకంగా ఉద్యమించాలి. పాత పెన్షన్ కోసం నిలబడాలి. •





తెలుగు భాషా పరిశోధనలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ముప్పై మందికి పైగా పరిశోధనా విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. సంగీతం, నృత్యం, వాద్య పరికరాల గురించి పరిశోధన చేసి ఆ కళల గురించిన ఎన్నో కొత్త విషయాలను బయటకు తీసుకొచ్చారు. రెండు పీహెచ్‌డీలు చేశారు. డి. లిట్ డిగ్రీ చేసి వాచస్పతి బిరుదును పొందిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎనభైకిపైగా పత్రసమర్పణలు, పదికి పైగా జాతీయ సెమినార్లు నిర్వహించిన గొప్ప ఘనత ఆమెది. వారే ఆచార్య కె.కుసుమారెడ్డి(కుసుమాబాయి). తెలుగుయూనివర్సిటీచే మాతృవందనం పురస్కారం పొందిన వారి పరిచయం వారి మాటల్లోనే.

భాష ప్రాణమై.. కళలు ఊపిరై...



ముఖాముఖి

మీరు చేస్తున్న సాహిత్య సేవకు పునాది వేసిన మీ స్ఫూర్తిదాయకమైన బాల్యం గురించి వివరిస్తారా?

చిన్నతనం నుండి నాకు స్ఫూర్తి మా నాన్నగారు జయరామిరెడ్డి. ఆయన తెలుగు పండితులు. హైస్కూల్ హెడ్ మాస్టర్‌గా రిటైర్ అయ్యారు. మంచి కవి. చదవంటే ఆయనకు చాలా ఇష్టం. నేను చదువుకునే రోజుల్లో అమ్మాయిలు పెద్దగా చదువుకునేవారు కాదు. నన్ను చూసి చాలామంది కాలేజీకి రావడం మొదలుపెట్టారు. హైస్కూల్ చదువు అయిపోయిన తర్వాత కాలేజీలో బీఎస్సీ ఇంగ్లీష్ మీడియంలో చేరాను. బీఎస్సీలో చదివేటపుడు తెలుగు సాహిత్యంపై అభిరుచి ఉండేది. ఎప్పుడూ తెలుగు గురించే ఆలోచించేదాన్ని. దాంతో ఎమ్మే తెలుగు చేస్తానంటే మా నాన్న ఒప్పుకున్నారు. 'జయరామిరెడ్డి గారు మీ అమ్మాయి తెలుగు చదివితే ఉద్యోగాలు రావు కదా' అంటూ కొంత మంది అంటే పుస్తకాలు రాసి మంచి పేరు తెచ్చుకుంటుంది అని సమాధానం చెప్పారు. అయితే తెలుగు తీసుకొని ఏదో సాధిస్తానని ఆయనా అనుకోలేదు, నేనూ అనుకోలేదు. అలా నాన్న ప్రోత్సాహంతో ఎమ్మే ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాను.

తర్వాత ఎంఫిల్, పీహెచ్‌డీలు కూడా చేశారు.. వాటి గురించి..?

నాకున్న ఆసక్తితోనే చేశాను. అయితే అసలు ఎంఫిల్ చేయాలని నేను ముందు అనుకోలేదు. బిరుదురాజు రామరాజు గారు నన్ను ప్రోత్సహించారు. పీహెచ్‌డి పూర్తి చేసే సమయంలోనే ఎంఫిల్, హీహెచ్‌డీ వచ్చేలా నేను చూస్తాను అన్నారు. అయితే ఏ అంశంపై ఎంఫిల్ చేయాలో ఆలోచిస్తుంటే నిడదవ్రోలు వెంకటరావుగారు ఓ సలహా ఇచ్చారు. తెలుగు సాహిత్యంలో కనకాభిషేకం చేయించుకున్న వారి గురించి చెప్పుకోవాలంటే మొదటగా శ్రీనాథుడు గురించే చెబుతారు. అయితే తెలుగు సాహిత్య చరిత్రలో స్త్రీలలో మొట్టమొదట కనకాభిషేక సత్కారం పొందిన కవయిత్రి రంగాజమ్మ. ఆమె గురించి ఎవరికీ పెద్దగా తెలియదు. ఆమె గురించి ఎంఫిల్ చేస్తే బాగుంటుందన్నారు. ఆయన సలహా బాగా నచ్చింది. అలా ఎంఫిల్ 'రంగాజమ్మ కృతుల్లోని భాష'పై పరిశోధన చేశాను. ఆమె గురించి ఎన్నో విషయాలు బయటి ప్రపంచానికి చెప్పగలిగాను. అమెకు సంబంధించిన గొప్ప గొప్ప విషయాలు తెలుసుకుంటుంటే చాలా ఆశ్చర్యంగా, స్ఫూర్తిదాయకంగా అనిపించింది.

ఆమె గురించి తెలుసుకోవడానికి తంజావూరు వెళ్ళినట్టున్నారు?

అక్కడికి వెళ్ళకుండా ఆమె గురించి రాయలేము. తంజావూరు గ్రంథాలయానికి వెళ్ళి చాలా విషయాలు సేకరించాను. సమాచారం కోసం అక్కడే కొంత కాలం ఉండి వచ్చాను. అక్కడ మూడు వేలకుపైగా తాళపత్రాలు తెలుగులో ఉన్నాయి. వాటిలో కొన్ని మాత్రమే ముద్రితమయ్యాయి. ఆమె రాసిన యక్షగానం ప్రింట్ కాలేదు. అదంతా నేను చేతిరాతలో రాసుకుని వచ్చాను. అప్పుడే సంగీతం, నృత్యానికి సంబంధించిన ఎన్నో గ్రంథాలు నాదృష్టికి వచ్చాయి. ఆ ఆసక్తితో నాయకరాజులు సంగీత, నృత్యాలకు చేసిన సేవలు గుర్తించి ఒక పుస్తకం రాయాలనుకున్నాను. అప్పుడే రెండవ పీహెచ్‌డీకి 'ఏన్షియంట్ ఇండియన్ హిస్టరీ కల్చర్ అండ్ ఆర్కియాలజీ డిపార్ట్‌మెంట్'లో అప్లయి చేశాను. ఆ డిపార్ట్‌మెంట్ నుండి నాయకరాజులు పోషించిన సంగీత, నృత్య రీతుల గురించి పరిశోధన చేసి రెండవ పీహెచ్‌డీని పొందాను.

మీ మొదటి పీహెచ్‌డీ విశేషాలు మాతో పంచుకుంటారా?

నా మొదటి పీహెచ్‌డీ 'మడికి సింగన కృతుల పరిశీలన'. మడికి సింగన గొప్ప కవి. ఈయన గురించి కూడా సాహిత్య ప్రపంచానికి పెద్దగా తెలియదు. ఆయన్ని పరిచయం చేస్తే బాగుంటుందని రామరాజు గారు సలహా ఇచ్చారు. లోకానికి తెలియని వారిని పరిచయం చేయడమంటే నాకూ చాలా ఆసక్తి. అందుకే అంగీకరించాను. ఆయన తెలంగాణలోని రామగిరిదుర్గం పరిపాలించిన ముప్పభూపతి ఆస్థాన కవి. మొత్తం నాలుగు గ్రంథాలు రాశారు. వాటన్నింటిని అధ్యయనం చేసి పీహెచ్‌డీ పూర్తి చేశాను. ఇది అలా పూర్తయిందో లేదో వెంటనే ఉస్మానియా యూనివర్సిటీలో లెక్చరర్‌గా ఉద్యోగం వచ్చింది.

యూజీసీ ప్రాజెక్టులు కొన్ని చేశారు కదా, వాటి గురించి..?

తెలుగులో పద్యరూపంలో రచింపబడిన శాస్త్ర గ్రంథాలన్నింటినీ పరిశోధించి యూజీసీ ప్రాజెక్ట్‌గా 'శాస్త్ర గ్రంథ సమాలోచనం' అనే గ్రంథాన్ని రాసి ప్రచురించాను. నేను ఏది చేసినా సంగీతం, నృత్యం, కళలపై ఉన్న ఆసక్తితోనే చేశాను. మన తెలుగు రాష్ట్రాలలో కూచిపూడి, ఆ తర్వాత ఈ మధ్య కాలంలో కాస్త పేరిణి నృత్యం కనిపిస్తాయి. కానీ పురాతన పుస్తకాల్లో చూస్తే ఎన్నో రకాల నృత్య రీతులు ఉన్నాయి. వాటి గురించి ఎవరికీ తెలియదు. కేళికా నృత్యాలు అనేవి ఇప్పుడు అసలు లేవు. వీటిపైనే యూజీసీ రెండో ప్రాజెక్ట్. 'తెలుగు నృత్య కళా సంస్కృతి' పేరుతో గ్రంథంగా ముద్రించాను. ఈ గ్రంథానికే తెలుగు యూనివర్సిటీవారు ఉత్తమ గ్రంథ పురస్కారం ఇచ్చారు.





పరిశోధనా విద్యార్థులకోసం మీరేమైనా పుస్తకం రాశారా?

ప్రొ.కులశేఖర్‌రావుగారు పిల్లలకు ఉపయోగపడే గ్రంథం ఒకటి రాయమన్నారు. ఏం రాస్తే బాగుంటుంది అంటే పిల్లలకు ఉపయోగపడేలా పరిశోధనా గ్రంథాలు ఎలా రాయాలి, పరిశోధన ఎలా చేయాలి అనే దాని గురించి రాస్తే బాగుంటుంది అన్నారు. అయితే అంత పెద్ద పని చేయడం నా వల్ల కాదు అంటే ఇద్దరం కలిసి రాద్దాం అన్నారు. అదే 'తెలుగు పరిశోధనా పద్ధతులు (రీసర్చ్ మెథడాలజీ) అనే గ్రంథంగా వచ్చింది. ఇప్పటి వరకు మొత్తం 20 పుస్తకాలు రాశాను. అందులో రెండు నవలలు ఉన్నాయి. అందులో ఒకటి పొట్టిశ్రీరాములుగారి గురించి ఒక నవల. రంగాజమ్మ గురించి రెండో నవల.

హిందీపై కూడా మీకు పట్టు వున్నట్టుంది?

విశారద పూర్తి చేశాను కాబట్టి హిందీ మాట్లాడగలను. కానీ హిందీలో ఏమీ రాయలేదు. సంస్కృతంలో మాత్రం డి.లిట్ డిగ్రీకి ఓ గ్రంథం రాశాను. అదే "నాట్య శాస్త్ర దిశా, రసతత్వ పరంపరాయాహా: సమీక్షణం". దీనికే వారణాసిలోని సంపూర్ణానంద సంస్కృత యూనివర్సిటీ వారు డి.లిట్ డిగ్రీ, వాచస్పతి అనే బిరుదు ఇచ్చారు. దీన్ని పొందిన మొదటి వ్యక్తి నేనే.

జాతీయ స్థాయిలో తెలంగాణ నుండి ఓ ఫెలోషిప్‌కు ఎంపికైన ఏకైక మహిళగా కూడా మీరున్నారు. ఆ వివరాలు చెప్పండి?

ఇది కూడా గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు. 29 రాష్ట్రాలకుగాను 10 అవార్డులు మాత్రమే ఉంటాయి. అలాంటిది మన తెలంగాణ నుండి నాకు ఈ అవార్డు పొందే అవకాశం వచ్చింది. ఇది చరిత్రకు సంబంధించింది. 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హిస్టారికల్ రీసర్చ్' అనే సంస్థవారు సీనియర్ అకడమిక్ ఫెలో అనే అవార్డులు ప్రకటించారు. 'తెలంగాణ గిరిజనుల సంస్కృతి, సంగీతం, నృత్యం, సంగీత వాద్యాలు' అనే అంశంపై పరిశోధన చేయడానికి ఫెలోషిప్‌ను అందించారు. ఆ సందర్భంగానే గిరిజన ప్రాంతాలన్నీ తిరిగాను. వాళ్ళ అనుభూతులు, వారి అతిధ్యాలు, వాళ్ళ అమాయకత్వం, వాళ్ళ ప్రేమ చూసినపుడు చాలా గొప్పగా అనిపించింది. ఆదిలాబాద్‌లో కొమరంభీం మ్యూజియంతో పాటు ఆయన మనవరాలిని కూడా చూశాను. అక్కడ ఉన్న అనేక జాతుల వారిని కలిశాను. వాళ్ళ పాటలు, సంస్కృతి, నృత్యాలు, వాద్యాలు అన్నింటి గురించి సేకరించాను. అవన్నీ కలిపి గ్రంథంగా తీసుకొచ్చి ఫెలోషిప్‌కు సమర్పించాను.

భాష, కళలు, శాస్త్ర పరిశోధనలు చేశారు. మూడింట్లో మీకు బాగా నచ్చిన అంశం?

కళలంటేనే బాగా ఇష్టం. ఎందుకంటే సాహిత్యానికి సంబంధించి ఎంత లోతుకు వెళ్ళిన ఇప్పుడు తెలుసుకున్న దాని కంటే ఎక్కువగా తెలుసుకోలేము. అదే కళలైతే లోతుల్లోకి వెళ్ళే కొద్దీ ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయి. అందుకే కళలంటే అందులోనూ నృత్యం, వాయిద్య పరికరాలంటే చాలా మక్కువ. నా మెదుడు ఎప్పుడూ వీటి గురించే ఆలోచిస్తుంది.

పరిశోధనా విద్యార్థులతో మీరు ఎంతో స్నేహభావంతో ఉంటారని విన్నాము. ఆ వివరాలు చెబుతారా?

అవును నిజమే. పిల్లలతో నేను అలాగే ఉంటాను. ముఖ్యంగా అప్పట్లో పిల్లలకు కల్చర్ టూర్స్ ఉండేవి. పిల్లలు వాటికి వెళ్ళడానికి చాలా ఇష్టపడేవారు. వాళ్ళతో ఒక మగ ప్రొఫెసర్, ఒక ఆడ ప్రొఫెసర్ కచ్చితంగా వెళ్ళాలి. అప్పట్లో మహిళా ప్రొఫెసర్స్ తక్కువ మంది ఉండే వాళ్ళం. ఉన్నవారు కూడా టూర్లకు వెళ్ళడానికి పెద్దగా ఆసక్తి చూపే వారు కాదు. దాంతో పిల్లలు వచ్చి నన్ను రమ్మనమని అడిగేవారు. నాకూ ఎలాగో కొత్త ప్రదేశాలు చూడడం ఇష్టం, అందులోనూ ఆడపిల్లలు ఉంటారు కాబట్టి నేనూ వెళ్ళేదాన్ని. ఆ సమయంలో వారికి కావల్సిన ఏర్పాట్లు అన్నీ నేనే చూసుకునేదాన్ని. వారికి ఒక ప్లాన్ చెప్పి అలా ఫాలో అవ్వమని చెప్పేదాన్ని. అలా నాకు పిల్లలతో బాగా చనువు వుండేది. సుమారు 70 మంది వరకు టూర్లకు వచ్చేవారు. అలా ఒక సారి కన్యాకుమారి వెళ్ళాము. ఆ యాత్రా విశేషాలనే 'కన్యాకుమారి దీపకళిక' అనే గ్రంథంగా ముద్రించాను.

ఇప్పటి వరకు మీరు నిర్వహించిన బాధ్యతలు?

ఉస్మానియా యూనివర్సిటీలో 30 ఏండ్లు పని చేసి ప్రొఫెసర్‌గా, తెలుగు శాఖా అధ్యక్షురాలిగా రిటైర్ అయ్యాను. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో ఆర్‌జీయూకేటీ ఐఐఐటి మూడు సెంటర్లకు తెలుగు ప్రొఫెసర్‌గా, కో - ఆర్డినేటర్‌గా పని చేశాను. అలాగే ఉమ్మడి రాష్ట్రంలోనే ఇంటర్ బోర్డులో పాఠ్యప్రణాళిక సంఘం సభ్యురాలిగా కూడా ఉన్నాను.

మీరు పొందిన అవార్డుల గురించి..?

వాటి గురించి కచ్చితంగా చెప్పాలంటే గుర్తు లేవు. ఎన్నో కాలేజీల వారు భాషా, మహిళా, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎన్నో సన్మానాలు చేశారు. అన్నింటికంటే వాచస్పతి పురస్కారం అత్యంత గొప్పది. అలాగే జాతీయ స్థాయిలో పొందిన సీనియర్ అకడమిక్ ఫెలో, తెలుగు యూనివర్సిటీవారు ఇచ్చిన ఉత్తమ గ్రంథ రచయిత్రిగా ఇచ్చినవి ముఖ్యమైనవి.

మీ భవిష్యత్ ప్రణాళిక..?

త్వరలో గిరిజనుల సంస్కృతికి సంబంధించిన ఒక పుస్తకం ఇంగ్లీష్‌లో, తెలుగులో తీసుకురాబోతున్నాను. ఆ తర్వాత రాయడం ఆపేద్దామనుకుంటున్నాను. ఎందుకంటే డిజిటల్ యూనివర్సిటీ ఒకటి ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నాను. మరుగుపడి ఉన్న తాళపత్ర, ప్రాచీన గ్రంథాలే కాకుండా అన్నీ గ్రంథాలు డిజిటల్ రూపంలోకి తీసుకురావాలని నా కోరిక. ఇలా చేస్తే అవి అందరికీ అందుబాటులో ఉంటాయి. అయితే దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారం కావాలి. అప్పుడే సాధ్యమవుతుంది.

- అయినంపూడి శ్రీలక్ష్మి

రాజ్ భవన్‌లో దుస్తుల పంపిణీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ మంగళవారం దుస్తులను పంపిణీ చేశారు. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో అభయ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రెస్సులను అందజేశారు.

నేటి నుంచి హౌరాలో వ్యకాస అఖిల భారత మహాసభ

(మొదటిపేజీ తరువాయి)

ప్రధాన సమస్యలుగా ఉన్న ఉపాధి కల్పన, సామాజిక భద్రతపై కూడా చర్చిస్తారు. వ్యవసాయంలో నిరంతర సంక్షోభాలతో పనిదినాలు తగ్గిన క్రమంలో వ్యవసాయ కార్మికులు, పేదలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాటి పరిష్కారం కోసం కేంద్రంపై చేయాల్సిన పోరాటాలకు సంబంధించిన కార్యాచరణను మహాసభలో రూపొందించనున్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పెరిగిన జీవన వ్యయం, సాంఘిక సంక్షేమం పట్ల పాలకుల చిన్నచూపుతో గ్రామీణ పేదల జీవితాలు మరింత అభద్రతలో కూరుకుపోయాయి. నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ నివేదిక ప్రకారం ఒక్క 2021లోనే 5,563 మంది వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వీరంతా పనుల్లేక, కుటుంబాన్ని పోషించలేక ఆత్మహత్యలకు పాల్పడిన వారే. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదికలో మన దేశం 107వ స్థానానికి పడిపోయిన విషయం విదితమే. ఇలాంటి సమయంలో ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నది. వ్యవసాయం, మార్కెటింగ్ వ్యవస్థలను కార్పొరేట్లకు అప్పగించే పనిలో ఉన్న మోడీ సర్కారు కులాలవారీగా హాజరు నమోదు చేయాలనే అహేతుక ఆలోచనతో ముందుకు సాగుతున్నది. దాంతోపాటు ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో రెండుపూటలా హాజరు నమోదు చేయాలనే షరతును విధించింది. పాలకుల విధానాలతో పేదలు భూమి నుంచి వేగంగా దూరమవుతున్నారు. 1992-93లో గ్రామీణ ప్రాంతాల్లో భూమిలేని కుటుంబాలు 35 శాతముంటే ప్రస్తుతం అది 50 శాతానికి దాటింది. దీన్నిబట్టి భూమి కొందరి వద్దే ఏ రకంగా కేంద్రీకృతమవుతున్నదో.. ప్రజలు ఏ విధంగా పేదరికంలోకి కూరుకుపోతున్నారో అర్థమవుతున్నది. మరోవైపు కేంద్రం వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదల కష్టాలను వినడం లేదు కానీ ప్రజలను విభజించి మనుస్మృతిని తిరిగి స్థాపించాలనే ఆర్‌ఎస్‌ఎస్ అజెండాతో ముందుకు సాగుతున్నది. దళితులు, గిరిజనులపై రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో దేశాన్ని తిరోగమనం వైపు మళ్ళించాలనే బీజేపీ ఎత్తుగడలను ఎక్కడికక్కడ తిప్పికొడుతూ... క్షేత్రస్థాయిలో వ్యవసాయ కూలీలు, చిన్న రైతులు, పేదలు, వృత్తిదారులందర్నీ ఒక్కతాటిపైకి తీసుకొచ్చి వర్గ ఐక్యతను సాధించేందుకు చేయాల్సిన కృషిపైనా వ్యకాస మహాసభలో ప్రధానంగా చర్చించనున్నారు. రోజురోజుకీ పనిదినాలు తగ్గిపోతున్న క్రమంలో వ్యవసాయ కూలీల భద్రత కోసం సమగ్ర చట్టం తీసుకురావాలనే డిమాండ్‌పైనా ఈ సభలో ప్రధానంగా చర్చిస్తారు. మహాసభ నేపథ్యంలో హౌరా నగరం ఆసాంతం ఎరుపు రంగును పులుముకుంది.

విస్తృత ఏర్పాట్లు

బి.వెంకట్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి

'అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పురుడుపోసుకున్న బెంగాల్ గడ్డపై పదో మహాసభ జరుగబోతున్నది. బెంగాల్‌లో ఇదే తొలి మహాసభ. దీన్ని జయప్రదం చేసేందుకోసం ఇప్పటికే విస్తృతంగా ఏర్పాట్లు చేశాం. పశ్చిమ బెంగాల్‌లోని అమరవీరులను స్మరించుకుంటూ ఆ రాష్ట్రంలో ప్రారంభమైన నాలుగు జాతాలు బుధవారం ఉదయానికి మహాసభ ప్రాంగణానికి చేరుకోనున్నాయి. గ్రామీణ భారతంలో వర్గ ఐక్యత కోసం చేయాల్సిన కృషి, పోరాటాలపై మహాసభలో ప్రధానంగా చర్చిస్తాం. కోవిడ్‌తో దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజా పంపిణీ వ్యవస్థను కేంద్ర ప్రభుత్వం విస్మరించింది. అందుకు సంబంధించి కేటాయింపులను రూ.2.87 లక్షల కోట్ల నుంచి రూ.1.90 లక్షల కోట్లకు కుదించటం దారుణం. బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి కేటాయించిన రూ.60 వేల కోట్లు ఏ మూలకూ సరిపోవు. దీనివల్ల వంద రోజుల పనేమోగానీ కనీసం 20 పని దినాలు దొరకటం కూడా కష్టం కానున్నది. ఈ క్రమంలో ఆ చట్టాన్ని రక్షించుకునేందుకు పోరాటాన్ని ఉధృతం చేస్తాం. ఏప్రిల్ ఏడో తేదీన వ్యవసాయ కార్మికులు, రైతులు, కార్మికులు ఢిల్లీలో తలపెట్టిన మజ్దూర్ కిసాన్ ఏక్తా ర్యాలీలో పాల్గొంటాం. కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతాం...'

బడి ఎరుగని పల్లెలు..!

(మొదటిపేజీ తరువాయి)

అవేమీ పట్టించుకోవడం లేదు. మరికొన్ని చోట్ల రేషనలైజేషన్ పేరుతో 20మంది కంటే తక్కువగా విద్యార్థులు ఉన్న బడులను మూసేసి ఆ విద్యార్థులను వేరే చోటకు బదిలీ చేశారు. సొంతూరిలో బడిలేక.. మరో చోటకు దూరం వెళ్లలేక ఆ పిల్లలు డ్రాపౌట్లుగా మిగిలిపోతున్నారు.

దృష్టిసారించని ఐటీడీఏ..!

ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఐటీడీఏను ఏర్పాటు చేసింది. విద్య, వైద్యం ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఈ శాఖమీదనే ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకించి ఐటీడీఏకు నిధులు అందజేసి అధిక ప్రాధాన్యతనిస్తుంటాయి. ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి రూ.వేల కోట్లు ఖర్చు పెడుతున్నామని పాలకులు చెబుతుండగా.. క్షేత్రస్థాయిలో మాత్రం అభివృద్ధి జాడలు కనిపించడం లేదనే విమర్శలు తరచూ వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీడీఏ పరిధిలో ప్రాథమిక విద్యను అందించే గిరిజన ఆశ్రమ పాఠశాలల పరిస్థితి దయనీయంగానే ఉంది. అనేక పాఠశాలల్లో టీచర్లు లేకపోవడం.. వారు ఉన్న చోట భవనాలు లేకపోవడం వంటి సమస్యలు అనేకమున్నాయి. కొన్ని గ్రామాల్లో ఏండ్లుగా బడులు లేకపోవడం.. అక్కడి పిల్లలు పనులకు వెళ్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అక్కడి గ్రామస్తులు పలుమార్లు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఎలాంటి ఫలితమూ కనిపించడం లేదని ఆదివాసీ గిరిజన గ్రామాల ప్రజలు చెబుతున్నారు.

పదేండ్ల నుంచి ఇక్కడ బడి లేదు
జైవంత్‌రావు- సిడాం దేవ్‌రావు

మా గ్రామంలో పదేండ్ల కిందట పశువుల పాకలో బడిని ఏర్పాటుచేసి ఉపాధ్యాయుడిని నియమించారు. ఆ సమయంలో చదువుకున్న కొందరు పిల్లలు ఇతర ఆశ్రమ ఉన్నత పాఠశాలలకు వెళ్లడంతో ఇక్కడి బడిని మూసేశారు. అప్పటి నుంచి మా పిల్లలకు చదువు లేకుండా పోయింది. బడిని ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులను కలిసినా పట్టించుకోవడం లేదు. ఇక్కడ బడిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం
దిలీప్- ఐటీడీఏ డీడీ- ఆదిలాబాద్

ఏజెన్సీ పరిధిలోని కొన్ని గ్రామాల్లో బడులు లేవనే విషయాన్ని గుర్తించాం. ఇలాంటి గ్రామాలు సుమారు పది వరకు ఉంటాయని అంచనా వేశాం. వీటిలో బడుల నిర్మాణానికి నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. అక్కడ్నుంచి అనుమతి రాగానే నిర్మించేలా చర్యలు తీసుకుంటాం.

సిరికొండ మండలం పొలవాగు గ్రామానికి చెందిన విద్యార్థులు వీరు. ఇక్కడ 20మంది విద్యార్థులు ఉన్నారు. 30ఏండ్ల కిందట ఈ గ్రామం ఏర్పడినప్పటి నుంచి ఇక్కడ పాఠశాల లేదు. గతంలో ఈ మండలంలో పనిచేసిన సీఐ, ఎస్ఐలు చొరవ తీసుకొని తాత్కాలికంగా ఓ గుడిసెలో పాఠశాల ఏర్పాటుచేసి విద్యావాలంటీర్‌ను నియమించి అక్షరాలు నేర్పించారు. కానీ వారు బదిలీపై వెళ్లిపోవడంతో ఈ పాఠశాల నిర్వహణ నిలిచిపోయింది. ఈ విషయం తెలుసుకున్న సిరికొండ యువసేన సభ్యులు సొంతంగా డబ్బులు పోగు చేసి ఏడు నెలల నుంచి ఒక విద్యావాలంటీర్‌ను నియమించడంతోపాటు విద్యార్థులకు పలకలు, పుస్తకాలు అందించి అక్షరాలు నేర్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

కదంతొక్కిన స్పెయిన్ ప్రజలు

(మొదటిపేజీ తరువాయి)

పది లక్షల మంది పైగా ప్రజలు పాల్గొన్నారు. వాయువ్య స్పెయిన్‌లోని శాంటియాగో డి కంపొస్టెలాలో నిర్వహించిన ర్యాలీలోనే దాదాపు 20 వేల మంది ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. 'ఆరోగ్య హక్కు.. మానవ హక్కు. ఆరోగ్య సేవలను రక్షించండి' అంటూ ప్లకార్డులు పట్టుకుని జాతీయ పతాకాలతో ఆందోళనకారులు నినాదాలను హోరెత్తించారు. 'స్పెయిన్‌లో ప్రజారోగ్య వ్యవస్థ చాలా బాగుండేది. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్య వ్యవస్థ క్షీణించింది. ముఖ్యంగా కరోనా మహమ్మారి తర్వాత మరీ క్షీణిస్తున్నది' అని ఆందోళనకారులు పేర్కొన్నారు. ర్యాలీలో పాల్గొన్న ఆస్పత్రిలో పనిచేసే నర్సు మైట్ లోపెజ్ మాట్లాడుతూ.. 'పరిస్థితి ఏం బాగోలేదు. మేం రోగులకు సరైన జాగ్రత్తలు తీసుకోలేకపోతున్నాం' అని వాపోయారు. స్పెయిన్ ప్రభుత్వం తలసరి ఖర్చు కన్నా తక్కువ మొత్తాన్ని ఖర్చు చేస్తుందని నిరసనకారులు ఆందోళన వ్యక్తం చేశారు. మెరుగైన పని పరిస్థితులు, వేతనాలను కోరుతూ మాడ్రిడ్‌లోని అమిట్స్ వైద్యుల సంఘం గత ఏడాది నవంబర్ నుండి సమ్మె చేస్తోంది. ఈ సమ్మెల్లో శిశు సంరక్షణ వైద్యులు కూడా పాల్గొంటున్నారు.

ముంబయి టూ హైదరాబాద్‌కు డ్రగ్స్

(మొదటిపేజీ తరువాయి)

ముంబయిలో డ్రగ్స్ దందా కొనసాగిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఏజెంట్లను, వినియోగదారులను ఏర్పాటు చేసుకుని గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్నారు. సమాచారం అందుకున్న హైదరాబాద్ నార్కొటెక్ ఎన్‌ఫోర్సుమెంట్ వింగ్‌తోపాటు టాస్క్‌ఫోర్సు పోలీసులు ప్రత్యేక నిఘా వేశారు. అన్నికోణాల్లో విచారించి మూడు ముఠాలకు చెందిన నిందితులను అరెస్టు చేశారు.

ముంబయి కేంద్రంగా మాదక ద్రవ్యాల సరఫరా దేశవ్యాప్తంగా జరుగుతోందన్నారు. గోవాపై ప్రత్యేక నిఘా వేసి డ్రగ్స్ డాన్లను అరెస్టు చేయడంతో స్మగ్లర్లు రూటు మార్చారని చెప్పారు. గోవా రాష్ట్రం కాకుండా ముంబయి కేంద్రంగా డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారన్నారు. యువతీయువకులకు మాదక ద్రవ్యాలను అలవాటు చేస్తున్నారని తెలిపారు. కొన్ని డ్రగ్స్ 12 నుంచి 16 గంటల వరకు మత్తునిస్తాయి.. ఈ క్రమంలో కొన్ని ముఠాలు యువతులను డ్రగ్స్‌కు, గంజాయికి బానిసలుగా చేసి మత్తులో ఉన్న సమయంలో వారిపై లైంగిక దాడికి పాల్పడుతున్నారని సీపీ తెలిపారు. ముంబయిలో డ్రగ్స్ సప్లయ్ దారుల నుంచి నైజీరియన్లు సైతం డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ముంబయిలో డ్రగ్స్ డాన్లతోపాటు డ్రగ్స్ కొనుగోలుదారులు, సరఫరా దారులేకాకుండా వినియోగ దారులను గుర్తించామని తెలిపారు. త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. మాదక ద్రవ్యాల వ్యవహారంలో గోవా పోలీసులు ఎలాంటి సాయమూ చేయలేదన్నారు. ముంబయి పోలీసులు పూర్తిగా సహకరిస్తున్నారని, వారి సహకారంతో డ్రగ్స్ సరఫరాను అడ్డుకుంటామని సీపీ స్పష్టం చేశారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల ముఠాపై ముంబయి పోలీసులకు సమాచారమిచ్చామని తెలిపారు. ముంబయి పోలీసుల సాయంతో అక్కడ కూడా దాడులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పరారీలో ఉన్న వారి కోసం ప్రత్యక బృందాలు గాలిస్తున్నాయని త్వరలోనే అరెస్టు చేస్తామని తెలిపారు.

అంతర్జాతీయ డ్రగ్స్ ముఠా అరెస్ట్

రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఓ అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సింథటిక్ డ్రగ్స్, గోల్డ్, ఎలక్ట్రానిక్ గూడ్స్ స్మగ్లింగ్ చేసే ఇద్దరిని నాచారం, మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు అరెస్టు చేసినట్టు రాచకొండ సీపీ దేవేందర్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను సీపీ తెలిపారు. మహమ్మద్ ఖాసీం, రసూల్ డీన్‌తో పాటు మహారాష్ట్రలోని పూణెకు చెందిన షైక్ ఫరీద్ మహమ్మద్, అదే ప్రాంతానికి చెందిన ఫైజాన్ అరుణ్ ముజాహిద్ ముఠాగా ఏర్పడ్డారు. అంతర్జాతీయ కొరియర్ సేవల ద్వారా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలకు సింథటిక్ డ్రగ్స్‌ను కవర్లలో వేసి, బట్టలతో పాటుగా క్లాత్ బాక్స్ లోపల పొరలలో దాచి జీవీఆర్ ఇంటర్నేషనల్ సర్వీస్ ద్వారా సరఫరా చేసేవారు. గత ఏడాది మహమ్మద్ ఖాసీం, రసూల్ డీన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అదేవిధంగా మిగతా ఇద్దరు మలేషియా నుంచి పూణే, హైదరాబాద్ నగరాల్లో విక్రయాలు చేసేందుకుగాను హైదరాబాద్‌కు రావడంతో విశ్వసనీయ సమాచారం అందుకున్న రాచకొండ నాచారం, మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 500గ్రాముల సూడో ప్రెడీన్ (సింథటిక్) గంజాయి, 80గ్రాముల బంగారం, రూ. 2500, పాస్ పోర్ట్, 2 ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ.55 లక్షలు ఉంటుందన్నారు. ఆయన వెంట మల్కాజిగిరి డీసీపీ గిరిధర్, ఎల్బీ నగర్ ఎస్‌ఓటీ డీసీపీ మురళీధర్, ఎస్‌ఓటీ ఏసీపీ నరేష్ రెడ్డి, నాచారం ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

నేటినుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

(మొదటిపేజీ తరువాయి)

2,62,153 మంది, ఒకేషనల్ విద్యార్థులు 93,298 మంది కలిపి 3,55,451 మంది విద్యార్థులు హాజరవుతారు. విద్యార్థులు హాల్‌టికెట్లను ఒఎఅవ.ఎస్ర్రస్త్ర.స్త్రశీఐ.ఱఅ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని ఇంటర్ బోర్డు గతంలోనే సూచించిన విషయం తెలిసిందే. వాటిపై ఆయా కాలేజీల ప్రిన్సిపాళ్ల సంతకం అవసరం లేదని స్పష్టం చేసింది. అయితే ఈ సంవత్సరం కూడా ప్రాక్టికల్ పరీక్షల్లో జంబ్లింగ్ విధానాన్ని అమలు చేయలేదు. విద్యార్థులు చదువుతున్న కాలేజీలో ఈ పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. వాటి పర్యవేక్షణ కోసం ప్రభుత్వం డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించింది. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి ఏమైనా సందేహాలుంటే 040-24600110 నెంబర్‌ను సంప్రదించాలని ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ప్రతిరోజూ ఉదయం ఎనిమిది నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు జరుగుతాయని వివరించారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు జూనియర్ కాలేజీల ప్రిన్సిపాళ్లు ఈ పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఆదేశించారు.

ఉపాధ్యాయ బదిలీలకు హైకోర్టు బ్రేక్

(మొదటిపేజీ తరువాయి)

2015 నుంచి పదోన్నతులు, 2018 తర్వాత ఉపాధ్యాయులకు బదిలీల్లేవు. ఇప్పుడు ఆ ప్రక్రియ ప్రారంభం కావడంతో ఉపాధ్యాయులంతా ఎంతో ఆశగా ఉన్నారు. కానీ హైకోర్టు ఆదేశాలతో ఆ ప్రక్రియ ఆగిపోవడంతో వారందరూ ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు 13,904 దరఖాస్తులు

హైకోర్టు ఆదేశాల ప్రకారం 317 జీవో ద్వారా వేరే జిల్లాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు ఆన్‌లైన్‌లో మంగళవారం సాయంత్రం నాటికి 13,904 మంది దరఖాస్తు చేశారు. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 1,104 మంది, కరీంనగర్‌లో 733 మంది, మహబూబ్‌నగర్‌లో 653 మంది, వికారాబాద్‌లో 616 మంది, హన్మకొండలో 604 మంది, అత్యల్పంగా హైదరాబాద్‌లో ఒకరు, జోగులాంబ గద్వాలతో 147 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేశారు. మంగళవారంతో దరఖాస్తుల సమర్పణ గడువు ముగిసింది. అయితే ఆ టీచర్లకు పూర్వ జిల్లా సర్వీసును కూడా పరిగణనలోకి తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయ బదిలీలకు గతంలోనే 59,909 దరఖాస్తులొచ్చాయి. దీంతో మొత్తం 73,813 దరఖాస్తులను సమర్పించారు.

త్రిపుర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌పై దాడి

(మొదటిపేజీ తరువాయి)

గాయాలయ్యాయి. ఈ దాడితో తీవ్ర దిగ్భ్రాంతికి గురైన గోస్వామి అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ అయిన తనపైనే బీజేపీ గూండాలు ఇంత దాడికి ఒడిగట్టారంటే ఇక సామాన్య ప్రజానీకం పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అని ఆందోళన వ్యక్తం చేశారు. 'బీజేపీ జెండాలు పట్టుకున్న కొందరు నన్ను చుట్టుముట్టారు. చీర లాగేశారు. జాకెట్టు చించేసి..దాడి చేశారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌కే రక్షణ లేకపోతే..ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటి?' అని ఆమె ప్రశ్నించారు. స్థానికుల కథనం ప్రకారం..బర్నాలీ గోస్వామి ఈ ఎన్నికల్లో తనకు టిక్కెట్ వస్తుందని భావించారు. బర్నాలీ గోస్వామి ఆర్‌ఎస్‌ఎస్ మూలాలు ఉన్న బలమైన నేత. అయితే ఆమెకు టిక్కెట్ దక్కనీయకుండా స్థానిక సిట్టింగ్ ఎమ్మెల్యే విశ్వబంధు సేన్ అడ్డుకున్నారనీ, ఈ క్రమంలో ఆమె పార్టీ ప్రచారానికి దూరంగా ఉంటున్నారని బీజేపీకి చెందిన విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ప్రచారానికి దూరంగా ఉండటంతో ఆగ్రహించిన ఎమ్మెల్యేనే ఈ దాడి చేయించినట్లు చెబుతున్నారు. కాగా ఈ దాడిని సిపిఎం తీవ్రంగా ఖండించింది. బర్నాలి గోస్వామి కన్నీటి పర్యంతమవుతూ విడుదల చేసిన వీడియోను సీపీఐ(ఎం) పోస్టు చేసింది.

తిపురలో ముగిసిన ప్రచారం

త్రిపుర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మంగళవారం ముగిసింది. గురువారం నాటి ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైందని ఎన్నికల ముఖ్య అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు. 60 స్థానాలున్న త్రిపుర అసెంబ్లీకి జరుగుతున్న ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ వామపక్షాలు, కాంగ్రెస్‌కు, బీజేపీ కూటమికి మధ్య నెలకొంది.

నవతెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక అక్రమాలపై విచారణ జరిపించాలి

- గవర్నర్‌కు టీపీఎస్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశపూర్వకంగా ఆర్థిక అక్రమాలు చేస్తూ తప్పుడు లెక్కలను సమర్పిస్తూ, నిధులు మళ్లిస్తున్నదనే ఆరోపణలపై విచారణ జరిపించాలని తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్‌కు ఆ పార్టీ అధ్యక్షురాలు నీరా కిషోర్ నేతృత్వంలో నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ 2017-18, 2018-19, 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరాల్లో ఆర్థికంగా మెరుగ్గా ఉన్న రాష్ట్రాన్ని ప్రభుత్వం వెనక్కి నెట్టే చర్యలకు పాల్పడిందని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగా రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రాన్ని మిగులు రాష్ట్రంగా చూపించిందని ఆరోపించారు. ఈ తప్పుడు సమాచారంతో అధిక వడ్డీలకు, 15 నుంచి 25 ఏండ్ల పాటు చెల్లించేలా కోట్లాది రూపాయల అప్పులు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవకతవలే కాకుండా పలుమార్లు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు లేకుండా పనులకు, స్కీంలకు ప్రజా ధనాన్ని దోచి పెడుతున్నదని విమర్శించారు. వేల కోట్ల రూపాయల చెక్కులు ఆర్థికశాఖ కార్యదర్శి సంతకం లేకుండా (కౌంటర్ సిగ్నేచర్) ఇవ్వడంతో నిధుల స్వాహా అయ్యాయనే అనుమానాన్ని కాగ్ లేవనెత్తిందని గుర్తుచేశారు.

ఆర్థిక అవకతవకలపై సంబంధిత సంస్థతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ కార్యదర్శులు సనావుల్లా ఖాన్, డాక్టర్ శంకర నారాయణ, ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు మన్మోహన్ రెడ్డి, ఎస్.ఎస్.తన్వీర్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ / Union Bank of India

ఆసిఫ్‌నగర్ బ్రాంచ్
10-3-291/9, పట్టపు ఎన్‌క్లేవ్, విజయనగర్ కాలనీ, ఆసిఫ్‌నగర్, హైదరాబాద్-500057.

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆసిఫ్ నగర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్, 2002 (యాక్ట్ నెం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3 ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న వారికి బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ తేది:13-10-2022న డిమాండ్ నోటీసు పంపించారు. రుణగ్రహీత/హామీదారులు: మెసర్స్ విఆర్ ఎంటర్‌ప్రైజెస్, షాపు నెం.5-12,శ్రీ సూర్య టవర్స్, భారత్ పెట్రోల్ పంప్, చందానగర్, హైదరాబాద్-500050. శ్రీ వి.వేణు గోపాల్, తండ్రి: వి.భాస్కర్, ఫ్లాట్ నెం.3,శ్రీ లక్ష్మి రెసిడెన్సి, మదీనగూడ, మియాపూర్, హైదరాబాద్-500049. శ్రీ రామునాథ రావు, తండ్రి: దశరథ రామయ్య, ఫ్లాట్ నెం.303, అలంపల్లి మేన్షన్, రాజీవ్ నగర్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్-500045 చిరునామాదారులకు బకాయి ఉన్న మరియు నోటీసులో పేర్కొన్న మొత్తం రూ.13,11,620.90/- (రూపాయలు పదమూడు లక్షల పదకొండు వేల ఆరు వందల ఇరవై మరియు తొంభై పైసలు మాత్రమే) మొత్తాన్ని నోటీసు ముట్టిన తేది నుంచి 60 రోజుల్లోపు చెల్లించాలని డిమాండ్ నోటీసు పంపించడం జరిగింది.

రుణగ్రహీత బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీతలకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న సంతకందారు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు సదరు యాక్ట్‌లోని రూల్ 8 ప్రకారం అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తిని 9,ఫిబ్రవరి,2023 తేదీన తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. ఒకవేళ లావాదేవీలను నిర్వహించదలచినట్టయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆసిఫ్ నగర్ బ్రాంచ్ వారికి బకాయి ఉన్నరూ.13,11,620.90/- (రూపాయలు పదమూడు లక్షల పదకొండు వేల ఆరు వందల ఇరవై మరియు తొంభై పైసలు మాత్రమే) వడ్డీతో పాటు తిరిగి చెల్లించేందుకు లోబడి ఉంటుందని తెలియజేయనైనది.

రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన స్థిరాస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి, తదితర వివరాలను పొందవచ్చును.

స్థిరాస్తికి సంబంధించిన వివరాలు:
ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.2, రెండో అంతస్తు, శ్రీ లక్ష్మి రెసిడెన్సి, నిర్మిత విస్తీర్ణం 2000 చ.అ. (కామన్ ఏరియాతో పాటుగా) మరియు కారు పార్కింగ్ యొక్క విస్తీర్ణం 80చ.అ. రెండింటిని కలుపుకొని అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 70.0చ.గ. మొత్తం విస్తీర్ణం 266.66చ.గ. ప్లాట్ నెం.28, సర్వే నెం.136, శాంతి నగర్, మదీనాగూడ, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ. దీని యొక్క హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: కారిడార్& మెట్లు, దక్షిణం: ఓపెన్ టు స్కై.

తేది:09-02-2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

NIHAR INFO GLOBAL LIMITED
CIN-L67120TG1995PLC019200
Regd. Office : Nihar house, Plot No. 34, Ganesh Nagar, West Marredpally, Secunderabad - 500 026. Telangana,Tel : 040-27705389/90,
Website : www.niharinfo.in

31 డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం యొక్క ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలు		ముగిసిన సం॥
	31.12.2022 (Unaudited)	30.09.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	31.03.2022 (Audited)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	124.71	110.80	347.36	405.36	681.43	955.21
కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(6.57)	(6.66)	16.52	1.66	33.83	36.27
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ తరువాత)	(6.57)	(6.66)	16.52	1.66	33.83	36.27
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెం తరువాత)	(5.13)	(4.98)	15.41	1.41	29.03	32.54
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(5.13)	(4.98)	15.41	1.41	29.03	32.54
ఈక్విటీ వాటా మూలధనం	920.77	920.77	815.77	920.77	815.77	815.77
రిజర్వులు(గత సం.యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపబడినట్లుగా రివాల్యూయేషన్ రిజర్వ్ మినహాయించి)	-	-	-	-	-	285.08
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (వార్షికం చేయబడనిది) బేసిక్ & డైల్యూటెడ్	(0.06)	(0.05)	0.19	0.02	0.36	0.40

ముఖ్యాంశాలు:
1. పై ఆడిట్‌చేయని ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఆ తర్వాత 13,ఫిబ్రవరి,2023 తేదీన నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు ఆర్థిక ఫలితాలకు సంబంధించి ఆడిట్‌ను నిర్వహించారు.
2. గత కాలవ్యవధి/సంవత్సరపు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
3. ఆర్థిక ఫలితాల యొక్క వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.niharinfo.inలో కూడా అందుబాటులో ఉన్నవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For Nihar Info Global Limited
సం/-
బోడ దివ్యేష్ నిహార్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN: 02796318

తేది:13-02-2023
ప్రదేశం: సికింద్రాబాద్

SOPHIA TRAEXPO LIMITED
CIN: L21000TG1983PLC113227
Regd Office : 2nd Floor, Jyothi Pinnacle, Survey No.11, Kondapur Village
Serilingampally Mandal and Municipality Hyderabad TG 500084 IN

31.12.2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవ్యవధి కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (లక్షల రూ.ల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022 Unaudited	ముగిసిన తొమ్మిదినెలలు 31-12-2022 Unaudited	ముగిసిన త్రైమాసికం 31-12-2021 Unaudited	ముగిసిన సంవత్సరం 31-03-2022 Unaudited
1	పూర్తి ఆదాయం	0.00	0.31	0.00	0.00
2	నికర లాభం/ (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.49)	(7.82)	(1.64)	(24.56)
3	నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.49)	(7.82)	(1.64)	(24.56)
4	నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.49)	(7.82)	(1.64)	(24.56)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.49)	(7.82)	(1.64)	(24.56)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (రూ.10/-చొప్పున ఒక్కో వాటా)	510.00	510.00	510.00	510.00
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (వార్షికం చేయబడనివి) (ఎ) బేసిక్ :	(0.05)	(0.15)	(0.03)	(0.48)
	(బి) డైల్యూటెడ్ :	(0.05)	(0.15)	(0.03)	(0.48)

గమనిక:
1. పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసుచేయబడినవి మరియు 13,ఫిబ్రవరి,2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. 2)సోఫియా ట్రాఎక్స్‌పో లిమిటెడ్ యొక్క స్టాండ్ అలోన్ ఫలితాల యొక్క కీలక డేటా దిగువ చూపబడింది.

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2022 Unaudited	ముగిసిన తొమ్మిదినెలలు 31-12-2022 Unaudited	ముగిసిన త్రైమాసికం 31-12-2021 Unaudited	ముగిసిన సంవత్సరం 31-03-2022 Unaudited
1	మొత్తం ఆదాయం (రూ.లక్షల్లో)	-	0.31	-	-
2	పన్నుకు ముందు లాభం (రూ.లక్షల్లో)	(2.49)	(7.82)	(1.64)	(24.56)
3	పన్ను తర్వాత లాభం (రూ.లక్షల్లో)	(2.49)	(7.82)	(1.64)	(24.56)
4	పూర్తి సమగ్ర ఆదాయం పన్ను తర్వాత లెక్కించినది (రూ.లక్షల్లో)	(2.49)	(7.82)	(1.64)	(24.56)

గమనిక:
1. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బీఎస్ఇ లిమిటెడ్ www.bseindia.com పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.sophiatraexpo.com లో అందుబాటులో ఉంటాయి.

For Sohpia Traexpo Limited
సం/-
వై. మల్లికార్జున్ రావు
పూర్తి కాలపు డైరెక్టరు
DIN:00905266

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-02-2023

VARIMAN GLOBAL ENTERPRISES LIMITED
CIN:L67120TG1993PLC016767
Regd. Office:1-2-217/10, 3rd and 4th Floor, Gagan Mahal, Domalguda, Hyderabad–500029, Telangana. Website: www.varimanglobal.com

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించి ఆడిట్ చేసిన స్టాండ్‌అలోన్ కన్సాలిడేటెడ్ లాభ నష్టాల యొక్క సారాంశం (మొత్తం రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం 31-12-2022 UnAudited	ముగిసిన త్రైమాసికం 30-09-2022 UnAudited	ముగిసిన త్రైమాసికం 31-12-2021 UnAudited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 UnAudited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2021 UnAudited	ముగిసిన సంవత్సరం 31-03-2022 Audited	ముగిసిన త్రైమాసికం 31-12-2022 UnAudited	ముగిసిన త్రైమాసికం 30-09-2022 UnAudited	ముగిసిన త్రైమాసికం 31-12-2021 UnAudited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 UnAudited	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2021 UnAudited	ముగిసిన సంవత్సరం 31-03-2022 Audited
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	618.22	1067.43	510.56	4031.83	1560.92	2383.65	2267.37	2815.81	3162.54	9076.61	5486.98	7938.61
2	పూర్తి వ్యయాలు	603.14	1041.11	456.39	3874.5	1538.74	2375.24	2232.08	2778.22	3077.62	8870.96	5415.05	7874.45
3	నికర లాభం/నష్టం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	15.08	26.32	54.17	157.33	22.18	8.41	35.29	37.59	84.92	205.65	71.93	64.16
4	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటం తరువాత) పన్ను తరువాత నికర లాభం/నష్టం	15.08	26.32	54.17	157.33	22.18	8.41	35.29	37.59	84.92	205.65	71.93	64.16
5	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటం తరువాత) పన్ను తరువాత నికర లాభం/నష్టం	11.31	20.57	39.49	118.09	21.88	5.76	23.71	31.65	69.97	153.92	52.89	51.27
6	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం/నష్టం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	11.31	20.57	39.49	118.09	21.88	5.76	23.71	31.65	69.97	153.92	52.89	51.27
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ. 10/- చొప్పున)	1824.81	1824.81	1674.25	1824.81	1674.25	1799.25	1824.81	1824.81	1674.25	1824.81	1674.25	1799.25
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్లు) 1. బేసిక్ : 2. డైల్యూటెడ్ :	0.01	0.01	0.24	0.07	0.13	0.03	0.01	0.02	0.42	0.08	0.32	0.31

ముఖ్యాంశాలు:
1. పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 13-02-2023 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు పరిమిత రివ్యూ ద్వారా ఆమోదించబడినవి.
2. ప్రస్తుత కాలపరిమితి కోసం ఆదాయ పన్ను/వ్యత్యాసాల పన్ను యొక్క అప్పులు, ఒకవేళ ఉన్నట్టయితే, ఏడాది చివరి నాటికి నిర్ణయించబడతాయి.
గమనిక: ఏ) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద అవసరమైనట్లుగా త్రైమాసికానికి సంబంధించిన ఆర్థిక ఫలితాలకు సంబంధించి పైన పేర్కొన్న ఫార్మాట్‌ను గమనించగలరు. స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.pharmaids.com వద్ద మొత్తం ఫార్మాట్ అనగా కంపెనీ యొక్క త్రైమాసికానికి సంబంధించిన నివేదికను పొందవచ్చును. బి) ఇండియన్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్) యొక్క కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 133కు అనుగుణంగా మరియు దీనితో పాటు చదవదగిన కంపెనీలు (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్-ఐఎన్‌డి ఏఎస్) రూల్స్ కంపెనీలలో చట్టంలోని నిబంధనలు మరియు ఇతర వర్తింపదగిన సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబి) మరియు ఇతర గుర్తింపబడిన అకౌంటింగ్ సూత్రాలు మరియు విధానాలను అనుగుణంగా భారత్‌లో ఆమోదితమైన వాటినిక అనుగుణంగా ఈ యొక్క ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్ తయారు చేయబడింది. ఈ యొక్క ఆర్థిక ఫలితాలు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 మరియు సంబంధిత రూల్స్ మరియు సర్క్యులర్స్‌కు అనుగుణంగా జారీ చేయబడినవి. సి) కంపెనీ యొక్క చట్టబద్దమైన ఆడిటర్లచే 31, డిసెంబర్, 2022తోముగిసిన త్రైమాసికానికి మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి సంబంధించి పరిమిత సమీక్షను పూర్తిచేశారు మరియు మార్పుచేయని రిపోర్టును రివ్యూ రిపోర్టు ద్వారా తెలియజేశారు. డి) కంపెనీ వారు సింగిల్ సెగ్మెంట్ ద్వారా ఆపరేట్ చేస్తున్నది.దీనికి అనుగుణంగా, ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ (ఐఎన్‌డి ఏఎస్) 108 ప్రకారం ఆపరేటింగ్ సెగ్మెంట్లు కంపెనీకి వర్తింపవు. ఇ) గత సంవత్సరం యొక్క అంకెలు రీక్లాస్‌పై చేయబడినవి మరియు అవసరమైన చోట ప్రస్తుత సంవత్సరానికి రీగ్రూపింగ్ చేయబడినవి. ఎఫ్) పైన పేర్కొన్న కంపెనీ యొక్క ఆడిట్ చేయబడని స్టాండ్అలోన్ ఫైనాన్షియల్ ఫలితాలను రివ్యూ చేయబడింది మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తేది:13, ఫిబ్రవరి,2023న నిర్వహించిన సమావేశంలో ప్రతిపాదించబడినవి మరియు ఆమోదించబడినవి.

For Pharmaids Pharmaceuticals Limited
సం/- వేణు మాధవ కాపర్తి
డైరెక్టర్
(DIN:00021699)

తేది: 13-02-2023
ప్రదేశం:బెంగళూర్

VASUNDHARA RASAYANS LIMITED
CIN No. L24110TG1987PLC007242
Registered & Corporate Office : Shed No. 42, Phase-II IDA, Mallapur, Hyderabad - 500 076

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (UnAudited)	ముగిసిన త్రైమాసికం 30.09.2022 (UnAudited)	ముగిసిన త్రైమాసికం 31.12.2021 (UnAudited)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	849.06	1154.99	648.90
2	పన్నుకు ముందు నికర లాభం(+)/నష్టం(-)	233.10	383.91	57.39
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (+)/నష్టం(-)	172.50	284.10	42.47
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/ (నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత)	0.00	0.00	0.00
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	317.82	317.82	317.82
6	వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్) (వార్షికం కానిది)			
	ఎ) బేసిక్ (*)	5.43	8.94	1.34
	బి) డైల్యూటెడ్(*)	5.43	8.94	1.34

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసికం/ మూడు నెలల ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం/ మూడు నెలలు మరియు సంవత్సరానికి ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్స్: (www.bseindia.com)పై మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.vrlindia.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
FOR VASUNDHARA RASAYANS LIMITED
సం/-
సునిల్ కుమార్ జైన్
డైరెక్టర్
DIN:00117331

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2023

యూకో బ్యాంక్
(భారత ప్రభుత్వ సంస్థ)
గచ్చిబౌలి బ్రాంచ్(2110) 2-52/88,సాయి తేజ ఎన్‌క్లేవ్, ఇందిరా నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్-500 032.

డిమాండ్ నోటీసు

ఏదైతే, మీ విజ్ఞప్తి మేరకు, (దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/హామీదారులు) బ్యాంకు పేరున వివిధ ఆస్తులను హామీగా చూపి ఆర్థిక సహాయం రూపేనా సమయానుసారం **యూకో బ్యాంక్, గచ్చిబౌలి బ్రాంచ్** ద్వారా వివిధ రుణ సదుపాయాల మంజూరి పొందియున్నారు. బ్యాంకు పేరున హామీగా చూపి మీచే తాకట్టుపెట్టబడిన ఆస్తు(ల) వివరాలు క్రింద ఇవ్వబడినవి. బ్యాంకునకు బాకీయున్న మొత్తమును తిరిగిచెల్లించుటలో మీరు విఫలం చెందిన కారణంగా, **రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాచే** జారీచేయబడిన మార్గదర్శకాల ప్రకారం దిగువ పేర్కొన్న క్రెడిట్ ఫెసిలిటీస్ నాన్-పర్ఫార్మింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి. ఆ విధంగా బ్యాంకునకు బాకీయున్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **రిజిష్టర్డు పోస్టు** ద్వారా మీకు **డిమాండ్ నోటీసులు** పంపబడినవి కాని అవి మీకు డెలివరీ కాకుండానే వెనుదిరిగినవి **కావున పత్రికా ప్రకటన ద్వారా ఈ నోటీసు జారీచేయబడుతుంది.**

రుణగ్రహీత/ల పేరు: 1) శ్రీ మొహమ్మద్ ఓబైదుల్లా షరీఫ్, తండ్రి: హాఫీజ్ మొహమ్మద్ మహబూబ్ షరీఫ్, ఇంటి నెం.19-2-27/ఏ/133/ఇ, ఫూల్ బాగ్, ఇక్బాల్ కాలనీ, బహదుర్‌పురా, చార్మినార్-హైదరాబాద్, తెలంగాణ-500 052. **2) శ్రీ హాఫీజ్ మొహమ్మద్ మహబూబ్ షరీఫ్,** తండ్రి: షరీఫ్ మొహమ్మద్,ఇంటి నెం.19-2-27/ఏ/133/ఇ, ఫూల్ బాగ్, ఇక్బాల్ కాలనీ, బహదుర్‌పురా, చార్మినార్-హైదరాబాద్, తెలంగాణ-500 052. **డిమాండ్ నోటీసు తేది:** 08-02-2023. **బకాయి ఉన్న మొత్తం:** రూ.38,79,575.17/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఐదు మరియు పదిహేడు పైసలు మాత్రమే) తేది:29-12-2022 నాటికి (31-08-2022 నాటికి వడ్డీతో పాటుగా) **ఎన్‌పిఏ తేది:** 29-12-2022

స్థిరాస్తుల యొక్క వివరాలు : పార్ట్-1: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.1044/99, తేది:11-11-1999, శ్రీ మొహమ్మద్ ఓబైదుల్లా షరీఫ్, తండ్రి: హాఫీజ్ మొహమ్మద్ షరీఫ్ పేరిట ఉన్నది.
పార్ట్-2: ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి మున్సిపల్ నెం.19.2.27/ఏ/133/ఇ, విస్తీర్ణం 114.11చ.గ. లేదా 95.41చ.మీ. ఇక్బాల్ కాలనీ, ఫూల్ బాగ్, హైదరాబాద్. దీని యొక్క హద్దులు: ఉత్తరం: పొరుగువారి ఆస్తి, తూర్పు: రోడ్డు 20'వెడల్పు, దక్షిణం: పొరుగువారి నివాసం, పడమర: నాలా.

పైన పేర్కొన్న వ్యక్తులైన మీరు ఒకవేళ పైన పేర్కొన్న బాకీ మొత్తాలను తదుపరి వడ్డీ & ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులతో సహా తిరిగిచెల్లించుటలో విఫలం చెందినట్లైతే పైన చూపినట్లు ఈ ప్రకటన తేది నుండి 60 రోజుల్లోగా SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసులోని నియమాలనుసరించి SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (4) క్రింద మరియు సదరు చట్టం యొక్క ఇతర వర్తించు నియమాలనుసరించి అన్ని లేదా ఏదేని అధికారాలతో చర్యలు తీసుకొనుట జరుగుతుంది. చట్టం యొక్క ఏదేని ఇతర నియమాల క్రింద అవసరమైనట్లు, అట్టి ఇతర చర్యలు లేదా న్యాయ ప్రక్రియలు ప్రారంభించుటకు బ్యాంకునకుగల అధికారాలను నమీక్షించకుండానే ఈ ప్రకటన జారీచేయబడింది.

తేది:15-02-2023, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

బహిరంగ ప్రకటన

ICICI Home Finance
రిజిస్టర్డ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్), ముంబయి-400 051.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంథేరి కుర్లా రోడ్డు, అంథేరి ఈస్ట్, ముంబయి-400 059.
బ్రాంచ్ చిరునామా: గ్రౌండ్ ఫ్లోర్, ఉషా కిరణ్ కాంప్లెక్స్, ఎస్‌డి రోడ్డు, సికింద్రాబాద్-500 003.
బ్రాంచ్ చిరునామా: పార్ట్2 రెండో అంతస్తు, ఎంబజి, ధర్మ రెడ్డి కాలనీ, జెఎన్‌టీయూ ఎదురుగా, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500072.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ("ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి") నుంచి పొందిన రుణాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమైన కారణంగా వారి యొక్క రుణాలను నాన్ పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ)గా వర్గీకరించడం జరిగింది. సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు నోటీసులు పంపడం జరిగింది. అయితే, అవి బట్వాడా కాకుండా తిరుగు రశీదు లేకుండా వచ్చిన కారణంగా బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయనైనది.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారుడు పేరు/ (లోన్ అకౌంట్ నెంబర్) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్ యొక్క ఆస్తి చిరునామా/ ఎన్‌ఫోర్స్ చేయాల్సిన ఆస్తి	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేదీ నాటికి బకాయి ఉన్న మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	సామ ప్రదీప్ కుమార్ (రుణగ్రహీత), శాంతి ఎస్ మారి (సహ-రుణగ్రహీత), ఇంటినెం.5 10 15 2 57, మంజీర కాలనీ, ఓల్డ్ అల్వాల్, హైదరాబాద్, హైదరాబాద్-500 010/ LHHYD00001278828	ఆస్తికి సంబంధించి ఇంటి నెం.4-130/16, ప్లాట్ నెం.29, దొమ్మర పోచంపల్లి గ్రామం, దుండిగల్ గండిమైసమ్మ మండలం, సర్వే నెం.120/3, హైదరాబాద్-500 004. హద్దులు: ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి స్థలం, తూర్పు: ప్లాట్ నెం.28, పడమర: ప్లాట్ నెం.30.	10-01-2023 Rs. 16,53,891/-	08-01-2023
2.	నాగేశ్వర్ రెడ్డి కొత్తకాపు (రుణగ్రహీత), శిరీష ఐలంపల్లి (సహ-రుణగ్రహీత), ఇంటి నెం.2-38, పులుసుమామిడి గ్రామం, వికారాబాద్ మండలం, ఎన్ఆర్ పంచాయతీ కార్యాలయం, హైదరాబాద్-501101. LHSNG00001292128	ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్ నెం.138బి, ఉత్తర భాగం, శాంతి నగర్ కాలనీ, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్-502 307. హద్దులు: ఉత్తరం: సర్వే నెం.19లోని పొరుగువారి యొక్క స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.138/ఏ, తూర్పు: ప్లాట్ నెం.139 మరియు 140, పడమర: 50'వెడల్పు రోడ్డు.	25-01-2023 Rs. 7,87,143/-	09-03-2022

సబ్‌స్టిట్యూటెడ్ విధానాల ద్వారా నోటీసులు పంపేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత/లు)/ మరియు/లేదా వారి యొక్క హామీదారులకు (వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా కోరడమేమనగా నోటీసు ప్రకటన తేదీ నుంచి బకాయి ఉన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలి, ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేయనైనది.

తేది: 15,ఫిబ్రవరి, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పొరేట్ కార్యాలయం: మొదటి అంతస్తు, 'డేర్ హౌస్', నెం.2, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్డు, చెన్నై-600 001.

ఇ-వేలం ద్వారా స్థిరాస్తికి సంబంధించి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002తో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కు అనుగుణంగా ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన జారీ చేయబడింది.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి సాధారణంగా మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)/హామీదారుడు(లు)కు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ దిగువ పేర్కొన్న తనఖాపెట్టబడిన/చార్జ్‌చేయబడిన స్థిరాస్తులను **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** (సిఐఎన్: ఎల్65993టిఎన్1978పిఎల్‌సి007576) యొక్క అధీకృత అధికారి **లాంఛనప్రాయంగా** తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. దీన్ని **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**గా ఇప్పటి నుంచి రిఫర్ చేసుకోవాలి. సదరు సెక్యూర్డ్ ఆస్తులను **"ఎక్కడ ఎలా ఉందో అలాగే" "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ఏదైతో ఎలా ఉందో అలాగే"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **21-03-2023, మధ్యాహ్నం గం.2-00 నుంచి గం.4-00 వరకు** (ప్రతి టెండర్ డాక్యుమెంట్‌లో 5 నిమిషాల నిడివితో పాటుగా దానంతట అదే పొడిగింపు ప్రాతిపదికన) బకాయి ఉన్న మొత్తాన్ని అనగా అసలు మరియు ఏరియర్స్‌తో పాటుగా కలుపుకొని **13-02-2022** నాటికి లెక్కించబడిన వడ్డీతో పాటుగా మరియు లోన్ అగ్రిమెంట్ ప్రకారం వర్తింపదగిన భవిష్య వడ్డీతో పాటుగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉన్న మొత్తం అప్పును రాబట్టుకునేందుకు విక్రయించబడును.

క్ర. సం.	[A] అకౌంట్ నెం. మరియు రుణగ్రహీత/(లు), తనఖాపెట్టినవారు, హామీదారుడు/లు యొక్క పేరు	[B] రాబట్టాల్సిన బకాయి ఉన్న సెక్యూర్డ్ డెట్స్	[C] ఆస్తి వివరణ	[D] స్వాధీనతా రకం	[E]&[F] రిజర్వు ధర (రూ.ల్లో) ధరావత్తు (ఇఎండి) (రూ.ల్లో)	[G] వేలం తేదీ మరియు సమయం
1.	Loan Account No. HL02HBD000003018 1.భాస్కర్ భుక్యా, నివాసం:ఇంటి నెం.ఏ-4 హెచ్‌ఏఎల్ కాలనీ,తిరుమలగిరి, తెలంగాణ-500042. 2.దీన తేజావత్,నివాసం:ఇంటినెం.ఏ-4 హెచ్‌ఏఎల్ కాలనీ,తిరుమలగిరి, తెలంగాణ-500042. 3.భాస్కర్ భుక్య, నివాసం: ఇంటి నెం.1-3-3/1,ఓల్డ్ అల్వాల్,మల్కాజిగిరి,మేడ్చల్, పాత అల్వాల్, తిరుమలగిరి-500010. 4)దీన తేజావత్,నివాసం: ఇంటి నెం.1-3-3/1,ఓల్డ్ అల్వాల్,మల్కాజిగిరి,మేడ్చల్, పాత అల్వాల్, తిరుమలగిరి-500010.	రూ.42,13,210/- (రూపాయలు నలభై రెండు లక్షల పదమూడు వేల రెండు వందల పది మాత్రమే) తేది:13-02-2022 నాటికి బకాయి	ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.201, రెండో అంతస్తు, జి.పి.బి రెసిడెన్సీ భవనం, మున్సిపల్ నెం.1-3-3/1/201, పిటిఐ నెం.1160115518, ప్లాట్ నెంబర్లు 3&2పార్ట్, సర్వేనెంబర్లు 223, 228,229 &231పార్ట్, నిర్మిత విస్తీర్ణం 1321.00చ.అ. అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 50.00చ.గ. లేదా 42.00 చ.మీ. పూర్తి విస్తీర్ణం 529.00చ.గ. లేదా 445.00 చ.మీ. ఓల్డ్ అల్వాల్, అల్వాల్ గ్రామం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్,అల్వాల్ సర్కిల్, అల్వాల్ మండలం,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మరియు దీని యొక్క హద్దులు:తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర:ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.202.	లాంఛన ప్రాయంగా	రూ.52,00,000/- (రూపాయలు యాభై రెండు లక్షలు మాత్రమే) / రూ.5,20,000/- (రూపాయలు ఐదు లక్షల ఇరవై వేలు మాత్రమే)	21-03-2023, మ.గం.2-00 నుంచి సా.గం.4-00 వరకు (టెండర్ డాక్యుమెంట్‌కు సంబంధించి దానంతట అదే పొడిగింపుతో కూడిన)

1. *** ఆస్తి యొక్క తనిఖీ తేది: 18-03-2023
2. ** బిడ్ పెంపు మొత్తం రూ.10,000/- యొక్క గుణిజాల్లో చూపబడింది.
3. * బిడ్/ఇఎండి యొక్క సమర్పణకు చివరి తేది/ పార్టిసిపేషన్ కోసం అభ్యర్థన పత్రం 20-03-2023, సాయంత్రం గం.5-00 వరకు.

విక్రయానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనల కోసం, దయచేసి సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ లింక్ http://www.cholamandalam.com పై మరియు http://sarfaesi.autiontiger.net వద్ద పొందవచ్చును. జిజ్ఞాసిత బిడ్డర్లంతా దయచేసి శ్రీ రవికిరణ్ గారిని 9550507572పై మరియు ఇ-మెయిల్: ravikiranmg@chola.murugappa.com పై సంప్రదించవచ్చును.

తేది: 14-02-2023
ప్రదేశం : చెన్నై

అధీకృత అధికారి,
మెసర్స్ చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

MANJEERA CONSTRUCTIONS LIMITED
Regd.Office: #711, Manjeera Trinity Corporate, JNTU - Hi-Tech City Road, Kukatpally, Hyderabad – 500072
(CIN No:L45200TG1987PLC007228; Phones: 040 66479600 Website:www.manjeera.com)

31, డిసెంబర్, 2022తో ముగిసిన త్రైమాసికం& తొమ్మిది నెలల ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	కన్సాలిడేటెడ్						స్టాండ్అలోన్					
		ముగిసిన త్రైమాసికం 31-12-2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 30-09-2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 31-12-2021 (Unaudited)	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 (Unaudited)	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2021 (Unaudited)	ముగిసిన సంవత్సరం 31-03-2022 (Audited)	ముగిసిన త్రైమాసికం 31-12-2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 30-09-2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 31-12-2021 (Unaudited)	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2022 (Unaudited)	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2021 (Unaudited)	ముగిసిన సంవత్సరం 31-03-2022 (Audited)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	739.92	1,998.51	954.09	4,089.99	2,976.85	5,130.97	1,424.19	2,992.73	3,535.37	6,864.84	7,528.04	10,363.95
2	కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	57.41	28.25	249.48	148.43	18.70	56.65	(1,301.03)	(1,150.83)	(840.49)	(3,484.34)	(3,259.09)	(4,211.82)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	57.41	28.25	249.48	148.43	18.70	56.65	(1,301.03)	(1,150.83)	(840.49)	(3,484.34)	(3,259.09)	(4,211.82)
4	కాలవ్యవధి కొరకు సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	48.40	(23.47)	189.69	54.21	82.34	65.44	(1,347.04)	(1,207.01)	(900.28)	(3,628.27)	(3,195.45)	(4,241.67)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	48.45	(23.42)	192.29	54.37	90.15	65.65	(1,346.57)	(1,206.53)	(895.12)	(3,626.84)	(3,179.99)	(4,239.76)
6	ఈక్విటీ వాటా మూలధనం	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84	1,250.84
7	ఇతర ఈక్విటీ						8,366.35						(6,760.55)
8	వాటా ఒక్కింటికి రాబడి-బేసిక్ & డైల్యూటెడ్ (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	0.39	(0.19)	1.52	0.43	0.66	0.52	(10.77)	(9.65)	(7.20)	(29.01)	(25.55)	(33.91)

గమనిక:
1) ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14,ఫిబ్రవరి, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో పై ఫలితాలను బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడినట్లు 31, డిసెంబర్,2022తో ముగిసిన తొమ్మిది నెలల కాలపరిమితికి కంపెనీ యొక్క స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్లు: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.manjeera.com వద్ద అందుబాటులో ఉంటాయి.
3) 31,డిసెంబర్, 2022తో ముగిసిన తొమ్మిది నెలల కాలపరిమితికి సంబంధించిన ఆర్థిక ఫలితాల ఆడిట్‌ను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు. స్టాండ్అలోన్ కొరకు అన్‌మోడిఫైడ్ రిపోర్టు కన్సాలిడేటెడ్ ఫైనాన్షియల్స్ కొరకు మోడిఫైడ్ రిపోర్టును వారిచే జారీచేయబడినది.

బోర్డు వారి ఆదేశానుసారం
For Manjeera Constructions Ltd
సం/-
జి.యోగానంద్
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2023

GOLDSTONE TECHNOLOGIES LIMITED
My Home Hub, Block No.1, 9th Floor, Hitech City, Madhapur, Hyderabad, Telangana - 500081, Ph. No 040 - 40313285, Fax +91-040-66284900
CIN : L72200TG1994PLC017211 Email Id : corporate@goldstonetech.com

31.12.2022తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలవ్యవధికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(పూర్తి మొత్తం భారతీయ రూపాయలు మిల్లియన్స్‌లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ (మొత్తం భారత రూ.ల్లో మిలియన్స్‌లో)						కన్సాలిడేషన్ (మొత్తం భారత రూ.ల్లో మిల్లియన్స్‌లో)					
		ముగిసిన త్రైమాసికం 31.12.2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 30.09.2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 31.12.2021 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	ముగిసిన సంవత్సరం 31.03.2022 (Audited)	ముగిసిన త్రైమాసికం 31.12.2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 30.09.2022 (Unaudited)	ముగిసిన త్రైమాసికం 31.12.2021 (Unaudited)	31.12.2022 (Unaudited)	31.12.2021 (Unaudited)	ముగిసిన సంవత్సరం 31.03.2022 (Audited)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	208.35	210.08	150.89	546.16	395.53	549.09	274.52	258.00	167.49	665.72	445.88	609.21
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	15.12	20.62	(0.42)	37.33	21.10	13.07	10.37	10.82	(0.20)	22.53	19.75	8.61
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	15.12	20.62	(0.42)	37.33	21.10	13.07	10.37	10.82	(0.20)	22.53	19.75	8.61
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	9.88	15.37	(0.66)	26.59	14.38	9.70	5.13	5.50	(0.44)	11.71	13.03	5.08
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	10.21	15.70	(0.32)	27.58	15.41	11.02	7.35	9.85	0.26	23.76	15.03	10.18
6	ఈక్విటీ వాటా మూలధనం	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82	345.82
7	రిజర్వులు (గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)						202.79						329.29
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) బేసిక్:	0.29	0.44	(0.02)	0.77	0.61	0.37	0.15	0.16	(0.01)	0.34	0.55	0.19
	డైల్యూటెడ్:	0.29	0.44	(0.02)	0.77	0.61	0.37	0.15	0.16	(0.01)	0.34	0.55	0.19

గమనిక:
(ఏ) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు మరియు లిస్టెడ్ ఎంటిటీపై అందుబాటులో ఉంటాయి. (ఫైలింగ్ యొక్క యూఆర్ఎల్: www.goldstonetech.com, www.bseindia.com, www.nseindia.com)

సం/-
పవన్ చావలి
పూర్తికాలిక డైరెక్టర్
DIN. 08432078

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.ఫిబ్రవరి,2023

OXYGENTA PHARMACEUTICAL LIMITED
(Formerly known as S.S. Organics Ltd.)
Regd. Office: Survey No.252/1, Aroor Village, Sadasivapet Mandal, Sangareddy Dist. Telangana State - 502291.
Phone No. 040-23355938. CIN: L24110TG1990PLC012038
Email IDs: md@oxygentapharma.com, cs@oxygentapharma.com, website: www.oxygentapharma.com

UNAUDITED FINANCIAL RESULTS FOR QUARTER ENDED AND 9 MONTHS ENDED 31.12.2022
[See Regulation 47(1) (b) of the SEBI (LODR) Regulations, 2015]

(Rs. in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ending 31-12-2022 (Unaudited)	Quarter Ending 30-09-2022 (Unaudited)	Quarter Ending 31-12-2021 (Unaudited)	Nine Months Ended 31-12-2022 (Unaudited)	Nine Months Ended 31-12-2021 (Unaudited)	Year Ended 31.03.2022 (Audited)
1	Total Income from Operations	786.88	605.65	1,593.10	2,281.85	5,345.05	6,052.94
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(290.74)	(199.88)	21.80	(660.02)	94.18	(103.58)
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/ or Extraordinary items)	(325.04)	(233.58)	21.80	(728.02)	30.39	(48.95)
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	(325.04)	(233.58)	21.80	(728.02)	30.39	(61.06)
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(325.04)	(233.58)	21.80	(728.02)	30.39	(61.06)
6	Equity Share Capital	1,420.13	1,420.13	1,420.13	1,420.13	1,420.13	1,420.13
7	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations)						
	1. Basic:	(2.29)	(1.64)	0.15	(5.13)	0.21	(0.48)
	2. Diluted:	(2.29)	(1.64)	0.15	(5.13)	0.21	(0.48)

Notes:
1. The Unaudited Financial Results of the Company have been prepared in accordance with Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of Companies Act, 2013 ('The Act') read with the relevant rules thereunder and in terms of regulation 33 of the SEBI (listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
2. The above financial results have been reviewed by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meeting held on 14-02-2023.
3. The Company operates in a single segment and the results pertain to a single segment.
4. Figures of the previous period have been regrouped and reclassified to confirm to the classification of the current period, wherever necessary.
5. No adjustment is made for Deferred Tax as per Ind AS 12 -Income Taxes, as the same will be provided at the year end.
6. The Statutory auditors of the Company have carried out a limited review of the above unaudited standalone financial results for the quarter ended 31 December 2022 and have issued an unmodified Review Report . The Review Report of the statutory auditors is being filed with the BSE Ltd ('BSE').

For OXYGENTA PHARMACEUTICAL LIMITED
(Formerly known as S.S. Organics Ltd.)
Sd/-
Sai Sudhakar Vankineni
Managing Director (DIN: 00733001)

Place : Hyderabad
Date : 14-02-2023

ప్రధానిని చూసే..సమాధానం చెప్పకుండా

మాట్లాడే కళ నేర్చుకున్నా : సీఎం స్టాలిన్



చెన్నై : పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రధాని మోడీ తీరుపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోడీని ఎన్నో ప్రశ్నలు అడిగారనీ, అయితే ఒక్కదానికి కూడా ఆయన సమాధానం చెప్పలేదన్నారు. ఏ ఒక్క ప్రశ్నకు సమాధానం చెప్పకుండా గంటల తరబడి ఎలా మాట్లాడాలో మోడీ నుంచి నేర్చుకున్నానని వ్యంగ్యంగా చెప్పారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రతిపక్షాలను ఏకం చేసిందని ప్రధాని మోడీ పార్లమెంటులో చెప్పారని, ప్రతిపక్షాలు ప్రతీకార భావంతో రాజకీయాలు చేస్తున్నాయని ప్రధాని పార్లమెంటులో అంగీకరించడం ఇదే తొలిసారని స్టాలిన్ పేర్కొన్నారు. ఇది మన ప్రజాస్వామ్యానికి ఏమాత్రం మంచిది కాదని సూచించారు. మంగళవారం నిర్వహించిన 'ఉంగాళిల్ ఒరువన్' కార్యక్రమంలో భాగంగా వరుస ప్రశ్నలకు స్టాలిన్ తడుముకోకుండా సమాధానాలిచ్చారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో ప్రధానిపై, బీజేపీపై కాంగ్రెస్ సహా విపక్షాలు ఎన్నో ఆరోపణలు చేసినా ప్రధాని కానీ, మంత్రులు కానీ ఎలాంటి సమాధానమియ్యలేదని స్టాలిన్ గుర్తుచేశారు. చర్చను ముగిస్తూ ప్రధాని మోడీ చేసిన ప్రసంగంలో పెద్ద అంశాలు ఉన్నప్పటికీ.. బీబీసీ డాక్యుమెంటరీ గురించి కానీ, అదానీతో ఉన్న సంబంధాల గురించి కానీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని దుయ్యబట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతో అదానీ గ్రూపునకు సంబంధాలున్నాయని చేసిన ఆరోపణలు చాలా తీవ్రమైనవని స్టాలిన్ చెప్పారు. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి స్వయంగా ఈ కేసును విచారిస్తున్నారంటే ఎంత ముఖ్యమైనదో అర్థం చేసుకోవచ్చునన్నారు. అందుకే అదానీ అంశాన్ని పార్లమెంట్‌లో చర్చించాల్సిన అవసరం ఉన్నదని స్టాలిన్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ఈ కేసు విచారణకు వెంటనే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీ వేసి వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేలు చేసిన ప్రసంగంలోని కొన్ని భాగాలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడం వలన అవి ప్రజల మనసుల్లోంచి తొలగిపోతాయని భావించరాదని స్టాలిన్ చెప్పారు. పార్లమెంట్‌లో ప్రధాని మోడీని రాహుల్ అడిగిన ప్రశ్నలన్నీ చట్టబద్ధమైనవే అని అన్నారు. ఈ ఆరోపణలపై ప్రధాని మౌనంగా ఉండటం తనకు విస్మయం కలిగిస్తున్నదని స్టాలిన్ పేర్కొన్నారు.

అది ప్రభుత్వ భూమే : హైకోర్టు

నవతెలంగాణ–హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా బాలానగర్ మండలం ఫతేనగర్ సర్వే నెంబర్ 78, 79లోని సుమారు 11.5 ఎకరాల భూమి ప్రభుత్వానివేనని హైకోర్టు తీర్పు చెప్పింది. ఆ భూమి ఏపీ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందినదని గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రద్దు చేసింది.

ఈ మేరకు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డిలతో కూడిన డివిజన్ బెంచ్ మంగళవారం తీర్పు చెప్పింది.

ఆ కార్పొరేషన్ నుంచి భూమిని స్వాధీనం చేసుకోవడం చెల్లదన్న సింగిల్ జడ్జి తీర్పు చెల్లదని తేల్చింది. యూఎల్సీ రద్దయ్యే నాటికి ప్రభుత్వం భూమిని స్వాధీనం చేసుకుందనీ, పాత తేదీలతో యూఎల్సీ యాక్ట్ కింద నోటీసు ఇచ్చారని సింగిల్ జడ్జి తీర్పులో పేర్కొనడానికి ఆధారాల్లేవని స్పష్టం చేసింది.

శిశుమందిర్‌కు లక్ష రూపాయలు చెల్లించండి

భూమి విషయంలో స్టేటస్‌కో ఆర్డర్ ఉండగా ఆ భూమిని వేరే వారికి విక్రయించిన ఇద్దరికి హైకోర్టు వినూత్న శిక్ష విధించింది. లక్ష రూపాయలను భద్రాచలంలోని సరస్వతి శిశుమందిర్‌కు చెల్లించాలని సుశ్మిత, ఆమె కుమార్తెలను ఆదేశిస్తూ తీర్పు చెప్పింది. రూ. రెండు వేలను జరిమానా కూడా విధించింది. ఈ ఉత్తర్వులను రెండు వారాల్లోగా అమలు చేయకపోతే 15 రోజులు జైలు శిక్ష ఉంటుందని హెచ్చరించింది. ఈ మేరకు జస్టిస్ నవీన్‌రావు, జస్టిస్ భీమపాక నగేష్‌లతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల తీర్పు వెలువరించింది. స్టేటస్ కో ఆర్డర్ ఉండగానే భూమిని అమ్మేశారంటూ దాఖలైన కోర్టు ధిక్కర కేసులో వారిద్దరూ హైకోర్టుకు క్షమాపణలు చెప్పారు. లక్ష రూపాయల్ని చెల్లిస్తామని వారు ముందుకు వచ్చారు. దీంతో హైకోర్టు పైవిధంగా తీర్పు చెప్పింది.

పోరాడి సాధించుకోవాలి



(మొదటిపేజీ తరువాయి)

అవసరాలు తీర్చుకోవడానికి రూ.20వేలకుపైగా అవుతుందని, అందువల్ల అంగన్‌వాడీలకు కనీస వేతనమివ్వడంతోపాటు వారిని పర్మినెంట్ చేయడం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, రిటైర్డ్ బెనిఫిట్స్ ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్ రక్షణ, అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహించారు. ధర్నాకు అన్ని జిల్లాల నుంచి వేలాది మంది అంగన్‌వాడీ టీచర్లు, మినీటీచర్లు, హెల్పర్స్ తరలిరావడంతో ఇందిరాపార్కు ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. మహాధర్నాకు అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.పద్మ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ రూ.3 లక్షల కోట్లు, కేంద్రం బడ్జెట్ రూ.45 లక్షల కోట్లు.. మరి ఇంత పెద్ద బడ్జెట్లలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించడానికి ఇబ్బందేముందని ప్రశ్నించారు. పోట్లాడి ఈ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శవంతంగా తీసుకునేలా తమ సర్కారు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నదని ముఖ్యమంత్రి చెబుతున్నారని.. అలా అయితే.. ఇక్కడి అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్స్ సమస్యలు పరిష్కరిస్తే.. దేశవ్యాప్తంగా వారు మీకు జై కొడుతారనే విషయాన్ని మరవొద్దన్నారు. అంగన్‌వాడీలవి గొంతెమ్మ కోర్కెలు కాదని.. రేపే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని.. ఒకవేళ ఈ మధ్య కలిస్తే ఆయనకు స్వయంగా వివరిస్తామని హామీ ఇచ్చారు.తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి మాట్లాడుతూ.. ఈ ధర్నాకు అధికారులు, పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించి.. అరెస్టులు చేసినా వేలాది మంది టీచర్లు, వర్కర్స్ తరలివచ్చి విజయవంతం చేశారన్నారు. అసెంబ్లీలో మంత్రి హరీశ్‌రావు అంగన్‌వాడీల విషయంలో అన్నీ అబద్ధాలు చెప్పారన్నారు. అంగన్‌వాడీలపై పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఎస్‌హెచ్‌టీఎస్ ట్రాక్‌ను రద్దు చేయాలన్నారు. లేబర్ పదం చులకనగా ఉందని అంగన్‌వాడీ టీచర్స్‌గా సీఎం పేరు మార్చినా వారి జీవితాలు మారలేదన్నారు. ప్రభుత్వ టీచర్ల మాదిరిగా వేతనాలు కల్పించాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాలకు తాళాలు వేసి రోడ్లపైకి రావాలన్నారు. మార్చి 1న ర్యాలీలు, 2న కలెక్టరేట్ల వద్ద వంటావార్పు, నిద్ర, 3వ తేదీన కలెక్టరేట్ల దిగ్బంధం చేయాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర బడ్జెట్‌లో మరో వెయ్యి కోట్లు అదనంగా కేటాయిస్తే అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్‌కు కనీస వేతనం అమలు చేయొచ్చని తెలిపారు. పర్మినెంట్‌తో పాటు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్ అమలు చేయొచ్చని.. ఇది మీ చేతిలోనే ఉందని ప్రభుత్వానికి గుర్తుచేశారు. అవసరమైతే కేంద్రంపై పోరాటానికి అన్ని వామపక్షాల మద్దతు తీసుకుని ముందుకెళ్దామన్నారు. కేరళ సర్కారు కనీస వేతనం రూ.26వేలు అమలు చేస్తున్నదని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లకు, హెల్పర్లకు కనీస వేతనాలతోపాటు 100 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తు ఉద్యమాలకు సీఐటీయూ సంఘీభావం, సహకారం అందిస్తుందన్నారు. ఈ ధర్నాలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్, కోశాధికారి కె.సునీత, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ జి.కవిత, జి.పద్మ, ఈ.వెంకటమ్మ, స్వర్ణ, డి.సునీత, కోటేశ్వరి, స్వప్న, శారద, మేలమ్మ, నర్సమ్మ, త్రివేణి పాల్గొన్నారు.

వెస్టెండ్ హౌసింగ్ ఫైనాన్స్ చైర్మెన్‌గా జగదీశ్ కపూర్



ముంబయి : గృహ రుణాలు జారీ చేసే వెస్టెండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ చైర్మెన్‌గా జగదీశ్ కపూర్ నియమితు లయ్యారు. ముంబయిలో జరిగిన ఆ కంపెనీ బోర్డు భేటీలో ఈ నిర్ణయం తీసు కున్నారు.

జగదీశ్ కపూర్ ఆర్బీఐ డిప్యూటీ గవర్నర్ గా సేవలు అందించారు. హెచ్‌డీ ఎఫ్‌సీ బ్యాంక్‌కు, బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీకి చైర్మెన్‌గా పని చేసిన అనుభవం ఉంది. పలు ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంక్‌ల బోర్డుల్లోనూ సేవలు అందించారు.

హాయర్ నుంచి కొత్త ఏసీలు

న్యూఢిల్లీ: గృహోపకరణాలు, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ హాయర్ కొత్తగా కినౌచి 5స్టార్ హెవీ డ్యూటీ ప్రో ఎయిర్ కండీషనర్ సిరీస్‌ను ఆవిష్కరించినట్టు ప్రకటించింది. ఈ సిరీస్ ఏసీలు సూపర్ కూలింగ్ ఫీచర్‌తో శక్తిమంతమైన పనితీరును అందిస్తాయని పేర్కొంది. ఇవి 65 శాతం శక్తిని పొదుపు చేస్తాయని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అమ్మకాల్లో రెండంకెల వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. హాయర్ రూ.14990 విలువైన 5 సంవత్సరాల వారంటీ, రూ.4000 వరకు క్యాష్‌బ్యాక్ ఆఫర్‌లు, రూ.1500 విలువైన ఉచిత ఇన్‌స్టాలేషన్, జీవితకాల కంప్రెసర్ వారంటీ ఉందని పేర్కొంది. హాయర్ కినౌచి హెవీ డ్యూటీ ప్రో 5 స్టార్ ఎయిర్ కండీషనర్ ప్రారంభ ధరను రూ.47,990గా నిర్ణయించినట్టు వెల్లడించింది

ఇన్సూరెన్స్ దేఖోకు రూ.1240 కోట్ల నిధులు

హైదరాబాద్ : దేశీయ బీమా టెక్ కంపెనీ 'ఇన్సూరెన్స్ దేఖో' తొలిసారి భారీ నిధులను సమీకరించింది. ఈ సంస్థ సిరీస్ ఎ ఫండింగ్‌లో 150 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.1,240 కోట్ల) నిధులను సేకరించినట్లు ప్రకటించింది. ఈక్విటీ రౌండ్‌లో ముందంజలో ఉన్న గోల్డ్ మన్ శాక్స్ అసెట్ మేనేజ్‌మెంట్, టీవీఎస్ క్యాపిటల్ ఫండ్స్, ఇన్వెస్ట్ కార్ప్, అవతార్ వెంచర్స్, లీప్ ఫ్రాగ్ ఇన్వెస్ట్ మెంట్స్ తదితర సంస్థలు నిధులు అందించిన వాటిలో ఉన్నాయి. 2016లో అంకిత్ అగర్వాల్, ఈష్ బబ్బర్ కలిసి ఇన్సూరెన్స్ దేఖోను ఏర్పాటు చేశారు. ప్రారంభించినప్పటి నుంచి ఈ కంపెనీ గణనీయమైన ప్రీమియం వృద్ధిని నమోదు చేస్తుంది. 2023 మార్చి నాటికి వార్షిక ప్రీమియం రూ.3,500 కోట్లు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇన్సూరెన్స్ దేఖో సీఈఓ కోఫౌండర్ అంకిత్ అగర్వాల్ పేర్కొన్నారు.

న్యూజిలాండ్‌లో పోటెత్తిన వరదలు

- ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రభుత్వం



వెల్లింగ్టన్ : న్యూజిలాండ్‌లో ఉష్ణమండల తుఫాను వల్ల రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ తుఫానుతో వరదలు పోటెత్తడంతో న్యూజిలాండ్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మంగళవారం అత్యవసర పరిస్థితిని విధించింది. 'న్యూజిలాండ్‌లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడుతున్నది. ఈ కారణంగా పదివేల ఇళ్లలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో దేశవ్యాప్తంగా ఎమర్జెనీ విధించాము' అని అత్యవసర నిర్వహణా మంత్రి కీరన్ మెక్ అనుల్టీ తెలిపారు. అయితే ఈ అనుకోని తుఫాను వల్ల ఉత్తర ద్వీపంపై బాగా ప్రభావం చూపుతుందని, ఇది న్యూజిలాండ్‌వాసులకు అతిపెద్ద విపత్తు అని మంత్రి కీరన్ మెక్ అనుల్టీ పేర్కొన్నారు. తుఫాను ఎమర్జెనీ సేవలకు కూడా ఆటంకంగా నిలుస్తుందని ఆయన అన్నారు. న్యూజిలాండ్ అతిపెద్ద నగరమైన ఆక్లాండ్‌కు సమీపంలో ఉన్న కొన్ని ప్రాంతాలలో ఇళ్లలోకి భారీగా వరద నీరు చేరింది. కొండచరియలు విరిగిపడ్డాయి. అలాగే న్యూజిలాండ్‌లో ఓ ఇల్లు కూలిపోయిన ప్రాంతానికి వెళ్లిన ఎమర్జెన్సీ సర్వీసెస్, అగ్నిమాపక సిబ్బందిలో ఒకరు తప్పిపోయారని, మరొకరి పరిస్థితి విషమంగా ఉందని మంత్రి కీరన్ మెక్ తెలిపారు. 'ఈ తుఫాను వల్ల ఉత్తర ద్వీపకల్పంలో అత్యవసర సేవలందించడానికి కూడా ఇబ్బంది ఉంది. అక్కడ అత్యవసర సేవలను కూడా అందించలేక పోతున్నామని' ఫైర్ సర్వీసెస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కెర్రీ గ్రిగోరీ అన్నారు. వాతావరణ పరిస్థితుల వల్ల సోమవారం ఎయిర్‌సర్వీసెస్ విమానాలను నిలిపివేసింది.

మంగళవారం వాతావ రణం అనుకూలంగా ఉంటే.. కొన్ని విమాన సర్వీసులు తిరిగి ప్రారం భమయ్యే అవకాశమున్నట్లు ఎయిర్ న్యూజిలాండ్ వెల్లడించింది. కాగా, న్యూజిలాండ్‌లో అత్యవసర పరిస్థితిని విధించడం ఇది మూడోసారి. 2019లో క్రిస్ట్‌చర్చ్‌పై ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు, 2020లో కోవిడ్ కారణంగా న్యూజిలాండ్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించింది. తాజాగా తుఫాను వల్ల ఇప్పుడు అత్యవసర పరిస్థితిని విధించింది.

హామీ ఇచ్చిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరేషన్ ఎప్పుడు..?

ముందు వరుసలో ఉండే కార్మికులకు భద్రత లేదు

- పేదలు ఆక్రమించుకున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలి : గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) పాదయాత్రలో సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్





నవతెలంగాణ-దేవరుప్పుల/జనగామ డెస్క్

రెండు పర్యాయాల ఎన్నికల మేనిఫెస్టోల్లో ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేస్తానని టీఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చి విస్మరించిందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. మూడవరోజు పాదయాత్ర సింగరాజుపల్లి గ్రామం నుంచి వనపర్తి, వడ్డిచర్ల, నవాబుపేట, పటేల్ గూడెం గ్రామాల మీదుగా నెల్లుట్లకు చేరుకుంది. ఈసందర్భంగా పటేల్ గూడెం వద్ద గుడిసె వాసులకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సింగరాజుపల్లి గ్రామంలో మరణించిన సీఐటీయూ నాయకులు తాటిశెట్టి శంకరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగరాజుపల్లి గ్రామం చౌరస్తాలోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో సీఐటీయూ జనగామ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు అధ్యక్షతన జరిగిన సభల్లో పాలడుగు భాస్కర్ మాట్లాడారు. 300 కిలోమీటర్లు ఐదు జిల్లాల మీదుగా కొనసాగుతున్న ఈ పాదయాత్ర మధ్యలోనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చర్చలకు పిలవాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఒక్కో కార్మికునికి రూ.15,600 వేతనం ఇవ్వాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు రూ.19,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్‌లో జీపీ కార్మికుల కోసం నిధులు సవరణ చేసి వెంటనే అమలు చేయాలని కోరారు. కార్మికులు హక్కులను రక్షించుకోవాలంటే.. కార్మిక సంఘాలు ఐక్యమై పోరాటాలకు సిద్ధం కావాలని సూచించారు.

నెల్లుట్ల, పటేల్ గూడెం గ్రామాల మధ్య నిరుపేదలు ఆక్రమించుకున్న భూములకు ఇండ్లకు పట్టాలివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణాలు మధ్యలో ఆగిపోవడం, పూర్తయిన వాటిని లబ్దిదారులకు ఇవ్వకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలపై కార్మికులు నుంచి వినతులు స్వీకరించారు. తమ సమస్యల కోసం పాదయాత్ర చేస్తున్న నాయకులకు మంగళహారతులతో బ్రహ్మరథం పడుతున్నారు. పాదయాత్రలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు గ్యార పాండు, చాగంటి వెంకటయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు తునికి మహేష్, వినోద్ కుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న, మండల అధ్యక్షులు రామచందర్, కార్యదర్శి గనగాని ఉప్పలయ్య, గ్రామ సిబ్బంది సోమరాజు, నాగేష్, రాజు, సైదమ్మ కళమ్మ పరమేష్, సాయిలు, సోమన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

- హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పి.మాణిక్‌రెడ్డి తరపున టీఎస్ యూటీఎఫ్ ప్రచారం



నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాష్ట్రంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై రాజీలేని పోరాటం చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీఎస్‌యూటీఎఫ్ బలపరిచిన హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పి.మాణిక్ రెడ్డి తరపున రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం, వెటర్నరీ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ జూనియర్ కాలేజీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విశ్వ విద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు బాగుపడాలంటే ఈ ఎన్నికల సమయంలో ఓటును ఆయుధంగా వాడాలన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. పోరాడుతేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, విద్యారంగ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు టీఎస్‌యూటీఎఫ్ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా కౌన్సిలర్లు సీతయ్య, మల్లయ్య, కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

పేదలకు ఉచిత విద్యుత్ అందిస్తాం

- కోమటిరెడ్డి బ్రదర్స్ ఏం మాట్లాడతారో వారికే తెలియదు.. : విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వం ఎన్ని అవాంతరాలు సృష్టించినా ఉచిత విద్యుత్‌ను ఆపే ప్రసక్తే లేదని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. రాయితీ విద్యుత్ చార్జీలను డిస్కంలకు ముందస్తుగా చెల్లించాలనే నూతన కేంద్ర విద్యుత్ విధానంపై స్పందించిన మంత్రి మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. పేద ప్రజలకు అందించే రాయితీ విద్యుత్‌పై కేంద్రం కుట్రలు పన్నడం దుర్మార్గం అన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్ అందించడం కేంద్రానికి కంటగింపుగా మారిందన్నారు. సామాజిక, ఆర్థిక సమతుల్యం లేని దేశంలో సబ్సిడీలు అవసరం ఉందన్నారు. విద్యుత్‌రంగాన్ని ప్రయివేట్‌పరం చేయడం కోసమే కేంద్రం ఎత్తులు వేస్తుందని ఆరోపించారు. అన్నం పెట్టే రైతుకు ఖర్చులు తగ్గించి ఆదాయం పెంచడం కోసమే సబ్సిడీలు అందిస్తున్నామని చెప్పారు. రైతుకు ఇచ్చే ప్రోత్సాహకాన్ని ఉచితమని కేంద్రం భావించడం అవివేకం అన్నారు. ఒకరిద్దరు సంపన్నుల కోసం కోట్లాది మంది ప్రజలను దారిద్ర్యంలోకి నెట్టే కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగడతామన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా ప్రజలను ఏకం చేస్తామని చెప్పారు. కేంద్రం ఫ్యూడల్ ఆలోచనలతో పేదలకు నష్టం వాటిల్లుతుందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు కేంద్రం చేసే దుర్మార్గమైన ఆలోచనకు తాము పూర్తి వ్యతిరేకమన్నారు.

కోమటిరెడ్డి బ్రదర్స్ ఎప్పుడు ఏ పార్టీ గురించి మాట్లాడుతారో వారికే తెలియదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో ఉండి బీజేపీ గెలుస్తుందని, బీజేపీలో ఉండి కాంగ్రెస్ గెలుస్తుందనడం హాస్యాస్పదమన్నారు. వారి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

రైతుబీమా పథకంలో రైతు పేరు నాట్ ఎన్రోల్డ్




ఫైల్

నవతెలంగాణ- యాలాల

అప్పుల బాధతో ఓ యువరైతు పొలంలోనే ఆత్మహత్యకు పాల్పడిన ఘటన వికారాబాద్ జిల్లా యాలాల మండలం బండమీదిపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. కుటుంబీకులు, ఎస్ఐ అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బొల్లే అంజిలయ్య (35), బొల్లే పార్వతమ్మ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. వారికున్న మూడెకరాల వ్యవసాయ పొలంతో పాటు, ఇతరుల ఐదు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాడు. ఈ రబీలో వేరుశనగ, వరిపంటలు వేశాడు. కొంతకాలంగా పంటల సాగుకు దాదాపు రూ.7 లక్షల వరకు అప్పు చేశాడు. ఆశించిన మేరకు పంటల దిగుబడి రాకపోవడంతో చేసిన అప్పులు, వాటికయిన వడ్డీలు పెరిగాయి. దాంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. సోమవారం రాత్రి వేరుశనగ పంట కల్లం దగ్గరే తన భార్యా పిల్లలతో కలిసి పడుకున్న అంజిలయ్య.. అర్ధరాత్రి రెండు గంటలకు భార్య పార్వతమ్మ లేచి చూసేసరికి పక్కన భర్త కనిపించలేదు. భయపడ్డ ఆమె ఫోన్ లైట్ వేసి అటు ఇటు వెతకగా కల్లానికి కొంత దూరంలో ఉన్న వేప చెట్టుకు ఉరేసుకొని వేలాడుతూ కనిపించాడు. భయంతో ఫోన్ ద్వారా గ్రామస్తులకు విషయం తెలపగా, వారు ఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని దింపారు. వెంటనే యాలాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతురాలి భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

రైతుబీమా పథకంలో అంజిలయ్య పేరు నాట్ ఎన్రోల్డ్

రైతు సాధారణ మరణం చెందినా కూడా తెలంగాణ ప్రభుత్వం రైతుబీమా పథకం ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 లక్షలు అందజేస్తోంది. అయితే మృతులు అంజిలయ్య రైతుబీమా పథకంలో పేరు నమోదు చేసుకోలేదు. రైతుబీమాలో అంజిలయ్య పేరు నాట్ ఎన్రోల్డ్ అని చూపిస్తుందని మండల వ్యవసాయ అధికారి యాదగిరి తెలిపారు. దాంతో మృతుని భార్య, పిల్లలు దిక్కులేని వారయ్యారు. తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకున్నారు.

శ్రీచైతన్యపై చర్యలు తీసుకోవాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్ విద్యార్థి రమాదేవి మరణానికి కారణమైన శ్రీచైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎస్ ఆజాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ విద్యార్థిని ఆత్మహత్యకు కారణమైన ఆ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందుకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. అనుమతుల్లేని బ్రాంచీలను రద్దు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఇంటర్ బోర్డు, శ్రీచైతన్య యాజమాన్యం మధ్య ఉన్న సంబంధం బట్టబయలు చేస్తూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నేటినుంచి టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

- సాయంత్రం అల్పాహారం అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పదో తరగతి విద్యార్థులకు బుధవారం నుంచి ఉదయం, సాయంత్రం పూట ప్రత్యేక తరగతులను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మోడల్ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులుంటాయి. కరోనా తర్వాత వందశాతం సిలబస్‌తో పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది నుంచి పదో తరగతిలో ఆరు సబ్జెక్టులకు ఆరు పేపర్లతోనే పరీక్షలను నిర్వహిస్తారు. ఉత్తీర్ణత శాతం పెంచడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగా విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యేంత వరకూ ప్రత్యేక తరగతులను నిర్వహించాలని నిర్ణయించింది. ఏప్రిల్ మూడు నుంచి 13వ తేదీ వరకు పదోతరగతి పరీక్షలను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే బుధవారం నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు 34 పనిదినాలపాటు ఆ విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం (స్నాక్స్) అందించనున్నట్టు ప్రకటించింది. ఈ క్రమంలో అల్పాహారం కోసం ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.15 ఖర్చు చేస్తున్నట్టు వివరించింది. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 4,785 పాఠశాలల్లో 1,89,791 మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతారు. వారికి స్నాక్స్ కోసం రోజుకు రూ.28,46,865 ఖర్చవుతుందనీ, 34 రోజులకు వారికి రూ.9,67,93,410 ఖర్చు చేస్తున్నామని ప్రకటించింది. ఈ నిధులను డీఈవోలకు ఇప్పటికే విడుదల చేసింది. అప్పటికప్పుడు వండి వేడిగా ఉండే పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఒక్కో జిల్లాలో ఒక్కో వంటకాన్ని సాయంత్రం అందించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డీఈవోలు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా అరటిపండుతోపాటు ఏదైనా వేడిగా ఉండే వంటకం అందించాలని నిర్ణయించారు. ఉడికించిన శనగలు, అటుకులు, చుడువ, వేయించిన పల్లీలు, బెల్లం, ఉడికించిన గుడ్డు, రెండు సమోసాలు, బిస్కట్ ప్యాకెట్, పకోడీ, ఉడికించిన పల్లీలు ఇచ్చే అవకాశమున్నది. సోమవారం నుంచి శనివారం వరకు ఒక్కో రోజు ఒక్కో వంటకాన్ని విద్యార్థులకు అందించాలని భావిస్తున్నారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాల దరఖాస్తు గడువు 22

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో ఆరో తరగతితోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు గడువును ఈనెల 22 వరకు ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఉషారాణి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఓసీలు రూ.200, ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఇతర వివరాల కోసం www.tsmodelschools.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఇప్పటి వరకు 43,498 దరఖాస్తులొచ్చాయని వివరించారు.

బీఆర్ఎస్‌తో కాంగ్రెస్‌కు ఎలాంటి పొత్తు ఉండదు

కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావు ఠాక్రే

- సర్వేలను బట్టి మాట్లాడా.. :ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నవతెలంగాణ -శంషాబాద్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి పొత్తు ఉండదని కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఢిల్లీ నుంచి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో మీడియాతో మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు ఉండదన్నారు. తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షులు చేపట్టిన పాదయాత్ర విజయవంతంగా జరుగుతుందన్నారు. ప్రజల నుంచి మంచి మద్దతు లభిస్తుందని తెలిపారు.

సర్వేలను బట్టి మాట్లాడా : ఎంపీ ఃకోమటిరెడ్డి వెంకటరెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అంశం గురించి సర్వేల్లో వచ్చిన రిపోర్టులను గురించి మాత్రమే తాను మాట్లాడానని నల్లగొండ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఎన్నికల సర్వే చేయించారా అనే మీడియా ప్రతినిధి ప్రశ్నకు లేదని సమాధానం ఇచ్చారు. ఈ అంశం గురించి బీజేపీ నాయకులు రాజకీయంగా వాడుకోవడం కోసం ఉద్దేశపూర్వకంగానే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీతోపాటు కాంగ్రెస్‌లోని కొంతమంది చిన్నవాళ్లు సైతం తనను విమర్శించడం ఆందోళన కలిగిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కి బీఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తు ఉండదని రాహుల్ గాంధీ చెప్పిన మాటనే తాను కూడా చెప్తున్నానని తెలిపారు.

జేఎన్టీయూ నిబంధనలను ఉపసంహరించుకోవాలి : టీఎస్‌టీసీఈఏ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మొబిలిటీ ఆఫ్ ఫ్యాకల్టీపై జేఎన్టీయూ హైదరాబాద్ అనుబంధ కాలేజీలకు సర్క్యులర్ జారీ చేసిందని టీఎస్‌టీసీఈఏ అధ్యక్షుడు అయినేని సంతోష్‌కుమార్ తెలిపారు. అధ్యాపకులు పదేపదే మారితే బ్లాక్‌లిస్టులో పెడతామంటూ ప్రకటించిన నిబంధనలను ఉపసంహరించుకోవాలని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ నిబంధన అధ్యాపకులను భయభ్రాంతులకు గురిచేసేలా ఉందని విమర్శించారు. సర్వీసు నిబంధనలు కాలేజీలు రూపొందించి అధ్యాపకులకు ఇవ్వాలని చెప్పడం సరైంది కాదని తెలిపారు. విశ్వవిద్యాలయమే ఆ నిబంధనలు రూపొందించి అన్ని కాలేజీలూ పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల నెలవారీ జీతాల చెల్లింపుపై దృష్టిసారించాలని కోరారు. ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధ్యాపకులు, సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం గ్రీవెన్స్ సెల్‌ను ఏర్పాటు చేయాలనీ, వారికి న్యాయం చేయాలని కోరారు.

17 న కేసీఆర్ జన్మదినం సందర్భంగా సీతారాముల కళ్యాణం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ 69వ జన్మదినం సందర్భంగా నల్లకుంట పురాతన రామాలయ మందిరంలో ఈ నెల 17న ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించనున్నట్టు కేసీఆర్ చిన్ననాటి గురువు తెలుగు పండిట్ వలేటి మృత్యుంజయ శర్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉత్సవంలో సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులతో పాటు 11 జంటలు పాల్గొననున్నాయి. ఈ కార్యక్రమాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ అల్లిపురం వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

బీఆర్ఎస్ పాలనలో భద్రాద్రి గుర్తింపు కోల్పోయింది



- శ్రీరాముడికి మాట ఇచ్చి మోసం చేసినోడు బాగుపడతాడా..
- తెలంగాణలో బీజేపీ గెలిచేది లేదు..
- వరంగల్ డిక్లరేషన్ అమలు చేస్తాం
- రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం: భద్రాచలంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-భద్రాచలం

శ్రీరాముడు నడయాడిన ప్రాంతం భద్రాచలం అని, గొప్ప చరిత్ర కలిగిన భద్రాచలం.. బీఆర్ఎస్ పాలనలో పూర్తిగా గుర్తింపు కోల్పోయిందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్ర మంగళవారం రాత్రి భద్రాచలం చేరుకుంది. ముందుగా అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. విభజించు.. పాలించు.. అనే విధానంతో దేశంలో బీజేపీ పరిపాలన సాగుతోందన్నారు. ఈ సందర్భంలో దేశ సమగ్రతను కాపాడేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర చేశారని తెలిపారు. రూ.100 కోట్లతో శ్రీరాముని ఆలయాన్ని అభివృద్ధి చేస్తామన్న సీఎం హామీ ఏమయిందని ప్రశ్నించారు. గోదావరి వరద ముంపు బాధితులను ఆదుకుంటామని రూ.10వేలు ఇస్తానన్న సీఎం హామీ అమలుకాలేదని విమర్శించారు. శ్రీరాముడికి కనీసం తలంబ్రాలు ఇచ్చేందుకు కూడా కేసీఆర్ రాలేదని ఆరోపించారు. శ్రీరాముడికి మాట చెప్పి మోసం చేసినోడు బాగుపడతాడా అని కార్యకర్తల సమక్షంలో ప్రశ్నించారు. భద్రాచలాన్ని టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. కేసీఆర్ సీఎం అయ్యాకనే 7 మండలాలు ఆంధ్రాలో కలిపారని, భద్రాచలాన్ని కుట్రపూరితంగా మూడు ముక్కలు చేశారని విమర్శించారు. పినపాక నియోజకవర్గంలో రైతుల కష్టాలు చూసి చలించిపోయానన్నారు. సీతారామ ప్రాజెక్టు కోసం తీసుకున్న భూములకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు ఎప్పుడొస్తుందో, ఎప్పుడుపోతుందో తెలియడం లేదని రైతులు చెబుతున్నారని వాపోయారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. నిత్యవసర ధరల పెరుగుదలతో రోజు కూలీకి నూనె ప్యాకెట్ కూడా వస్తలేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రౌండ్‌లో కాంగ్రెస్ లేదని బీజేపీ నేతలు పిచ్చి కూతలు కూస్తున్నారని, భద్రాచలం వచ్చి చూడండి అని తెలిపారు. బోడి గుండుపై జుట్టు వచ్చేది లేదు.. తెలంగాణలో బీజేపీ గెలిచేది లేదని స్పష్టంచేశారు. ఇండ్లు లేని ప్రతి పేద కుటుంబానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం చేస్తామన్నారు. కౌలు రైతులకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందిస్తామని, వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ పీసీసీ అధ్యక్షులు హనుమంతరావు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య తదితరులు ప్రసంగించారు. పాదయాత్రలో ములుగు ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కొత్తగూడెం కాంగ్రెస్ నాయకులు ఎడవెల్లి కృష్ణ, భద్రాచలం కాంగ్రెస్ నాయకులు బడగం శ్రీనివాస్, నల్లపు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

16న మహిళా చెస్ టోర్నమెంట్

- యువజన క్రీడా హైదరాబాద్ జిల్లా అధికారి సుధాకర్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా యువజన, క్రీడా హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన ఎల్బీస్టేడియంలోని(యోగ హాల్)లో జిల్లా స్థాయి మహిళా చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు జిల్లా అధికారి ఎస్.సుధాకర్ రావు తెలిపారు. కావున ఆసక్తిగల జిల్లాకు చెందిన మహిళలు తమ పేరు, పుట్టిన తేదీ, ఫీడ్ ఐడీ(కలిగి ఉంటే) బుధవారం(15వ తేదీన) సాయంత్రం 5గంటలలోపు తదితర వివరాలతో 9866317310(డీవైఎస్‌సీ), 7337399299 కే ఎస్ ప్రసాద్‌లకు వాట్సాప్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లాకు చెందిన మహిళలు పెద్దఎత్తున పాల్గొని మహిళా చెస్ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని సుధాకర్ రావు కోరారు.

మహేశ్వరంలో ఫిబ్రవరి 15 నుంచి హాత్ సే హాత్ జోడో యాత్ర

నవతెలంగాణ -ఎల్బీనగర్

ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గంలో ఈ నెల 15 నుంచి మొదటి మూడు రోజుల రామకష్ణాపురం డివిజన్ లో ఉంటుందని పార్టీ డివిజన్ అధ్యక్షులు పున్న గణేష్ నేత తెలిపారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 15 ఉదయం 7:30 గంటలకు అల్కాపురి కాలనీ చౌరస్తా నుంచి రామకృష్ణాపురం చౌరస్తా వరకు పాదయాత్ర ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి పాల్గొని పాదయాత్ర విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర యువజన నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావ్, రాష్ట్ర యూత్ నాయకులు ఎన్ఎస్‌యూఐ శివ, డీబీఆర్ యువ సేన అధ్యక్షులు శేఖర్ ముదిరాజ్, పగడాల శ్రీశైలం, కళ్యాణ్, జహంగీర్, మణికంఠ, కృష్ణ, అంజి, నగేష్, బాలు, మల్లేష్, కాళిదాసు, వరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షణీయమైన ముఖద్వారం.. లోన లోటారం

- పెద్ద అంబర్‌పేట మున్సిపల్‌లో భూ గర్భ డ్రయినేజీ, సీసీ రోడ్లు లేక ప్రజల అవస్థలు
- సాయంత్రమైతే దోమలతో కుస్తీ





నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పేరుగొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా ఉంది పెద్ద అంబర్ పేట మున్సిపల్ పరిస్థి తి. సరియగు డ్రయి నేజీ, సీసీ రోడ్లు లేక కాలనీ గ్రామాలను తలపిస్తున్నది. జాతీయ రహదారి 65ని అంటి పెట్టుకున్న కాలనీలు అభివృద్ధికి నోచుకోక సమస్యలతో భీతిల్లుతు న్నాయి.

రంగారెడ్డి జిల్లాలోని పెద్ద అంబర్ పేట మున్సిపాల్టీ లక్ష్మారెడ్డి పాలెం భవన నిర్మాణ రంగంలో అభివృద్ధి దిశగా అంచెలంచెలుగా ముందుకు వెళ్తుంది. కానీ అదే స్థాయిలో మౌలిక వసతులు లేక సమస్యలతో సతమతమవుతున్నది. పెద్ద అంబర్ పేట పురపాలక సంఘం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్నా కనీసం డ్రయినేజీ, సీసీ రోడ్లు లేవు. పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణం అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత మున్సిపల్ పాలక వర్గంలో వైస్ చైర్మెన్ గా బాధ్యతలు చేపట్టిన సిద్ధంకి కృష్ణారెడ్డి, ప్రస్తుతం వార్డు కౌన్సిలర్‌గా కొనసాగుతున్నప్పటికీ అభివృద్ధి మాత్రం నల్లేరు మీదా నడక అన్న చందంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మున్సిపాల్టీలో కోట్ల రూపాయల నిధులను ఖర్చు చేస్తున్నా అభివృద్ధి అంతంత మాత్రమేనంటూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెద్ద అంబర్ పేట మున్సిపల్ 23 వార్డులో గజం విలువ బహిరంగ మార్కెట్ ప్రకారం 30 నుంచి 40 వేల రూపాయలు ఉన్నట్టు తెలుస్తోంది. ఖరీదైన భవనాలు కాలనీకి కలిసి వచ్చిన అవకాశం ఉన్నప్పటికి , పాలకుల పుణ్యమా అని అభివృద్ధి నోచుకోలేదు. కనీస మౌలిక వసతులైనా డ్రయినేజీ, సీసీ రోడ్లు లేకపోవడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి పన్నుల మీద ఉన్న మోజు అభివృద్ధిపై లేదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల సమస్యలు పట్టవా



చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బురద మయమవుతున్నాయి. ఎంతో ఆశతో పైసా, పైసా కూడబెటట్టి కట్టుకున్న ఇండ్లకు కనీస వసతులు లేకపోవడం దారుణం. ఓట్ల ముందు ఇచ్చే హామీలు ఇంతా అంత కాదు. అది చేస్తాం, ఇది చేస్తామంటూ ప్రగల్భాలు పలికి గద్దెనెక్కి నంక ముఖం చాటేయడం ఆందోళనకరమైన విష యం. లక్ష్మారెడ్డి పాలెంలోని రోడ్లు ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోకపోవడంతో ఇది మున్సిపాలిటీ నా, లేక గ్రామ పంచాయతీ నా అనే అనుమానం వ్యక్తం అవుతోంది. ఇకనైనా అభివృద్ధి కృషి చేయాలి, లేదంటే ఓటు అడిగే హక్కు వారికి లేదు.

- వెంకటేష్ స్థానికులు

డ్రయినేజీ లేకపోవడం సిగ్గు చేటు



జాతీయ రహదారి పక్కనే ఖరీదైన భవనాలు, రోజురోజుకు పెరిగిపో తున్న నిర్మాణ రంగంతో కాలని క్రమంగా శరవేగంగా అభివృద్ధి చెందు తుంది కానీ అందుకు అనుగుణంగా పాలకులు సరియగు మౌలిక వసతులు కల్పించక ప్రజలు అవస్థ లకు గురవుతున్నారు. కనీసం డ్రయినేజీ, సీసీ రోడ్లు లేని దుస్థితి నెలకొంది. ఎప్పటికప్పుడు ఇంటి పన్నులు చెల్లిస్తున్నారు. కానీ స్థానిక కౌన్సిలర్ కృష్ణా రెడ్డి నిర్లక్ష్యం కారణంగా కనీసం మౌలిక సదుపాయాలు లేవు. కోట్లాది రూపాయల నిధులు మంజూరు అయినట్టు ప్రజా ప్రతినిధులు చెబుతున్నా అభివృద్ధికి నోచుకోక పోవడం ఏమిటి. సాయంత్రం అయిందంటే దోమలు ఇండ్లలోకి వచ్చి కుడుతున్నాయి. దాంతో చిన్న, పెద్ద అని తేడా లేకుండా రోగాలు వెంటాడుతున్నాయి. దోమలను నుంచి రక్షించాలని పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోక పోవడం విడ్డురంగా ఉంది ఇంటి పన్నుల కోసం ఇచ్చిన ప్రాముఖ్యత ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అధికారులు ఇవ్వడం లేదు.ఇప్పటికైనా సమస్యలు గుర్తించి పరిష్కార దిశగా అడుగులు వేయాలి. లేదంటే సరియైన సమయంలో కాలని వాసులు నిర్ణయం తీసుకోక తప్పదు.

-అరుణ్ కుమార్ రెడ్డి, స్థానికులు

మతతత్వాన్ని ఎదుర్కోవడం కళాకారుల కర్తవ్యం



- ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శాంతారావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మతతత్వాన్ని ఎదుర్కోవడం కళాకారుల కర్తవ్యమని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శాంతారావు అన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సమావేశాలు హైదరాబాద్ సిటీ ఆఫీస్‌లో జరుగుతున్నాయి. ఈ సమావేశానికి జిల్లాల నుంచి కళాకారులు, రాష్ట్ర సభ్యులు హాజరయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కే శాంతారావు మాట్లా డుతూ దేశంలో మతత్వము పెరిగిపోతున్నదని, ప్రజలపైన దాడి చేస్తున్నదని తెలిపారు. ఆర్ఎస్ఎస్ మతతత్వం విచ్చలవిడిగా పెరిగిపోతున్నదన్నారు. దాన్ని నివారించడం కోసం ప్రజా కళాకారులుగా మనందరం మతతత్వానికి వ్యతిరేకంగా కళారూపాలు, పాటల ద్వారా ప్రజలను చైత న్యం చేయాలని కళాకారులకు పిలుపునిచ్చారు. దేశంలో డ్రగ్స్ విపరీతంగా పెరిగి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్నాయని తెలిపారు. దీనిపైన కళారూపాలు రావాల న్నారు. కేంద్రంలో ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కళా ప్రదర్శనలు ఇవ్వాలని సూచించారు. దేశం కోసం, దేశ ప్రజల కోసం ప్రజా కళాకారులగా ప్రజా గొంతుగా మనందరం ఐక్యతతో ముందుకెళ్లి కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజలకు వివరిం చాలన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబ రాజు, యాదగిరి, సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం జె వినోద్, కళ్యాణ్, భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

వీర జవాన్‌ల త్యాగాలకు గుర్తుగా రక్తదాన శిబిరం



నవతెలంగాణ-ఎల్బీనగర్

భారతదేశ రక్షణ కోసం పుల్వామా ఉగ్ర దాడిలో తమ ప్రాణాలను తణప్రాయంగా అర్పించిన భారత వీర జవాన్‌ల త్యాగాలకు గుర్తుగా మంగళవారం మహాత్మా గాంధీ లా కాలేజీలో 100 యూనిట్ల మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి దేప ఫౌండేషన్ చైర్మెన్ దేప భాస్కర్ రెడ్డి, ఎల్బీనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజపల్లి నాగ మల్లు ముఖ్య అతిథులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేప భాస్కర్ రెడ్డి మాట్లా డుతూ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన వీర జవాన్‌ల త్యాగా లను గుర్తించి విద్యార్థులు రక్తదానం చేయడం అభినం దనీయమన్నారు. ప్రతీ ఒక్కరు దేశభక్తి, క్రమశిక్షణతో మన దేశ పురోగతికి సోదరిభావంతో కషిచేయాలని కోరారు.గత 33 సంవత్సరాలుగా మహాత్మా గాంధీ లా కళాశాల చైర్మెన్ గంగుల గోవర్ధన్ రెడ్డి సేవా కార్యక్రమాలు చేస్తూ కోవిడ్ సమయంలో పేద ప్రజలకి నిత్యవసర వస్తువులు, శానిటైజర్లు మాస్కులు పంపిణీ చేయడం, సేవా కార్యక్ర మాలు ప్రోత్సహించారని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, లా కళాశాల విద్యా ర్థుల ప్రశాంత్, మైకేల్, రవి, నితీష్, వెంకటరమణారెడ్డి, శ్రావ్య, గీత, ఉస్మానియా ఆస్పత్రి వైద్య బందం డా. చైతన్య సురేఖ, స్నేహ, తదితరులు పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 100 మందికి పైగా లా కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు.

అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలి



- రామంతపూర్, ఉప్పల్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి
- ఉప్పల్ ఆర్టీవోకు వినతి

నవతెలంగాణ-ఉప్పల్

అధికారుల నియంత్రణ నిఘా వైఫల్యంతో హైదరాబాద్ నగరానికి కాళేశ్వరం, ఏటూరునాగారం, జాజిరెడ్డిగూడెం, వంగమర్తి కరీంనగర్ పెద్దపెల్లి జిల్లాల నుంచి యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతున్నదని, అధికారులు ప్రత్యేక దష్టి పెట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని రామంతపూర్ ఉప్పల్ లారీ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, నాయకులు ముసాఫర్, బండ అంజయ్య, బాలరాజ్ కోరారు. మంగళవారం ఉప్పల్ ఆర్టీవో పుల్లెంల రవీంద్ర కుమార్ గౌడ్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తూ కొంతమంది ప్రభత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. అక్రమ ఓవర్ లోడు, అక్రమ జీరో ఇసుకను తరలిస్తున్న వాహనాలను యూనియన్ నాయకులు పట్టుకొని అధికారులు అప్పగిస్తామని తెలిపారు. సంబంధిత వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన ఉప్పల్ ఆర్టీవో సంబంధిత అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాయకులు చీర కష్ణ, మోటే శంకరయ్య, కే బాలరాజు ,కాల్లే శంకర్ మోటి శ్రీశైలం, బాలం శీను, మహమ్మద్ ముజఫర్ హుస్సేన్, గడ్డంపల్లి రాజేష్ రెడ్డి, కవిడ శ్రీశైలం స్వామి యాదవ్, సి హెచ్ వై గిరి పుల్ల నాయక్, నరసింహ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్తు మీద విద్యార్థులు లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

- జోనల్ ఇన్‌చార్జి అంకమ్మరావు

నవతెలంగాణ-సరూర్‌నగర్

పదో తరగతి నుంచే విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవాలని భాష్యం పాఠశాల జోనల్ ఇన్‌చార్జి అంకమ్మరావు అన్నారు. పాఠశాల పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు కిన్నెర గ్రాండ్ ఫంక్షన్ హాల్లో నిర్వహించగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు మాట్లాడుతూ చదువు మీద శ్రద్ధ పెట్టాలని, పరీక్షలు అంటే భయపడకుండా ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ ప్రిపరేషన్ కావాలన్నారు. సమయాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలో సూచనలు చేశారు. ప్రిన్సిపాల్ పల్లవి మాట్లాడుతూ పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంసిద్ధం కావాలని, మంచి ఫలితాలు సాధించి అత్యున్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో చాన్స్ ప్రిన్సిపాల్ భానుమతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలి



- బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెంద్యాల నగేష్

నవతెలంగాణ-సరూర్‌నగర్

పర్యావరణ పరిరక్షణకు అందరం పాటుపడాలని బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్ అన్నారు. మంగళవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా లయన్స్ క్లబ్ నలగొండ గ్రేటర్ ఆధ్వర్యంలో చిత్రా లేఅవుట్ కాలనీ లో నిర్వహించిన ఈ- వేస్ట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే కోట్లాది మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు చేపడుతున్నదన్నారు. భావితరాల వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు ఇవ్వకుండా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిద్దామని అన్నారు. కాలనీ వాసులు తమ పాత ల్యాప్‌టాప్‌లు, ఫోన్ లు, కంప్యూటర్ లు ఇతర ఎలక్ట్రా నిక్ పరికరాలు అందచేశారు. వీటిని రీసైక్లింగ్ యూనిట్‌కు పంపించి పర్యావరణ హిత వస్తువుల తయారికి ఉపయో గిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గవర్నర్ తీగల మోహన్ రావు, క్లబ్ అధ్యక్షులు చేరుపల్లి నర్సింహ, దుబ్బాక వెంకట్ రెడ్డి, సాగర్ రెడ్డి, రవీందర్ రావు, సుధాకర్ రెడ్డి, అంజల్ రావు, నాగార్జున రెడ్డి, చక్రా రెడ్డి, ఆనంద్,భాస్కర్ రెడ్డి, సురేష్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని సరైన మార్గంలో నిర్మించాలి



నవతెలంగాణ ఘట్కేసర్

ఘట్కేసర్ మండలంలోని చౌదరిగూడ గ్రామపంచా యతీ కాకతీయ నగర్ కాలనీ సర్వేనెంబర్ 762లో కొంత మంది నిర్మాణదారులు హెచ్ఎండీఏ నియమ నిబంధన లను తుంగలో తొక్కి అపార్ట్‌మెంట్‌ను నిర్మిస్తు న్నారని కావున నిర్మాణాన్ని సరైన మార్గంలో నిర్మించాలని కాలనీ వాసులు కోరారు. మంగళవారం వారు మాట్లా డుతూ.. ఈ ఏసీఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం వల్ల కాలనీ లోనే దాదాపు 20 ఇండ్ల వరకు నష్టం జరుగుతుందన్నారు. అపార్ట్‌మెంట్‌ను తమ ఇండ్లకు ఆనుకొని నిర్మిస్తున్నారని దీనివల్ల తమకు గాలి కూడా అందకుండా సమస్య ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా అండర్ గ్రౌండ్‌లో నిర్మించాల్సిన సెప్టిక్ ట్యాంక్, వాటర్ ట్యాంక్‌ను తమ ఇండ్లకు ఆనుకొని నిర్మిస్తున్నారని చెప్పారు. వెంటనే ఆ నిర్మాణాన్ని నిలిపి నాలుగు మీటర్ల దూరంలో సెట్ బాక్ అయ్యి నిర్మించాలని కాలనీవాసులు కోరారు. ఈ సమస్యపై గ్రామపంచాయతీ కార్యాలయంలోని డీపీఓకు, కలెక్టర్‌కు హెచ్ఎండీఏ అధికారులకు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు సమస్యను పరిష్కరించలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి తమ ఇండ్లకు రక్షణ కల్పించాలని కోరారు.

దీనిపై చౌదరిగుడా కార్యదర్శి గౌతమి మాట్లాడుతూ.. ఈ సమస్యను ఎంపీఓ పరిశీలన జరిపారని, డీపీఓకు నివేదికను పంపించారని తెలిపారు. అయితే అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్న యజమానులు కోర్టును ఆశ్రయించారని కోర్టు తీర్పు మేరకు సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.



దేశ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటిన నాయకులు స్వామి వివేకానంద

నవతెలంగాణ-బడంగ్‌పేట

భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన గొప్ప నాయకులు స్వామి వివేకానంద అని కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి అన్నారు. నాదర్‌గుల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నాదర్ గుల్‌లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వామి వివేకనంద జన్మదిన వేడుకలు విద్యార్థుల మధ్య నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని, భారతదేశ ఔన్నత్యాన్ని సంప్రదాయాల్ని ప్రతిష్ఠతలను ప్రపంచం మొత్తానికి తెలియజేసిన మహా మేధావి స్వామి వివేకానందుడన్నారు. ప్రతీ ఒక్కరికి పాఠశాల దశ ఎంతో అమూల్యమైనదని సమయాన్ని వథా చేసుకోకుండా తాము ఎంచుకున్న మార్గంలో నిరంతరం కషి పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 25 వేల రూపాయల క్రీడా సామాగ్రి అందించినట్టు తెలిపారు. అనంతరం రాష్ట్రస్థాయి మ్యాథ్స్ కాంపిటీషన్లో మొదటి బహుమతి సాధించిన విద్యార్థి శ్రీ హర్ష కు ప్రోత్సాహకంగా రూ. 5000 బహుకరించి, అనంతరం మ్యాథ్స్ ఉపాధ్యాయుడు వెంకట్ రెడ్డిని ప్రత్యేకంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, మాజీ వార్డు మెంబర్ పాలుబాయి లక్ష్మణ్, బుర్ర దశరథ గౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాపరెడ్డి, మన్నెం రాజశేఖర్ రెడ్డి, బుర్ర నికిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నైలో అధునాతన విద్యుత్ వ్యవస్థ కర్మాగారాన్ని ప్రారంభించిన హిటాచీ ఎనర్జీ

నవతెలంగాణ-హైదరాబాద్ : అందరికీ సుస్థిర ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకువెళ్తున్న గ్లోబల్ టెక్నాలజీ లీడర్ హిటాచీ ఎనర్జీ చెన్నైలో కొత్త హై-వోల్టేజ్ డైరెక్ట్ కరెంట్, పవర్ క్వాలిటీ ఫ్యాక్టరీని ప్రారంభించింది. ఈసందర్భంగా హిటాచీ ఎనర్జీ సీఈఓ క్లాడియో ఫాచిన్ మాట్లాడుతూ... సుస్థిరమైన, సౌకర్యవంతమైన, సురక్షితమైన ఇంధన వ్యవస్థను పొందడానికి, సుస్థిరత, ఇంధన భద్రత రెండూ అందరికీ సుస్థిర ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలలో కేంద్రంగా ఉంటాయన్నారు. గ్రిడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్నోవేషన్, వ్యక్తులు, ఆధునిక ఉత్పత్తి సౌకర్యాల్లో పెట్టుబడులను వేగవంతం చేయడం, అంచనా వేయడం చాలా ముఖ్యమన్నారు. హిటాచీ. ఎనర్జీ ఇండియా, దక్షిణాసియా మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో ఎన్ వేణు మాట్లాడుతూ... వచ్చే కొన్నేళ్లలో భారత్ నెట్ జీరో విజన్ ను సాధించేందుకు గణనీయమైన సంఖ్యలో హెచ్ వీడీసీ ప్రాజెక్టులను చేపట్టనుందన్నారు. తమ కొత్త సదుపాయాన్ని నిర్మించడం ఉత్పత్తిని వేగవంతం చేయడానికి, తమ వినియోగదారులకు అందరికీ స్థిరమైన ఇంధన భవిష్యత్తును ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడుతుందన్నారు.

ఒడిస్సీ ఓఎల్ఈడీ జీ8, ఒడిస్సీ జీ7, ఒడిస్సీ జీ7 నియోలను తెచ్చిన శాంసంగ్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో, అతి పెద్ద వినియో గదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్, తమ సరికొత్త శ్రేణి ఒడిస్సీ గేమింగ్ మానిటర్స్ ను భారతదేశపు వినియోగదారులు కోసం ఆరంభించింది. ద ఒడిస్సీ ఓఎల్ఈడీ జీ 8, ఒడిస్సీ జీ 17, జీ7 నియోలు నియో క్వాంటమ్ ప్రాసెసర్, హెచ్ డీఆర్ ట్రూ బ్లాక్ 400, స్మార్ట్ ఎంటర్టైన్మెంట్, ఏఎండీ ఫ్రీ సింగ్ ప్రీమియం ప్రో వంటి ఆధునిక ఫీచర్స్తో ఒడిస్సీ గేమింగ్ మానిటర్ సీరీస్ కు సరికొత్త చేరిక. ఈసందర్భంగా శాంసంగ్ ఇండియా కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఎంటర్ ప్రైజ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ పునీత్ సేథీ మాట్లాడుతూ...ఆధునికమైన శాంసంగ్ ఒడిస్సీ గేమింగ్ మానిటర్స్ ఉత్తమంగా కనువిందు చేస్తాయన్నారు. యువ గేమర్స్ కు ఎల్లప్పుడూ అభివృద్ధి చెందుతున్న అవసరాలకు సేవలు అందించే కలతో, ఒడిస్సీ గేమింగ్ మానిటర్స్ ఆధునిక భవిష్య టెక్నాలజీతో రూపొందించబడ్డాయన్నారు. కొత్త మానిటర్స్ శ్రేణి గేమింగ్ ఔత్సాహికులకు సేవలు అందించడమే కాకుండా తమ స్మార్ట్ వినోదపు వేదిక ద్వారా అమోఘమైన సినీమాటిక్ అనుభవాన్ని కేటాయిస్తుందన్నారు. సాటిలేని రిఫ్రెష్ రేట్, స్క్రీన్స్ నాజూకైన డిజైన్ లు ఆధునిక యూజర్ కు ప్రాథమికంగా అవసరమన్నారు. వీరు జాప్యాలు, ఆలస్యాల స్థానంలో వేగానికి ప్రాధాన్యతనిస్తారని తెలిపారు.

సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ లెవల్ ఎల్ 2 సర్టిఫికేషన్ సాధించిన 16 మంది కేఎల్ విద్యార్థులు

నవతెలంగాణ-హైదరాబాద్ : హైదరాబాద్ లోని కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ నైపుణ్యాభివృద్ధి విభాగం, తమ విద్యార్థులు విజయవంతంగా ఈసీ కౌన్సిల్ సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ ప్రోగ్రామ్ను పూర్తి చేయడాన్ని అభినందించింది. ఈ విద్యా సంస్థ ఈసీ కౌన్సిల్ అకడమియా పార్టనర్ తో భాగస్వామ్యం చేసుకుని తమ విద్యార్థుల నైపుణ్యం మెరుగుపరచడంతో పాటుగా సైబర్ సెక్యూరిటీ విభాగంలో అంతర్జాతీయ సర్టిఫికేషను సైతం అందిస్తుంది. కెఎల్ వద్ద శిక్షణ పొందిన 25మంది ఎలైట్ విద్యార్థులలో 16 మంది విద్యార్థులు అర్హత సాధించడంతో పాటుగా అత్యంత ప్రతిష్టాత్మకమైన సీఈహెచ్, సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ లెవల్ ఎల్ 2 సర్టిఫికేషనన్ను పొందారు. కెఎల్ డీమ్డ్ టు బీ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పి సారధి వర్మ మాట్లాడుతూ... కెఎల్ యూనివర్శిటీ వద్ద తాము తమ విద్యార్థులకు, అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో విజయం సాధించేందుకు అవస రమైన విద్య, వనరులను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈసీ - కౌన్సిల్తో తమ భాగస్వామ్యం, తమ విద్యార్థులు వారి లక్ష్యాలను చేరుకోవడంలో సహాయప డాలనే తమ నిబద్ధతను మరింతగా ప్రదర్శించడంతో పాటుగా సాంకేతిక ప్రపంచంలో సానుకూల ప్రభావాన్నీ సృష్టిస్తుందన్నారు. తమ విద్యార్థుల కృషి, పట్టు దల పట్ల తాము చాలా సంతోషంగా ఉన్నామన్నారు.

గ్రౌండ్‌కు ఉద్యమకారుడు యాదయ్య పేరు పెట్టాలి

- బీఆర్ఎస్ బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసిన మహేశ్వరం మండలం నాగారం గ్రామానికి చెందిన దివంగత సిరిపురం యాదయ్య జ్ఞాపకార్థం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్లే గ్రౌండ్ కు వారి పేరును నామకరణం చేయాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి.పి.సబితా ఇంద్రా రెడ్డి ఆదేశాలతో బీఆర్ఎస్ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్లు సుర్జకంటి అర్జున్, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, సుక్కా శివకుమార్, లిక్కి కృష్ణారెడ్డి, జలిగే శ్రీనివాస్ యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు జంగయ్యలు మేయర్ పారిజాత నర్సింహా రెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రం శేఖర్, కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డిలకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామిడి రామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మహేశ్వరం మండలానికి నాగారం గ్రామానికి నికి చెందిన సిరిపురం యాదయ్య ఆత్మ బలిదానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే ఎందరో ఆత్మ బలిదానాల వల్ల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం అభివృద్ధి పదంలో దూసుకుపోతున్నా మని.. సిరిపురం యాదయ్య ఆత్మ బలిదానంకు గుర్తుగా ఈ ప్లే గ్రౌండ్ కు వారి పేరును నామకరణం చేయాలని వినతి పత్రం ఇచ్చి అభ్యర్థించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థనకు మేయర్ డిప్యూటీ మేయర్, కమిషనర్ సానుకూలంగా స్పందించారన్నారు.

బాదములతో ప్రేమ, ఆరోగ్యంను బహుమతిగా అందించండి

నవతెలంగాణ-హైదరాబాద్ : ఈ ప్రేమికుల దినోత్సవానికి బాదములతో ప్రేమ, ఆరోగ్యంను అందించండి. బాదములలో పలు ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. ఈసందర్భంగా సుప్రసిద్ధ భారతీయ టెలివిజన్ అండ్ సినీ నటి నిషా గణేష్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం తాను ఆల్మండ్ అమరంత్ కబాబ్ ను మెయిన్ కోర్సులో, బాదము పాలు మౌస్సీని స్వీట్గా తయారుచేయాలనుకుంటున్నానన్నారు. బాదములలో ఆకలి తీర్చే గుణం ఉందన్నారు. కడుపు భావకలుగుతుందన్నారు. న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి మాట్లాడుతూ... ప్రేమికుల దినోత్సవ వేళ, మనకుబహుమతులను ఎంచుకోవడానికి ఎన్నో అవకాశాలున్నాయన్నారు. బాదములు రుచికరమైన, ఆరోగ్యవంతమైన స్నాక్ అన్నారు. ఇవి అత్యుత్తమ గుండె ఆరోగ్యానికి తోడ్పడతాయన్నారు.నిజానికి, పరిశోధనలు చూపేదాని ప్రకారం ప్రతిరోజూ 42గ్రాముల బాదములు తింటే, కడుపు వద్ద కొవ్వు కరగడంతో పాటు గా గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. బాదముల చక్కదనం జోడించడం గురించి చెఫ్ శరన్ గోయిలా మాట్లాడుతూ...వాలెంటైన్స్ డే డెస్సర్ట్లో బాదములను జోడించడమనేది మీప్రియమైన వారికి మీరు వారిని ఎంతగా అభిమానిస్తున్నారో వెల్లడించేందుకు మార్గమన్నారు. వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త, వారికి అందించే ఆహారం రుచికరంగా చేయాలన్న తపన కూడా అది చూపుతుందన్నారు. బాదములలో జింక్, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయన్నారు.

ఆక్యూ ప్రెషర్ వైద్య శిబిరం తేదీ పొడగింపు

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మున్సిపల్‌లోని ఆదిలాబాద్ రోడ్డులో శివాస్ బాయ్స్ హాస్టల్‌లో నిర్వహిస్తున్న ఆక్యు ప్రెషర్ వైద్య శిబిరాన్ని ఈనెల 19 వరకు పొడిగిస్తున్నట్టు ఘట్కేసర్ మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగరావు తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగించు కోవాలన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. ఈ చికిత్సను ప్రతీ ఒక్కరు చేయించుకోవచ్చని, గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ, థైరాయిడ్, కాలేయ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు తదితర వ్యాధులను నయం చేసేందుకు డాక్టర్లు ఆక్యూ ప్రెషర్ చికిత్సను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ చికిత్సను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, సాయంత్రం నాలుగు గంటల నుంచి 8 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎలాంటి మందులు లేకుండా ఆక్యు ప్రెషర్ మ్యాగ్నెటిక్ వైబ్రేషన్ సుజోక్ చికిత్స విధానంలో వైద్యం వైద్యులు డాక్టర్ డీకే వైష్ణవ్ ద్వారా జరుగుతున్నట్టు తెలిపారు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 100 చెల్లిస్తే వారం రోజులపాటు ప్రతీరోజు 15 నుంచి 20 నిమిషాలు చికిత్స అందిస్తామని చెప్పారు.

300 ప్లస్ కస్టమైజ్డ్ హనీమూన్ ప్యాకేజ్ ను ప్రకటించిన మేక్ మై ట్రిప్

నవతెలంగాణ-హైదరాబాద్ : భారతదేశంలో అగ్రగామి ఆన్లైన్ ట్రావెల్ కంపెనీ మేక్ మై ట్రిప్ తన వావ్ భరోసాను ప్రత్యేకంగా రూపొందించిన హనీమూన్ ప్యాకేజ్ బొకేను ప్రారంభించింది. ఇందులో భాగంగా 300ప్లస్ ప్రత్యేకంగా రూపొందించిన ఇటినరీలు ప్రపంచ వ్యాప్తంగా 26 డెస్టినేషన్ల వ్యాప్తంగా ఉన్నాయి. వాటిలో ప్రైవేటు, విలాసవంతమైన స్టేలు బాలిలోని ప్రైవేట్ పూల్ విల్లాలు, మాల్దీవులలో బీచ్ విల్లాలు తదితరాలు ఉండగా, మీ ఆత్మీయ క్షణాలను పూర్తిగా ఆస్వాదించవచ్చు. ఈసందర్భంగా మేక్ మై ట్రిప్ హాలిడేస్ అండ్ ఎక్స్పీరియన్స్ విభాగం బిజినెస్ హెడ్ జస్మిత్సింగ్ మాట్లాడుతూ...దంపతులకు వారి హనీమూన్ జీవితాంతం జ్ఞాపకాలలో మిగిలి ఉండే స్మరణీయమైన అనుభవాలను సృష్టించే ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నామన్నారు. తమ ప్యాకేజ్ లు ప్రతి దంపతుల అవసరాలను పరిష్కరించేలా రూపొందించగా, వారికి పారదర్శకమైన ధర, కస్టమైజ్ చేసుకోగలిగిన ఎంపికల ద్వారా సమాచారయుక్తమైన నిర్ణయాలను తీసుకునేందుకు సహకారాన్ని అందిస్తున్నామని తెలిపారు.

సైనిక్‌పురి డివిజన్ కార్యాలయం ముందు విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ధర్నా



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సైనిక్‌పురి ఆఫీసులో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించారు. ప్రొబేషన్ కాలం పూర్తి కావస్తున్న కారణంగా సీనియారిటి ప్రకారం ప్రమోషన్ ఇవ్వాలని, అర్టిసన్స్ అందరికీ ఎస్.ఓ.ఏ తగ్గకుండా పీఆర్సీ ఇవ్వాలని, స్పెషల్ ఆఫ్‌లను బేసిక్‌లో కలుపుకొని పీఈఈ అమలు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సిహెచ్. వెంకట్ రెడ్డి, రంగు జానయ్యగౌడ్, సర్కిల్ కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి, డివిజన్ కార్యదర్శి మోహన్‌రావు, నరేష్‌గౌడ్, మల్లారెడ్డి, భాస్కర్, కమల, నవీన్, యాదగిరి, హరి, కరుణాకర్, ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్

నవతెలంగాణ-నాచారం

నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్‌లో రూ.10లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను జీహెచ్‌ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కాలనీలలో దశలవారీ గా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తీసుకువెళ్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్టి



ట్యూట్ విజయ్, బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, విఠల్ యాదవ్, రాజబాబు, కట్ట బుచ్చిగౌడ్, పాండు నాయక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన మంత్రి తలసాని

నవతెలంగాణ-బేగంపేట

అమ్మా ఎట్లున్నావ్... బాగున్నా బిడ్డా, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మంగళవారం బన్సీలాల్‌పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీలో పర్యటన సందర్భంగా కంటి వెలుగు శిబిరంలో పలువురిని ఆప్యాయంగా పలకరించారు. ముందుగా ఐడీహెచ్ కాలనీలో మంత్రి తన వ్యక్తిగత నిధులతో చేపట్టే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి అక్కడికి వచ్చిన పలువురు వృద్ధులను పలకరించారు. కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం పట్ల తమ సంతోషాన్ని మంత్రి ఎదుట వ్యక్తపరిచారు. మీ బస్తీలు, కాలనీలోని ప్రజలు అందరూ కంటి పరీక్షలు చేయించుకొనేవిధంగా తెలియజెప్పాలని మంత్రి శిబిరానికి వచ్చిన వారికి సూచించారు. హైదరాబాద్ జిల్లాలో ఇప్పటి వరకు 2.22లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించి 82,365 మందికి కళ్ళద్దాలు అవసరమని గుర్తించి అందజేసినట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని



సందర్శించి, వైద్య సేవలు సక్రమంగా అందుతున్నాయా అని ఆసుపత్రికి వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా జిమ్‌ను సందర్శించి పరిశీలించారు. జిమ్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అక్కడి నుండి బండమైసమ్మ నగర్‌కు చేరుకొని మంత్రి వ్యక్తిగత నిధులతో చేపట్టిన ఆర్చి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, ఈఈ సుదర్శన్, వాటర్ వర్క్స్ జీఎం రమణారెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాజు తదితరులు ఉన్నారు.

త్రిపురలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ .వీరయ్య

నవతెలంగాణ-కాప్రా

త్రిపురలో జరిగే ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య కోరారు. మంగళవారం మేడ్చల్ జిల్లాలోని ఈసీఐఎల్ చౌరస్తాలో గల రౌండ్ బిల్డింగ్ లైన్స్ క్లబ్ హాల్ నందు సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి అధ్యక్షతన త్రిపుర సంఘీభావ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన వీరయ్య మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో గెలిచి బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి త్రిపుర రాష్ట్రంలో తీవ్రమైన హింసాకాండ కొనసాగుతున్నదని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల కార్యకర్తలపై, ప్రజలపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. పోలీసుల అండదండలతో బీజేపీ ఈ దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు. బీజేపీ గత ఎన్నికల్లో అనేక దౌర్జన్యాలకు పాల్పడి అధికారంలోకి వచ్చిందని.. అప్పటి నుంచి ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కుతూ, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను కనీసం తమ నియోజకవర్గాలలో కూడా తిరగకుండా దౌర్జన్యాలకు పాల్పడుతున్నదని అన్నారు. త్రిపుర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూడా రాష్ట్రంలో తిరగలేనటువంటి పరిస్థితి ఉందన్నారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రిపై కూడా దాడులకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. మహిళలపై ఎన్నడూ లేనటువంటి విధంగా హత్యలు, లైంగికదాడులకు పాల్పడుతున్నారని, వందలాది సీపీఐ(ఎం) ఆఫీసులను తగలబెట్టడం, ధ్వంసం చేయడం లాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని చెప్పారు. చివరికి ఎన్నికల కమిషనర్ రాష్ట్రానికి వస్తే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపాలని కోరడానికి ప్రతిపక్ష పార్టీలు వెళ్లగా వారిపై కూడా బీజేపీ కార్యకర్తలు దౌర్జన్యం చేయడం జరిగిందని మండిపడ్డారు. ఒకపక్క మోడీ ప్రతిష్ట రోజు రోజుకి దిగజారుతుండగా త్రిపురలో ఏదో రకంగా ఎన్నికల్లో గెలిచి ప్రజల దృష్టి మరల్చడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దేశంలో ఇతర ప్రాంతాల్లోని కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మహిళలపై, ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగిపోతున్నాయని తెలిపారు. దేశంలోని ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు అందరూ దీనిని ఖండించాలని, బీజేపీని మళ్ళీ అధికారంలోకి రాకుండా ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. లేదంటే దేశ భవిష్యత్తు అంధకారం అవుతుందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మాజీ నగర కార్యదర్శి పీఎస్ఎన్ మూర్తి, జిల్లా కార్యదర్శి పి.సత్యం, జె.చంద్రశేఖర్, అశోక్, పి.వెంకట్, జి.శ్రీనివాసులు, కె.వెంకట్, ఎం.శ్రీనివాసరావు, బి.నరసింగరావు, శారద, సఫియా, శ్రీమన్నారాయణ, సోమయాచారి, పి.బి.చారి, జి.యాదగిరిరావు, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే బీసీలకు సముచిత స్థానం



శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండాప్రకాశ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

బీఆర్ఎస్‌తోనే బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం చేకూరుతుందని శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాశ్ అన్నారు. డిప్యూటీ చైర్మెన్‌గా ఎన్నికైన బండా ప్రకాశ్‌ను మంగళవారం జవహర్‌నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజ్లకు పెద్దపీట వేస్తుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, చదువుతోనే సమాజ నిర్దేశకులు అవుతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే కులవృత్తులు, కళలను వెలుగులోకి తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు అనిల్ ముదిరాజ్, సీనియర్ నాయకులు రొయ్యల క్రిష్ణయ్య ముదిరాజ్, భూమా పౌలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కిరాణా షాపుకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన నేరేడ్ మెట్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ముషీరాబాద్ గాంధీ నగర్‌కు చెందిన దండెంపల్లి సైదులు (40) కూలీ పనిచేస్తుంటాడు. ఈనెల 11వ తేదీ నేరేడ్‌మెట్ సాయినాథ పురంలో ఉంటున్న తన సోదరి ఇంటికి వచ్చాడు.

అదే రోజు 12.30 గంటల సమయంలో కిరాణా షాపుకు వెళుతున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో ఆచూకీ కోసం బంధు, మిత్రులను వాకబు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది.



తన భర్త కనిపించకుండా పోయాడని, అంతేకాకుండా మానసిక రుగ్మతతో బాధపడుతున్నాడని సైదులు భార్య దండెంపల్లి మంజుల నేరేడ్‌మెట్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు, మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివి

రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గంలోని, చర్లపల్లి డివిజన్ 2లోని, చక్రిపురం క్రాస్ రోడ్‌లో శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ఉత్సవాల సందర్భంగా గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ సేవలు మరువలేనివని రాష్ట్ర గిరిజన, స్త్రీ – శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం కేసీఆర్‌కు బంజారాల పట్ల అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనులను ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం, గిరిజనులను సర్పంచ్‌లుగా, నాయకులుగా ఎదిగేలా తోడ్పాటును అందించామని మంత్రి తెలిపారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ బంజారాభవన్ ఏర్పాటు చేసి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచారు. గతంలో అనేక సమస్యలతో గిరిజనులు ఇబ్బందులు పడేవారని, అలాంటిది తమ ప్రభుత్వం వచ్చాక 24 గంటల ఉచిత విద్యుత్ సౌకర్యంతో పాటు, మిషన్ భగీరథ తాగునీరు, తాండలకు బీటి రహదారులతోపాటు 10 శాతం గిరిజన రిజర్వేషన్ పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన రిజర్వేషన్ అమలై 56 ఏండ్లు గడుస్తున్నా, ఇప్పటికీ ఏడున్నర శాతమే రిజర్వేషన్ అమలవుతుందని, ప్రస్తుతం గిరిజన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని మంత్రి సత్యవతి రాథోడ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో సంత్ సేవాలాల్ విగ్రహాన్ని ఏర్పాటుతోపాటు, సేవాలాల్ జయంతిని కేంద్రం అధికారికంగా నిర్వహించాలన్నారు. గిరిజనుల పట్ల కపట ప్రేమను నటిస్తున్న బీజేపీకి గిరిజన ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, కార్పొరేటర్ శిరీష సోమశేఖర్, చిలకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ కార్పొరేటర్ గొల్లూరు అంజయ్య మేడ్చల్ జిల్లా లంబాడి ఐక్యవేదిక అధ్యక్షులు హనుమంతు నాయక్, రాష్ట్ర నాయకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, గిరిజన నాయకులు శంకర్ నాయక్, జగన్, ధన్ జీ, నరసింహ, జమ్ లా, శంకర్, హరియా, వాలియా తదితరులు పాల్గొన్నారు.

ఇంటి బిల్లులు తగ్గించాలని వినతి


నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఇంటి బిల్లులు అధికంగా విధిస్తుండటంతో ప్రజలకు భారం తగ్గించాలని కోరుతూ నాగారం మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డికి నాగారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు బుద్ధవరం వేణుగోపాల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ఆర్సీసీ స్క్వేర్ ఫీట్ ధర 1100 ఉండగా మున్సిపాలిటీ వారు 1250 తీసుకుంటుండటంతో ప్రజలకు అధిక భారం అవుతుందని కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీ వేణుగోపాల్, జిల్లా కార్యదర్శి శ్యాంసుందర్ శర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క కిషోర్ గౌడ్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు నాగరాజు, రవీందర్ రెడ్డి, మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు లక్ష్మారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా నాయకులు మునీశ్వర్ రెడ్డి, జంగారెడ్డి, అక్కల సురేష్, కుసుమల మల్లేష్, రాకేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



18న సరికొత్త కూచిపూడి నృత్య నాటిక ఆముక్తమాల్యద

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



ఈ నెల 18వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు లక్డీకాపూల్, రవీంద్రభారతిలో అభినయవాణి నృత్య నికేతన్, రిందా శరణ్య సంయుక్త ఆధ్వర్యంలో 'సరికొత్త కూచిపూడి నృత్య నాటిక ఆముక్తమాల్యద'ను ప్రదర్శించనున్నట్టు ప్రముఖ నాట్య గురువు డాక్టర్ యశోద ఠాకూర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 500 ఏండ్ల క్రితం కృష్ణదేవరాయలు విరచించిన పంచ మహా కావ్యాల్లో ఒకటైన ఆముక్తమాల్యద ప్రత్యేకమైన మత, రాజకీయ ఇతివృత్తాలను తెలియజేస్తుందన్నారు. ఆముక్తమాల్యద ఒక ఉన్నత శ్రేణి తెలుగు గ్రంథం అనీ, దాని ప్రధాన కథనంలో ఇమిడి ఉన్న కథ 'ఆండాళ్' ఈ గొప్ప సాహిత్య సౌందర్యాన్ని ప్రదర్శన, కళారూపంలో ఈ నృత్య నాటకం ప్రదర్శిస్తుందన్నారు. తెలుగు నేలకు చెందిన గొప్ప సాహిత్య, సాంస్కృతిక వారసత్వంలో మునిగిపోవడానికి, మన ప్రతిభవంతులైన కళాకారుల మనోహరమైన ప్రదర్శనను చూడటానికి అందరిని తాము ఆహ్వానిస్తున్నట్టు ఆయన తెలిపారు.

ముషీరాబాద్ తహశీల్దార్‌తో కార్పొరేటర్ హేమ భేటీ

నవతెలంగాణ-ఓయూ



ముషీరాబాద్ తహసీల్దార్ అయ్యప్పతో సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారసిగూడలో ప్రభుత్వ అధీనంలో ఉన్న ఖాళీ స్థలంలో యూపీహెచ్‌సీ నిర్మించాలనే ఆలోచన ఉందనీ, తమకు ప్రభుత్వ నిబంధనలతో భూమిని అందజేయాలని తహశీల్దార్‌ని కోరారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్ మంజూరు అయ్యేలా కృషి చేయాలని కోరారు. కొంత మంది పాత పెన్షన్ లబ్దిదారులకు గుర్తింపు కార్డులు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదనీ, ఆధార్ కార్డు జిరాక్స్‌ను ముషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. కొత్త పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్ పడని వారు కేవైసీ ఫాం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటుందనీ, దాన్ని బ్యాంకులో ఇవ్వాలని కోరారు.

లాల్‌దర్వాజ ఆలయాభివృద్ధికి స్థానికులు సహకరించాలి

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-సిటీబ్యూరో



పాతబస్తీలోని లాల్ దర్వాజ శ్రీసింహవాహిని అమ్మవారి ఆలయ అభివృద్ధికి స్థానిక ప్రజలు సహకరించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం మాసాబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ విస్తరణ కోసం సేకరించాల్సిన స్థలాల యజమానులతో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే బలాలతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల చరిత్ర కలిగిన ఆలయాన్ని అద్భుతంగా అభివృద్ధి చేస్తామని గతంలో సీఎం కేసీఆర్ ప్రకటించారని, ప్రస్తుతమున్న ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయాలనే ఆలోచనతోనే ఆలయాన్ని ఆనుకొని ఉన్న కొన్ని నిర్మాణాలను సేకరించడం కోసం గుర్తించినట్టు చెప్పారు. సంబంధిత స్థలాల యజమానులకు ప్రభుత్వం తగిన న్యాయం జరిగే విధంగా పరిహారం అందిస్తుందని, ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం రూ.9 కోట్లు విడుదల చేసినట్టు వివరించారు. ప్రభుత్వం చేపట్టే ఆలయ అభివృద్ధి, విస్తరణ పనులకు సహకరించడం ద్వారా ఆలయ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రతియేటా బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని, ప్రభుత్వం భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా సర్కారు తరపున పట్టువస్త్రాలనూ సమర్పిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థల యజమానులు మంత్రి పిలుపుతో సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టడం పట్ల కమిటీ సభ్యులు మంత్రిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మెన్ సురేందర్, సభ్యులు రాజ్ కుమార్, బద్రినాథ్, జగదీశ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలం

- ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్
- ట్యాంక్‌బండ్ వద్ద అమరవీరులకు నివాళి



నవతెలంగాణ-అడిక్‌మెట్/సిటీబ్యూరో

దేశ సరిహద్దు భద్రతతోపాటు ఉగ్రవాదాన్ని అరికట్టడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ దిడ్డి సుధాకర్ అన్నారు. భద్రతా సిబ్బందిపై వరుసగా దాడులు జరుగుతుంటే ప్రధాని మోడీ "మూగ ప్రేక్షకుడిగా" మిగిలిపోవడం సిగ్గు చేటన్నారు. నాలుగేండ్ల క్రితం ఇదే రోజు పుల్వామా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సిబ్బందిని స్మరించుకుంటూ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ ట్యాంక్ బండ్, యుద్ధ ట్యాంక్ వద్ద మంగళవారం కొవ్వత్తులు వెలిగించి పుల్వామా అమరవీరులకు నివాళ్లర్పించింది. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ మోడీ, అమిత్ షా అమర సైనికుల త్యాగాలను ఎన్నికల స్వప్రయోజనాలకు మాత్రమే వాడుకుంటున్నారనీ, వారు దేశ భద్రత, శాంతి స్థిరత్వానికి సంబంధించినవి ఏవి పట్టించుకోరన్నారు. సాయుధ దళాలను రాజకీయం చేయడం ద్వారా దేశభక్తి తరంగాన్ని సాధారణ ఎన్నికలలో ఉపయోగించి మూడోసారి అధికారంలోకి రావడానికి చేసే మోడీ ప్రయత్నాలను తిప్పికొడతామన్నారు. కాశ్మీర్‌ను తీవ్ర సంక్షోభంలోకి నెట్టడంలో మోదీ ఘోర వైఫల్యం దేశంలోని అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. సైనిక అమరవీరుల త్యాగాలను బీజేపీ రాజకీయం చేస్తే ఉరుకునేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆప్ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు రాములు గౌడ్, శోభన్ భూక్యా, నేతలు డా.హరి చరణ్, టి.రాకేష్ సింగ్, ఆఫ్జల్, మొహమ్మద్ మజీద్, జైసింగ్, అల్లాఉద్దీన్, సయ్యద్ సలావుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రజల ఆరోగ్యం కాపాడుతూ పని చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాల పెంపు విషయంలో ఉదాసీనంగా వ్యవహరించడం అత్యంత దారుణం అని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యూసఫ్ అన్నారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ల కార్మికుల జీతాలు 2014 నుంచి ఇప్పటి వరకు మూడు సార్లు పెంచి గ్రామ పంచాయతీ కార్మికులకు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘం (ఏఐటీయూసీ) ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా మహమ్మద్ యూసఫ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల్లో 90 శాతం మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారేననీ, ఏండ్లుగా గ్రామాల్లో నీటి సరఫరా, డ్రైనేజీల శుభ్రతతో పాటు అన్ని పనులు చేస్తున్నారనీ, మల్టీపర్పస్ విధానాన్ని సవరించి పాత పద్ధతిలో క్యాటగిరిల ప్రకారం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించి, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని కోరారు. కార్మిక చట్టం ప్రకారం పండుగ, జాతీయ, ఆర్జిత, వారాంతపు సెలవులు అమలు చేసి, 2021 జనాభా ప్రాతిపదికన ప్రతి 500 మంది జనాభాకు ఒక కార్మికుడి లేదా కార్మికురాలుని నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. వేతనాలు పెంచడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఎనిమిది గంటల పని దినం, సెలవులు, మెటర్నరీ లీవులు, గ్రాట్యుటీ, ప్రమాద బీమా లాంటి చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ఉదాసీన వైఖరి కొనసాగిస్తే సమ్మె బాట పట్టేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ధర్నా అనంతరం వారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ హనుమంత రావుకు అందజేశారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి.నరసింహరెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.వెంకట రాజాం, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.జయచంద్ర, ఉప ప్రధాన కార్యదర్శి పిట్టల బాలయ్య, రాష్ట్ర నాయకులు అమర్ నాథ్, బి.దాస్, ఈశ్వర్, యాదగిరి పాల్గొన్నారు.

మిస్ హైనెస్ అందాల పోటీల కర్టెన్ రైజర్ కార్యక్రమం

నవతెలంగాణ-జూబ్లిహిల్స్



ప్రముఖ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ శ్రేయాస్ మీడియా ఆధ్వర్యంలో మిస్ హైనెస్ అందాల పోటీల కర్టెన్ రైజర్ కార్యక్రమం మంగళవారం జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 36లోని ఎఫ్ హౌజ్‌లో సందడిగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్యాషన్ షో ఉర్రూతలూగించింది. విభిన్నమైన వస్త్రాధారణతో ముద్దుగుమ్మలు ర్యాంప్‌పై హొయలొలికించారు. అందచందాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఇప్పటిదాకా సినిమా, లైఫ్‌స్టైల్ ఈవెంట్స్ మేనేజ్‌మెంట్ సంస్థగా పేరు సంపాదించుకున్న తాము, ఫ్యాషన్ రంగంలోకి అడుగిడుతున్నామని శ్రేయాస్ మీడియా అధినేత శ్రీనివాస్ తెలిపారు. ఈ ఏడాది మార్చిలో దుబాయ్ వేదికగా ఫైనల్స్ జరుగుతాయనీ దేశంలోని వివిధ నగరాలకు చెందిన మోడల్స్ ఈ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఫ్యాషన్‌షోకు సంబంధించిన క్రౌన్‌ను లాంచ్ చేశారు.



బీజేపీ ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నడిగొప్ప శ్రీనివాస్

నవతెలంగాణ-ముషీరాబాద్

భారతీయ జనతా పార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా నడిగొప్ప శ్రీనివాస్ నాయీ నియమితులయ్యారు. ఆయనను జిల్లా అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్ నియమించారు. ఈ సందర్భంగా రాంనగర్ డివిజన్ కార్పొరేటర్ రవి చారి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఓబీసీలను చైతన్యం చేస్తూ వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్, బీజేపీ ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ రమేష్ రామ్, రాంనగర్ డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



ముషీరాబాద్ సర్కిల్ 15 నూతన జీహెచ్ఎంసీ డీఎంసీగా నియమితులైన డాక్టర్ తిప్పర్తి యాదయ్య ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎంసీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-ముషీరాబాద్



ఇటీవల శాసన మండలి డిప్యూటీ చైర్మెన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన బండ ప్రకాష్‌ను టీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి పి.నారాయణ నేతృత్వంలో మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-ముషీరాబాద్

అంబర్‌పేటను నగరంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతా

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేటను నగరంలోనే అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మంగళవారం కాచిగూడ డివిజన్ పరిధిలోని కాశీరాం జీరా లైన్‌లో రూ.25 లక్షలతో చేపట్టిన డ్రయినేజీ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్, డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్‌తో కలిసితో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాదయాత్రగా పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సానుకూలంగా స్పందించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేసే పనులను చేస్తోంద న్నారు. పాదయాత్ర సందర్భంగా ప్రజలు కోరిన విధంగా వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. వర్షం లేదా వరద వచ్చినప్పుడు బస్తీ వాసుల ఇండ్లల్లోకి వస్తున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారంగా ప్రత్యేక వరద నీటి పైప్ లైన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ నిచ్చారు. ప్రజల విజ్ఞప్తి మేరకు వీధి మొదట్లో ఉన్న డంపింగ్ యార్డ్‌ను అక్కడి నుంచి వేరే చోటుకు మార్పి స్తానని తెలిపారు. అక్కడే ఉన్న సంబంధిత అధికారులకు, పై సమస్యలు తీర్చే విధంగా చర్యలు చేపట్టాలనీ, ఇప్పుడు కాశీరాం జీరా లైన్లో వేస్తున్న డ్రైనేజ్ పైప్ లైన్ పనులు పూర్తయిన వెంటనే, దానిపై రోడ్డు వేయాలని ఆదేశించా రు. ఈ సందర్భంగా తమ సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కరిస్తున్నందుకు కాశీరాం జీరాలైన్ వాసులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కాచి గూడ డివిజన్ అధ్యక్షులు ఎర్ర భీష్మ దేవ్, సీనియర్ నాయ కులు దాత్రిక్ నాగేందర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శి కె.సదా నందు, స్థానిక నాయకులు బబ్లు సింగ్, అంటో, మన్నే శ్రీనివాస్ యాదవ్, బద్దుల శ్రీకాంత్ యాదవ్, సచిన్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అర్చక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం మొదటి సారిగా అర్చక సంక్షేమ నిధి ఏర్పాటుచేయడం అభినందనీయమని అర్చక వెల్ఫేర్ బోర్డు సభ్యుడు కాండూరి కృష్ణమాచారి అన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్ అర్చక బోర్డు నూతన కమిటీని ప్రకటించారు. బోర్డు సభ్యులుగా చిలకమర్రి శరవణ కుమారాచార్యులు, ఉద్యోగ తరపున కాండూరి కృష్ణమాచారి, ధూప, దీప నైవేద్యం అర్చకుడు జక్కాపురం నారాయణస్వామిలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ తెలంగాణలో ఇప్పటి వరకు అర్చక వెల్ఫేర్ బోర్డు లేకపోవడంతో అర్చక, ఉద్యోగులకు వచ్చే ప్రయోజనాలు అందకుండా పోయాయన్నారు. రాష్ట్రంలోని అర్చకుల సమస్యలు తెలుసుకున్న సీఎం కేసీఆర్ నూతనంగా వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయడంతో ఇక ముందు సమస్యలు తీరుతాయన్నారు. బోర్డులో ప్రాతిని ధ్యం కల్పించినందుకు సీఎం కేసీఆర్‌కు మంత్రులు కేటీఆర్, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కేవీరమణాచారి, దేవాదాయశాఖ కమిషనర్ అనిల్ కుమార్, బోర్డు ఏర్పాటుకు సహకరించిన పరాశరం రవీంద్రాచారి, గంగు ఉపేంద్ర శర్మ, చింతపట్ల బదరీనాథాచార్యులుకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన బోర్డు మూడేండ్ల పాటు కొనసాగుతుందన్నారు. ఈ వెల్ఫేర్ బోర్డులో అర్చక ఉద్యోగుల కుటుంబాల సంక్షేమానికి వివిధ స్కీమ్స్, హెల్త్ కార్డు గ్రాట్యూటీ పెంపుదల, కాంట్రి బ్యూషనరీ బెనిఫిట్ వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా చూస్తామన్నారు. దేవదాయ శాఖర్, సీఎం కేసీఆర్ ప్రభుత్వ ప్రతిష్ట పెరిగే విధంగా కృషి చేస్తామన్నారు. బోర్డు మొదటి సమావేశం ఈ నెల 16వ తేదీన నవీన్ మిట్టల్ సమక్షంలో జరుగుతుందని తెలిపారు.

గురుకుల పాఠశాల హాస్టల్ కాలేజీ విద్యార్థుల మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లను పెంచాలి



నవతెలంగాణ-అడిక్‌మెట్

8 లక్షల మంది కాలేజీ గురుకుల పాఠశాల హాస్టల్ విద్యార్థుల మిస్ చార్జీలు, 16 లక్షల మంది విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను వెంటనే పెంచాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం విద్యానగర్ బీసీ భవన్ లో విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ వేముల రామకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు జీలపల్లి అంజి, పగిళ్ల సతీష్ అధ్యక్షతన 33 జిల్లాల విద్యార్థి సంఘం నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఐదేండ్ల క్రితం ఆనాటి ధరల ప్రకారం నిర్ణయించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్‌లే నేటికీ కొనసాగిస్తున్నారన్నారు. నిత్యావసర ధరలు మూడు రెట్లు పెరిగాయనీ, ఇలా పెరగడంతో హాస్టల్ గురుకుల పాఠశాల విద్యార్థులకు నాసిరకం ఆహారం పెడుతున్నారని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన ప్రభుత్వానికి రాకపోవడం దుర్మార్గం అన్నారు. సంబంధిత మంత్రులు, కమిషనర్లు ఒక్క రోజు కూడా హాస్టళ్లను సందర్శించి విద్యార్థుల సాధక బాధలు తెలుసుకోవడం లేదన్నారు. పోరాడకపోతే హాస్టళ్ల పరిస్థితి మెరుగుపడే అవకాశం లేదన్నారు. ఉద్యోగుల జీతాలు రెండుసార్లు పెంచారనీ, ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు మూడు రెట్లు పెంచారు కానీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల మిస్ చార్జీలు, స్కాలర్ షిప్‌లు పెంచకుండా అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో 295 బీసీ కాలేజీ హాస్టళ్లకు 321 బీసీ గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేదన్నారు. దొరల కార్లు తిరగడానికి ఫ్లైఓవర్లు, స్కైఓవర్స్‌ను రూ.వేల కోట్లు వెచ్చించి కడుతుంటే చదువుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించే విద్యార్థుల హాస్టల్లను బర్రెలదొడ్డి వలె ఉంచుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలేజీ హాస్టల్ విద్యార్థుల మిస్ చార్జీలను రూ.1500 నుంచి రూ.3 వేలకు పెంచాలనీ, పాఠశాల హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలను రూ.950 నుంచి రూ.2వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఫీజు బకాయిలు రూ.3,500 కోట్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అనంతయ్య, తిరుపతయ్య నిఖిల్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం భావి తరాల దిక్సూచి



- ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

నవతెలంగాణ-అడిక్‌మెట్

భారత రాజ్యాంగం భావి తరాల దిక్సూచి అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ వైద్య సేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలంగాణ షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ భవన్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, మాస్టారు జి,సంఘ అధ్యక్షులు సుదర్శన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సంఘాన్ని ప్రజల కోసం నడిపించాలన్నారు. చిన్న చిన్న సంఘాలు ఏర్పాటు అవడం వల్ల ఇబ్బందులు వస్తాయన్నారు. భావి తరాల దిచ్సూచి భారత రాజ్యాంగం అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును దుర్వినియోగం చేయవద్దని సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎన్నో అవమానాలు, బాధలు అనుభవించి ఎన్నో పుస్తకాలు చదివి మనకు ఎంతో పవిత్రమైన రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అలాంటి రాజ్యాంగంలో ఉన్న హక్కుల సాధన కోసం నిర్మోహమాటంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బస్తీలలో ఉండే పేద పిల్లలు పనికి కాదు బడికి వెళ్లాల్సిందిగా కోరారు. ప్రతి ఒక్కరూ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు డాక్టర్లు ఇంజినీర్లు కావాల్సిందిగా ఆకాంక్షించారు. ప్రతి తల్లిదండ్రులు కష్టపడి తమ పిల్లలను జ్ఞాన శిఖరాలను అధిరోహించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ ఉపాధ్యక్షులు రుద్రారం శంకర్, పరంజ్యోతి, దాసరి రవీందర్ దాసరి రవీందర్, కురుమ మహేందర్, అశోక్, సెల్వరాజ్, యాదగిరి, శివశంకర్, దర్గా కరుణాకర్, బాబు, తదితరులు పాల్గొన్నారు.



సామాజిక అంతరాల మీద తెలుగు గడ్డ మీద మొదట కలబడ్డ యోధుడు భాగ్యారెడ్డి వర్మ

- ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రొ.కాశీం

నవతెలంగాణ-ఓయూ

మూఢనమ్మకాలు, దేవదాసి, జోగినీ వ్యవస్థ లపై హైదరాబాద్ సంస్థానంలో మొట్ట మొదట పోరాడిన సామజిక యోధుడు భాగ్యరెడ్డి వర్మ అని ఓయూ తెలుగు విభాగం హెడ్ ప్రొ.కాశీం అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట ఓయూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భాగ్యోదయం పాఠం చెబుతూ కాశీం సార్ అన్నారు. స్వేచ్ఛ జేఏసీ, ఓయూ విద్యార్థి సంఘాల నిర్వహించారు. గత సెప్టెంబర్ నిజామాబాద్ లోని కోటగిరి టీచర్ మల్లికార్జున్ ఇదే పాఠాన్ని హై స్కూల్ లో బోధించి నందుకు, అందులో మూఢ నమ్మకాల మీద విద్యార్థులకు వివరంగా చెప్పడాన్ని జీర్ణించుకోని కొందరు వీహెచ్‌పీ, బీజేపీ మూర్ఖులు దుండగులు దాడి చేశారన్నారు. అతని మీద దాడి చేసిన నేపథ్యంలో అదే పాఠాన్ని నేడు ఓయూలో బహింగంగా బోధించామని విద్యార్థులు పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రాంతంలో 20వ శతాబ్దం ప్రారంభం వరకూ దళితులు హైదరాబాద్‌లో కూడా అంటరానితనాన్ని పాటించడం చాలా మూర్ఖంగా వ్యవహరిస్తున్నారన్నారు. చదువులకు దూరం చేశారనీ, అందుకే వీరికి చదువులకు పాఠశాలలు లేక, ఉన్నవని అందుకే వారికి సొంతంగా భాగ్య రెడ్డి వర్మ ఏర్పాటు చేసి తోడ్పాటు నందించాడన్నారు. ఈ కార్యక్రమంలో స్వేచ్ఛ జేఏసి నాయకులూ ఝాన్సీ, విజయ్ కుమార్, అధం రాజు, రషీద్ ద్రావిడ్, వహీద్, స్కై లాబ్ బాబు, శోభారాణి, ధనలక్ష్మి, అషధ వేణు, ఓయూ విద్యార్థి సంఘాలు నాయకులు ఆర్.ఎల్ మూర్తి, రవి నాయక్, ఆంజనేయులు, సత్య, ఉదయ్, అఖిల్, సుమంత్, రామటెంకి శ్రీను, ఆనంద్ శర్మ కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

విఠల్‌కు ఎన్టీఆర్ శ్రమశక్తి అవార్డు ప్రదానం గర్వకారణం

నవతెలంగాణ-బంజారాహిల్స్



సంఘసంస్కర్త, భారతీయ జీవిత బీమా సంస్థలు చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్‌గా సేవలందిస్తున్న కౌటికె విఠల్‌కు ఎన్టీఆర్ శ్రమశక్తి అవార్డును ప్రదానం చేయడం గర్వకారణం అని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ సభ్యులు తెలిపారు. మంగళవారం ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కౌటికె విఠల్‌కు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్సీ దయానంద్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ బాబురావు, గ్లోబల్ అధ్యక్షులు తంగుటూరి రామకృష్ణ మాట్లాడుతూ కౌటికె విఠల్ తన 23వ ఏట జీవిత బీమా ఏజెన్సీలో వృత్తిని ప్రారంభించి దేశంలోనే మొదటి స్థానాన్ని సంపాదించడం ఎంతో గొప్ప విషయమన్నారు. బీమా రంగంలో దేశంలోని ఉన్న ఏజెంట్లకు సలహాలు, సూచనలు, వ్యాపార మెలకువలు నేర్పుతూ ఎంతో గొప్ప స్థానాన్ని సంపాదించారని కొనియాడారు. ఇటీవల కాలంలో శృతిలయ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన ఎన్టీఆర్ శతజయాతి ఉత్సవంలో ఆయనకు సిల్వర్ క్రౌన్ తో పాటు ఎన్టీఆర్ శ్రమశక్తి బిరుదును ప్రదానం చేయడం గర్వకారణం అన్నారు. అలాంటి వ్యక్తిని అభినందించుకోవడం తమ బాధ్యతగా భావించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రపంచ ఆర్య వైశ్య మహాసభను మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 2002లో ప్రారంభించినట్టు తెలిపారు. దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం మహాసభ 50 దేశాలలో తమ కార్యకలాపాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ ఏడాది దుబాయిలో ఇంటర్నేషనల్ కన్వెన్షన్ పేరుతో భారీ సమావేశం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి రమణయ్య, కోశాధికారి రామారావు, ముఖ్య సలహాదారులు చింతల శ్రీనివాస్, మహాసభ ప్రతినిధులు నరసింహ గుప్తా, మల్లికార్జున్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణను బాధ్యతగా తీసుకోవాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



పర్యావరణ పరిరక్షణను బాధ్యత ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య సూచించారు. ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్ మెంట్ కౌన్సిల్ బృందం సోమవారం ఆర్.కృష్ణయ్యను కలిసి సంస్థ రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ మనిషి నిర్లక్ష్యం, ఉదాసీనత కారణంగా ప్రకృతి సహజ స్థితి కోల్పోయి విపత్తులకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విపత్తులను నిలువరించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్విరాన్ సంస్థ చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ కౌన్సిల్ గౌరవ అధ్యక్షులు ఉప్పల వెంకటేష్ గుప్త, వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.సి.హెచ్.రంగయ్య, సభ్యులు అవినాష్, సీనియర్ పాత్రికేయులు లక్ష్మణ్, టీవీ నటుడు టి.వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన విటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-ఓయూ

విటరన్స్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మంగళవారం నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డిలను తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. లాలాపేట్ ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో టేబుల్ టెన్నిస్ ఆటగాళ్లకు అవసరమైన కనీసం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతిరోజూ 65 మంది ఆటగాళ్లు టేబుల్ టెన్నిస్ ప్రాక్టీస్ చేస్తున్నారనీ, కొంతమంది టేబుల్ టెన్నిస్ నేర్చుకోవడానికి ఉత్సాహం చూపుతున్నారనీ, వీరికి అవసరమైన రెండు ప్రాక్టీస్ హాల్స్‌ను ఏర్పాటు చేయాలనీ, సందర్శకులు, ఆటగాళ్లకు ఎలాంటి ఇబ్బంది అసౌకర్యం కలగకుండా అవసరమైన టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని విన్నవించుకున్నారు. ఈ టేబుల్ టెన్నిస్ ఆటను యువతలో విస్తృత ప్రచారం చేసి ఆటను మరింత ఎక్కువ మందికి చేరే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. డిప్యూటీ మేయర్ స్పందిస్తూ టేబుల్ టెన్నిస్ ఆటకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సదుపాయాలను కల్పిస్తాననీ, టాయిలెట్స్ కూడా ఏర్పాట అయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో చీఫ్ కాటన్ కృష్ణ, సెక్రెటరీ విట్టల్ బేతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగుల సంఘం భవన స్థలాన్ని కేటాయించాలి

ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఎన్ పీ ఆర్ డి సభ్యుల వినతి



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
గాజుల రామారం సర్కిల్ పరిధి జగద్గిరిగుట్ట డివిజన్ ,మైసమ్మ నగర్‌లో సుమారు 150 కుటుంబాల వరకు దివ్యాంగులు ఉన్నారని తాము పడుతున్న బాధలను చూసి సంఘ భవన స్థలాన్ని కేటాయించాలని (ఎన్‌పిఆర్‌డి) మేడ్చల్ జిల్లా కార్యదర్శి జంగిటి మల్లేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానందకు (ఎన్‌పిఆర్‌డి) సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో. వికలాంగుల సంఘం నాయకులు ఆదర్శ్, కె అనంతం ,ఎం రాజు, ఎం శ్రీనివాస్, టి ,అంజు రాణి ,తదితరులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ ఆలయ 19వ వార్షికోత్సవం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని బాలయ్య నగర్ రేణుకా ఎల్లమ్మ ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దైవచింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆలయాల అభివృద్ధిలో ఎల్లవేళలా ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు మహమ్మద్ మక్సుద్ అలీ, ఎత్తరి మారయ్య, వేణు యాదవ్, మధు మోహన్, శశిధర్, రెహ్మాన్, ప్రభుదాస్, మహిళా అధ్యక్షరాలు సంధ్యా రెడ్డి మరియు తిరుపతి, నాగేష్, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ - కూకట్‌పల్లి
కూకట్‌పల్లిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు వి.ఎస్.ఎస్.సి.ఎస్.శర్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో, రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ క్యాలెండర్ 2023ని ఆవిష్కరించారు. ప్రస్తుతం భాషా పండితుల పదోన్నతుల సమస్య పరిష్కారం కొరకు సహకరించాలని ప్రధానోపాధ్యాయులు నరేందర్ రెడ్డిని కోరగా, ఆయన స్పందిస్తూ 20 ఏళ్లుగా ఈ సమస్య పరిష్కారం కాకుండా కోర్టుల చుట్టూ తిరుగుతూ అపరిష్కృతంగా ఉన్న సమస్య వెంటనే పరిష్కారం అవ్వాలని ఆకాంక్షిస్తూ తమ సహకారం అందిస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వి.ఎస్.ఎస్ శర్మ మాట్లాడుతూ ప్రస్తుతం పదోన్నతుల బదిలీల షెడ్యూల్ విడుదల ప్రక్రియ కొనసాగుతుండగా, అందులో భాషా పండితుల పదోన్నతులు కోర్టు కేసు ఉందన్న కారణంగా పక్కకు పెట్టిన సందర్భాన్ని గుర్తుచేస్తూ, పై అధికారులు భాషా పండితులకు కేసు పై ఉన్న స్టేని ఎత్తివేసినట్లయితే ఈ షెడ్యూల్లో భాషా పండితుల పదోన్నతులు చేసే అవకాశం ఉందని రాష్ట్ర సంచాలకులు శ్రీదేవసేన తెలియజేశారని, అదేవిధంగా స్టే వేకెట్ చేయుటకు ప్రభుత్వ పక్షాన మరియు సంఘ తరఫున పిటిషన్ వేయటం జరిగిందనిచ, మరోపక్క గత నెలలో వేణుగోపాల్ భాషా పండితుల పదోన్నతులపై ఉన్న కేసులను ఒకే బెంచిపైకి తీసుకురావాలని, తద్వారా త్వరగా వాదనలు జరిపి త్వరగా తీర్పు రావడానిక సులభంగా ఉంటుందని ఆదేశించిన నేపథ్యంలో, రకరకాల బెంచీలపై ఉన్న కేసులను ఒకే బెంచ్ పైకి తెచ్చే సంఘం పనిచేస్తుందని తెలియజేశారు.

ఈ ప్రక్రియకి వారం రోజులు సమయం పట్టవచ్చు అని అడ్వకేట్ తెలియజేశారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గత 2017 ప్రపంచ తెలుగు మహాసభలలో భాషా పండితులకు అనేకమైన సమస్యలు ఉన్నాయని, వాటిని పూర్తి చేస్తామని సభాముఖంగా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సీఎం హామీ మేరకు త్వరితగతిన భాషా పండితులకు పదోన్నతులు కల్పించాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి బి.స్వప్న, సీనియర్ భాషా పండితులు చంద్రశేఖర్, జిల్లా సహాధ్యక్షులు కృష్ణ గౌడ్, జిల్లా సలహాదారులు మాణిక్యం, జిల్లా కార్యదర్శులు సాయి గీతిక, పాఠశాల ఉపాధ్యాయులు నజీముద్దీన్ మల్లారెడ్డి సురేష్, పి.నర్సింహులు, గాయత్రి, మంజుల, రాణి, గీతాభవాని, డార్కస్ మేడం, శాంతి స్వరూపిణి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో
ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గివుం డాలని బేగంపేట్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జీ.శంకర్‌రాజు తెలిపారు. మంగళవారం సికింద్రాబాద్ సిక్‌విలేజ్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా నారాయణగూడ విట్టలవాడిలోని ఫిట్ జీ వరల్డ్ స్కూల్‌లో సైతం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. నిబంధనలు పాటించకపోవడంతో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై వివరించారు. విద్యార్థులు అడిగిని ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. ఈ సమావేశంలో ఎస్ఐ జ్యోతి, హెడ్‌కానిస్టేబుళ్లు వీరమణి, పద్మావతి, అబ్దుల్ మజీద్ ఖాన్, చిరంజీవి ఫిట్ జీ వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ జీ.రాంగోపాల్, వైస్‌ప్రిన్సిపాల్ నూర్జహాన్, పీ.మాధురితో పాటు 200మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీర మరణం పొందిన సైనికులకు నివాళులు



నవతెలంగాణ-కూకట్‌పల్లి
పుల్వామా దాడిలో వీర మరణం పొందిన భారత సైనికులకు, తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా, మోతి నగర్, ఈ సేవ వద్ద పూల మాల వేసి నివాళులు అర్పించిన మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్ కోడిచెర్ల, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కాపు కాసి మనల్ని రక్షించే భారత సైనికులనీ, ఫిబ్రవరి 14న పుల్వామా దాడిలో ఉగ్ర మూకలు చేసిన దొంగ దాడిలో 40 మంది మన సైనికుల విరమరణం మరువలేనిదని, వారి త్యాగాన్ని దేశ ప్రజలంతా నేడు స్మరించుకోవాలన్నారు.దేశ మాజీ కేంద్ర మంత్రి వర్యులు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్ లో గొంతెత్తిన బీజేపీ నాయకురాలు, తెలంగాణ చిన్నమ్మ గా పిలిచే సుష్మా స్వరాజ్ జయంతి నీ, గాని వర్ధంతి నీ గాని రాష్ట్ర ముఖ్యమంత్రి పూల మాల వేసి నివాళులు అర్పించిన దాకలాలు లేవన్నారు, నాడు పార్లమెంట్‌లో ముక్కు పచ్చలారని 1200 మంది విద్యార్థులు ఆత్మ బలిదానం చేసుకున్నారని తెలంగాణ ప్రజలకు సొంత రాష్ట్ర ఇవ్వాలని, నాటి యూ పీ ఏ ప్రభుత్వాన్ని నిలదీసిన సుష్మ స్వరాజ్ రాష్ట్ర నిర్మాణం లో కీలక పాత్ర పోశించారని ఆమెకు తగిన గౌరవం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ ఉపాధ్యక్షులు రమేష్ నాయర్ , శోభా రాజన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్ర స్వామి , భాస్కర్ , ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలాకి కిషోర్ , సతీష్ చారి, మల్లేష్ యాదవ్ , శ్రీకాంత్ , యోగేష్ , అనిల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి



నవతెలంగాణ-శామీర్‌పేట
మూడు చింతలపల్లి మండలం, కేశవాపూర్ గ్రామ సర్పంచ్ బుడిగే ఇస్తారి మంగళవారం మంత్రి మల్లారెడ్డి ని ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గ్రామములోని వైకుంఠ దామం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు అలాగే అంతర్గత సిసి రోడ్ల నిర్మాణమునకు పది లక్షల రూపాయలు మొత్తం 20 లక్షల రూపాయల నిధులు పంచాయతీరాజ్ ఫండ్ మంజూరు చేశారు. గ్రామం అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రికి గ్రామ ప్రజల తరఫున గ్రామ సర్పంచ్ బుడిగే ఇస్తారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలాపురం రామ్ రెడ్డి, తిమ్మాపురం ఉపేందర్ గౌడ్, గతదితరులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా మ్యాన్‌హోల్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
అధికారుల నిర్లక్ష్యం ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపం రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ ప్రజల పాలిట శాపంగా మారింది. గత 15 రోజులుగా ప్రదగిరి నగర్ ప్రధాన రహదారిపై మ్యాన్ హెూల్ పూర్తిగా కుంచిన్నుకుపోయి ప్రమాదాలకు నెలవుగా మారింది. రాత్రి వేళల్లో వాహనదారులు పాదాచారులు ఇప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు .అధికారుల ,ప్రజాప్రతినిధుల దృష్టికి వెళ్లినప్పటికీ కూడా సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వృద్ధులు పడుతున్న బాధలు వర్ణనతీతమనీ తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మ్యాన్ హెూల్ పైకప్పు వేయించాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని స్థానికులు హెచ్చరించారు.
జగద్గిరిగుట్ట4



ఇరుముడితో శ్రీశైలంకు బయలుదేరిన శివ స్వాములు



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం నల్లగుట్ట శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానం (చిన్న శ్రీశైలం) వద్ద ఆలయ చైర్మన్ మరియు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శివ స్వాములు 41 రోజులు దీక్ష పూర్తి చేసుకుని శ్రీశైలం దర్శనానికి బయలుదేరుతున్న సందర్భంగా శివ స్వాములకు మరియు భక్తులకు జిహెచ్ఎంసి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్ , విజయ రెడ్డి, పోలే శ్రీకాంత్, దుండిగల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు రెహమాన్, సాయి ప్రతాప్, రాజారావు, యాదిలాల్, కృష్ణయాదవ్ పాల్గొన్నారు.

కాటేపల్లి జనార్ధన్ రెడ్డికి టీఎస్‌టీయూ మద్దతు



నవతెలంగాణ-సిటీబ్యూరో
తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్(టీఎస్‌టీయూ) రాష్ట్ర సంఘం మహబూబ్ నగర్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల పీఆర్‌టీయూ తెలంగాణ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా, ప్రధాన కార్యదర్శి రాజరెడ్డి, హైదరాబాద్ హెడ్ క్వార్టర్ సెక్రెటరీ సయ్యద్ రహమతుల్లాలు ఒక ప్రకటనలో తెలియజేశారు. కాటేపల్లి జనార్ధన్ రెడ్డి ఉపాధ్యాయ నాయకునిగా, రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేసి ఉపాధ్యాయుల సమస్యలు ఎన్నో పరిష్కరించాడన్నారు. కాటేపల్లి చాలా నిరాడంబరుడని, ఎవరు ఎటువంటి సమస్య చెప్పినా సంఘాలకు అతీతంగా సమస్యను తీరుస్తారని చెప్పారు. చాలా మంచి వ్యక్తిత్వం ఉన్న జనార్ధన్ రెడ్డికి ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఎంతో అనుభవం ఉందని, ఇప్పుడు వెలుబడిన అన్ని జీవోల వెనక కాటేపల్లి జనార్ధన్ రెడ్డి పాత్ర గణనీయంగా ఉందని వారు తెలియజేశారు. కార్యక్రమంలోకాటేపల్లి జనార్ధన్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెడ్డి అంజి రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శ్రీ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అటవీ అధికారుల రాష్ట్ర స్థాయి క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్
కుతుబుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో అటవీ అధికారుల రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలు మంగళవారం దూలపల్లిలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీలో ప్రారంభమయ్యాయి. నేటి నుండి రెండు రోజులపాటు జరిగే క్రీడలలో చార్మినార్, భద్రాద్రి, రాజన్న, యాదాద్రి, జోగులాంబ, బాసర, కాళేశ్వరం అటవీ సర్కిల్లకు చెందిన వివిధ జిల్లాల నుండి వచ్చిన అటవీ అధికారులు పాల్గొన్నారు.



అటవీ క్రీడల ప్రారంభోత్సవానికి అటవీ దళాల అధిపతి అటవీ ప్రధాన ముఖ్య సంరక్షణాధికారి రాకేశ్ మోహన్ డోబ్రియాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని, నిత్యం చేసే పనుల నుండి అటవీ ఉద్యోగులకు క్రీడలు వెసులుబాటుని స్తాయని, ప్రతీ ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో పాల్గొని ఈ క్రీడలను మంచి జ్ఞాపకంగా గుర్తుండిపోయేలా చేయాలని అన్నారు. ప్రతీ రెండు సంవత్సరములకు ఒకసారి నిర్వహించే ఈ క్రీడలను వివిధ పరుగు పందేలు, లాంగ్ జంప్, వెయిట్ లిఫ్టింగ్, డిస్కస్ త్రో, క్యారమ్స్, చెస్, రైఫిల్ షుటింగ్, బ్యాడ్మింటన్, కబడ్డీ, క్రికెట్ మొదలగు అంశాలలో పురుషులు, మహిళల విభాగాలలో నిర్వహిస నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ అకాడమీ సంచాలకులు ఎల్యుసింగ్ మేరు, అటవీ శాఖ ఉన్నతాధికారులు, ఎం సి పర్గెయిన్, జి చంద్రశేఖర రెడ్డి, సునీత భగవత్, సోనీ బాలా దేవి, వినోద్ కుమార్, రామలింగం, రమేశ్, సైదులు, భీమా నాయక్, శివాని డోగ్రా, వివిధ జిల్లాల అటవీ అధికారులు, డివిజనల్ అధికారులు, అకాడమీ అధికారులు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన క్రీడాకారులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



- **మెడిటెక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్**

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట
పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించినప్పుడే ఆస్పత్రులు మనుగడ సాధిస్తాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి బీరప్ప నగర్ ప్రధాన రహదారి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన "మెడిటెక్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'న ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, ఆస్పత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు చేయడం శుభసూచకమని తెలిపారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆస్పత్రి నిర్వాహకులకు సూచించారు . తన వంతు సహకారాలు అందజేస్తారని తెలిపారు .మెడిటెక్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండి. డాక్టర్ గోపికృష్ణ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట ప్రాంతంలో సాధారణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈ ప్రాంతంలో సుమారు 40 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అత్యవసర చికిత్స కోసం దూరప్రాంతాలకు వెళుతున్నారని తెలుసుకొని సేవా దృక్పథంతో ఈ ఆస్పత్రి ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. కడుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ శాసనసభ్యులు కుడుదుల నగేష్, కార్పొరేటర్లు కొలుకుల జగన్ ,రావుల శేషగిరి, జూపల్లి సత్యనారాయణ ,మంత్రి సత్యనారాయణ మాజీ కార్పొరేటర్లు గుడిమెట్ల సురేష్ రెడ్డి, మాధవరం రంగారావు, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్. యోగేష్, డాక్టర్ ఎస్ .అర్చన, తోపాటు ఆసుపత్రి సలహాదారులు నవ్య ప్రభాకర్ రావు, మున్నూరు కాపు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి శ్రీనివాస్, ఆవుచెర్ల లక్ష్మీనారాయణ. స్థానిక నాయకులు గుజ్జుల పాపిరెడ్డి సయ్యద్ రషీద్, వేణు యాదవ్,.ప్రజా ప్రతినిధులు, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్యూటీ పార్లర్ ముసుగులో అసాంఘిక కార్యకలాపాలు

నవతెలంగాణ - కూకట్‌పల్లి
కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలో స్పా సెంటర్ కేంద్రం ముసుగులో వ్యభిచారం నిర్వహిస్తున్న లావిష్ స్పా కేంద్రం గుట్టు రట్టయింది. కూకట్‌పల్లి సీఐ నర్సింగ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబరాబాద్ మరియు కూకట్‌పల్లి పోలీసులకు వచ్చిన పక్కా సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం 6గంటల సమయంలో భాగ్యనగర్ కాలనీలోని సాయికృష్ణ అపార్ట్‌మెంట్‌లోని, రెండవ అంతస్తు ఫ్లాట్ నంబర్ 201లో లావిశ్ బ్యూటీపార్లర్ మరియు వెల్‌నెస్ పేరిట నిర్వహించబడుతున్న స్పా కేంద్రంలో వ్యభిచారం జరుగుతున్నట్లుగా వచ్చిన పక్కా సమాచారం మేరకు స్పా కేంద్రంలో దాడి చేసి తనిఖీలు నిర్వహించగా, గాజులరామారంలో నివాసం ఉండే స్పా కేంద్రం యజమాని వెంకట నరసింహరాజును, అలాగే స్పా కేంద్రంలో థెరపిస్టులుగా పనిచేస్తున్న ముగ్గురు యువతులను, మరియు కస్టమర్‌గా వెళ్లిన నారాయణ విశ్వనాథ్‌లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని, స్పా సెంటర్‌లో 5 స్మార్ట్ ఫోన్స్, మూడు కండోమ్స్, రూపాయలు 11 వందలు, రూమ్ తాళాలు, పేటీఎం స్కానర్, డీవీఆర్, ఒక ద్విచక్రవాహనం స్వాధీనపరుచుకున్నట్లుగా కూకట్‌పల్లి సిఐ తెలిపారు.

రోడ్డు మరమ్మతు చేయండి

నవతెలంగాణ - కూకట్‌పల్లి
కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్‌పల్లి డివిజన్ హైటెన్షన్ లైన్ రోడ్ సాయిబాబానగర్ నుండి పాపారాయుడు నగర్, వడ్డెపల్లి ఎన్‌క్లేవ్ వరకు రోడ్డు పూర్తిగా గుంతలమయమై, గతుకుల రోడ్డులో ప్రయాణిస్తూ వాహనదారులు గతి తప్పి ప్రమాదాల బారిన పడుతూ, గాయాల పాలై ఆస్పత్రుల్లో డబ్బు ఖర్చు చేసుకుంటున్నారు. కూకట్‌పల్లి నుండి జగద్గిరిగుట్టవైపు నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉండే ఈ సీసీ రోడ్డు వేసి ఎక్కువ కాలం కూడా కాలేదు. జీహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల అవినీతి వెరసి నాసిరకం రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఒక్క వర్షాకాలంలో పూర్తిగా గతుకులమయం కావడం వాహనదారులకు శాపంగా పరిణమించింది. గతంలో నూ ఈ సమస్యపై పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికీ, అధికారుల్లోను ఎలాంటి స్పందన లేకపోవడం, అలాగే ఈ రహదారిలో నిత్యం ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణిస్తున్నప్పటికి రోడ్డు దుస్థితి చూసీ చూడనట్టుగా వ్యవహరించడం, మరమ్మతులకు నోచుకోలేకపోవడం వలన స్థానిక ప్రజలు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్థానిక ప్రజాప్రజా ప్రతినిధులు, సంబంధిత జీహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



18 రోజులు 22 మ్యాచులు

- ఆరంభ మ్యాచ్‌లో ముంబయి, గుజరాత్ ఢీ
- మార్చి 26న డబ్ల్యూపీఎల్ ఫైనల్
- మహిళల ప్రీమియర్ లీగ్ 2023 షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ-ముంబయి

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ఆరంభ సీజన్ దిశగా అన్ని పనులు శరవేగంగా సాగుతు న్నాయి!. వరుసగా ఫ్రాంచైజీల వేలం, క్రికెటర్ల వేలం ముగించిన భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ).. తాజాగా అరంగేట్ర సీజన్ షెడ్యూల్ విడుదల చేసింది. 18 రోజుల పాటు సాగనున్న డబ్ల్యూపీఎల్ తొలి సీజన్‌లో 22 మ్యాచులు జరుగనున్నాయి. మార్చి 4న ముంబయి ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్ లీగ్ ఆరంభ మ్యాచ్‌లో తలపడనుండగా.. మార్చి 26న డబ్ల్యూపీఎల్ టైటిల్ పోరు జరుగనుంది. ఈ మేరకు బీసీసీఐ మహిళల ప్రీమియర్ లీగ్ 2023 షెడ్యూల్ విడుదల చేసింది.

డబుల్ హెడర్స్

మహిళల ప్రీమియర్ లీగ్ మ్యాచులన్నీ ముంబయిలోనే నిర్వ హిస్తున్నారు. డివై పాటిల్ స్టేడియం, బ్రబౌర్న్ స్టేడియం (క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా)లో 22 మ్యాచులు జరుగు తాయి. నాలుగు రోజులు డబుల్ హెడర్స్ ఉండనున్నాయి. డబుల్ హెడర్స్ రోజు తొలి మ్యాచ్ మధ్యాహ్నం 3.30 గంటలకు ఆరంభం కానుండగా.. రెండో మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవనుంది.

ఇదీ ఫార్మాట్

మహిళల ప్రీమియర్ లీగ్ ఆరంభ సీజన్‌లో ఐదు జట్లు టైటిల్ కోసం పోటీపడుతున్నాయి. ముంబయి ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూర్, ఢిల్లీ క్యాపిటల్స్, యూపీ వారియర్స్‌లు గ్రూప్ దశలో డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో తలపడనున్నాయి. గ్రూప్ దశలో 20 మ్యాచులు ముగిసిన అనంతరం అగ్రస్థానంలో నిలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు అర్హత సాధిస్తుంది. గ్రూప్ దశలో 2, 3వ స్థానాల్లో నిలిచిన జట్లు రెండో ఫైనల్ బెర్త్ కోసం ఎలిమినేటర్‌లో పోటీపడతాయి. గ్రూప్ దశ చివరి మ్యాచ్ యూపీ వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ (మార్చి 21) మధ్య జరుగనుండగా.. ఎలిమినేటర్ పోరు మార్చి 24న జరుగుతుంది. ఫైనల్‌కు ముందు రోజు విరామం ఇచ్చారు. బ్రబౌర్న్ స్టేడియం, డివై పాటిల్ స్టేడియాలు గ్రూప్ దశలో మ్యాచుల వారీగా ఐదు జట్లకు రొటేషన్ పద్ధతిలో ఆతిథ్య మైదానంగా వ్యవహరించనున్నాయి.

హైదరాబాద్ ఎఫ్‌సీ గెలుపు

ఎటికె మోహన్ బగాన్‌పై 1-0తో విజయం

హైదరాబాద్: ఇండియన్ సూపర్ లీగ్‌లో హైదరాబాద్ ఎఫ్‌సీ జోరు కొన సాగుతోంది. మంగళవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో ఎటికె మోహన్ బగాన్‌పై హైదరాబాద్ ఎఫ్‌సీ 1-0తో గెలుపొందింది. ప్రథ మార్థంలో గోల్ లేకుండా ముగియగా.. ద్వితీయార్థంలో చివర్లో హైదరాబాద్ ఎఫ్‌సీ స్టార్ స్ట్రయికర్‌ను బరిలో నిలిపింది. సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన ఒగ్బాచే 86వ నిమిషంలో మెరుపు గోల్ కొట్టాడు. ఒగ్బాచే గోల్‌తో 1-0 ఆధిక్యం సాధించిన హైదరాబాద్ సీజన్‌లో 12వ విజయం నమోదు చేసింది. 18 మ్యాచుల్లో 12 విజయాలతో హైదరాబాద్ ఎఫ్‌సీ ఐఎస్ఎల్ పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది.



హెచ్‌సీఏకు ఏక సభ్య కమిటీ

- వివాదాలు, ఎన్నికల పర్యవేక్షణ బాధ్యత
- విశ్రాంత జస్టిస్ నాగేశ్వర రావు నియామకం

హెచ్‌సీఏపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు





ఎట్టకేలకు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) ఎన్నికలు జరుగనున్నాయి. అజహార్, విజయానంద్‌లకు చెక్ పవర్ తొలగించిన సుప్రీంకోర్టు.. గతంలో నియమించిన పర్యవేక్షణ కమిటీని సైతం రద్దు చేసింది. భారత ఒలింపిక్ సంఘం ఎన్నికలను పర్యవేక్షించిన సుప్రీంకోర్టు మాజీ జస్టిస్ ఎల్. నాగేశ్వర రావుకు హెచ్‌సీఏ వివాదాల పరిష్కారం, ఎన్నికల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏక సభ్య కమిటీకి జస్టిస్ ఎల్. నాగేశ్వరరావును నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

నవతెలంగాణ-న్యూఢిల్లీ

ఎట్టకేలకు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)లో ప్రతిష్టంభనకు ముగింపు పడనుంది!. హైదరాబాద్ క్రికెట్ సంఘంలో ఎన్నికైన పాలక మండలి ఆట అభివృద్ధిని పక్కనపెట్టి రాజకీయాల్లో మునిగిపోవటంతో వ్యవస్థను చక్కదిద్దేందుకు సుప్రీంకోర్టు పర్యవేక్షణ కమిటీని నియమించింది. హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్లే కాస్త నయం అనిపించేలా సాగిన పర్య వేక్షణ కమిటీని తాజాగా సుప్రీంకోర్టు రద్దు చేసింది. హైదరాబాద్ క్రికెట్‌లో సంస్థాగతంగా కొనసాగుతున్న వివాదాలకు పరిష్కారం చూపటంతో పాటు నూతన ఆఫీస్ బేరర్ల ఎన్నిక ప్రక్రియను పర్యవేక్షించాల్సిందిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నాగేశ్వర రావును సుప్రీంకోర్టు ఆదేశించింది. హెచ్‌సీఏ వర్సెస్ చార్మినార్ క్రికెట్ క్లబ్ కేసు మంగళవారం విచారణకు వచ్చింది. జస్టిస్ ఎస్‌కె కౌల్, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ అరవింద్ కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది.

పర్యవేక్షణ కమిటీ రద్దు

హైదరాబాద్ క్రికెట్ సంఘంలో ఎన్నికైన ఆఫీస్ బేరర్లు అంతర్గత కుమ్ములాటలతో నిత్యం కోర్టు గడప తొక్కుతూ ఆటను నిర్లక్ష్యం వహించారు. దీనిపై ఆగ్రహం చెందిన సుప్రీంకోర్టు గతంలో నలుగురు సభ్యులతో కూడిన పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసింది. హెచ్‌సీఏ అపెక్స్ కౌన్సిల్ కంటే దారుణంగా పర్యవేక్షణ కమిటీ పని చేసింది. కమిటీలో ఏ ఇద్దరు ఓ అంశంపై ఏకీభవించని పరిస్థితి. సుప్రీంకోర్టు అప్పగించిన బాధ్యతలను విస్మరించి.. ఇతర అంశాల్లో హెచ్‌సీఏకు సిఫారసులు చేయటం సుప్రీంకోర్టుకు ఆగ్రహం కలిగించింది. హెచ్‌సీఏలో సమస్యలను సద్దుమణిగేలా చేసేందుకు మరో 13 వారాల గడువు కోరిన పర్యవేక్షణ కమిటీ సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఇంతకాలం హెచ్‌సీఏ ఉద్యోగులకు జీతాల చెల్లింపులు, ఇతర అవసరాలకు అజహరుద్దీన్, విజయానంద్‌లకు ఇచ్చిన చెక్ పవర్‌ను సైతం సుప్రీంకోర్టు రద్దు చేసింది.


ఏకసభ్య కమిటీ

హెచ్‌సీఏ పాలక మండలి, పర్యవేక్షణ కమిటీ గడువు (మూడు నెలలు) ముగియటంతో ప్రస్తుతం హెచ్‌సీఏలో మాజీల పాలన సాగుతుందని సీనియర్ న్యాయవాది జయంత్ భూషణ్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. హెచ్‌సీఏలో తరచుగా తలెత్తుతున్న వివాదాలు, సమస్యలకు పరిష్కారం చూపేందుకు ఎన్నికల ప్రక్రియలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకు విశ్రాంత న్యాయమూర్తి ఎల్.నాగేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించటం మంచిదని మరో సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవె ధర్మాసనానికి సూచించారు. 'జస్టిస్ నాగేశ్వరరావు పర్యవేక్షణ అవసరమైతే.. ఆయన పర్యవేక్షణలో ఎలక్టోరల్ కాలేజ్‌ను (హెచ్‌సీఏ ఎన్నికల్లో ఓటు వేసే సభ్యులు) ఉంచుదాం. ఆయన పర్యవేక్షణలో జరిపిద్దాం. మరి, అందుకు జస్టిస్ రావు సుముఖంగా ఉన్నారా? ఆయన సుముఖత ఎవరైనా తెలుసుకున్నారా? అని జస్టిస్ కౌల్ అడిగారు. అందుకు అడ్వకేట్ జయంత్ భూషణ్ స్పందిస్తూ.. 'ఒకవేళ పర్యవేక్షణ కమిటీలో ఇతర సభ్యులు ఉంటే అందులో పని చేసేందుకు జస్టిస్ రావు సిద్ధంగా లేరు. ఒకవేళ ఏకసభ్య కమిటీ అయితే పని చేసేందుకు ఆయన సిద్ధంగా ఉన్నారు' అని ధర్మాసనంతో తెలిపారు.

దీంతో రిటైర్డ్ జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు ఏక సభ్య కమిటీ పర్యవేక్షణలో హెచ్‌సీఏ వివాదాలు, ఎన్నికల ప్రక్రియ ముగియాలని త్రి సభ్య ధర్మాసనం ఆదేశించింది. మాజీ అధ్యక్ష, కార్యదర్శుల చెక్ పవర్ రద్దు చేశాం. పూర్తి అధికారం ఏక సభ్య కమిటీకి అప్పగించాం. అంతమాత్రాన, భారం అంతా ఆయనపై మోపవద్దు. హెచ్‌సీఏ యంత్రాంగం ఈ ప్రక్రియలో జస్టిస్ రావుకు అవసరమైన సహాయం అందించాలి. ఏక సభ్య కమిటీ ఆర్థిక వ్యవహారాలను సైతం హెచ్‌సీఏ చూసుకుంటుందని ధర్మాసనం పేర్కొంది. ఈ విషయంలో విచారణను మార్చి 2కు వాయిదా వేసింది. అయితే, ఆ రోజు ఏక సభ్య కమిటీ అంశంలో జస్టిస్ ఎల్. నాగేశ్వరరావుకు ఏమైనా అభ్యంతరాలు, సందేహాలు ఉంటే నివృత్తి చేసేందుకు మాత్రమే పరిమితం కావాల్సి ఉంటుందని, ఇతర ఏ అంశాలను ధర్మాసనం వినబోదని స్పష్టం చేశారు.

ఐఓఏను చక్కదిద్దిన వ్యక్తి

భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) పలు వివాదాలు, సమస్యలు ఎదుర్కొని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నుంచి నిషేధం ఎదుర్కొనే ప్రమాదంలో పడిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో ఐఓఏ నూతన రాజ్యాంగం, ఎన్నికల ప్రక్రియ, ఎలక్టోరల్ కాలేజ్ బాధ్యతలను సుప్రీంకోర్టు జస్టిస్ ఎల్. నాగేశ్వరరావుకు అప్పగించింది. ఐఓఏలో వివాదాలకు ముగింపు పలికిన జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు ఇప్పుడు అదే తరహాలో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)ను చక్కదిద్దేందుకు ఇక్కడికి రానున్నాడు.



దేశంలో క్రీడా సంఘాలు ఆటలను వదిలేసి న్యాయ స్థానాల చుట్టూ తిరగటం దుర దృష్టకరం. హెచ్‌సీఏలో నెలకొన్న ప్రతిష్టంభన వీడి, ఎన్నికలు జరగాలి. సుప్రీంకోర్టు ప్రధాన లక్ష్యం అదే. అయితే, ఆ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించటం ఎలా అనేది ప్రశ్న. అందుకు జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు తగిన వ్యక్తి. ఈ అంశంలో ఆయన సిద్ధహస్తులు. హెచ్‌సీఏ సమస్యలకు పరిష్కారం చూపేందుకు జస్టిస్ ఎల్.నాగేశ్వరరావుతో ఏకసభ్య కమిటీ ఏర్పాటు చేస్తున్నాం

- సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం

జోరు కొనసాగేనా?

నేడు వెస్టిండీస్‌తో భారత్ ఢీ
ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్



కేప్‌టౌన్ (దక్షిణాఫ్రికా): ఆరంభ మ్యాచ్‌లో దాయాది పాకిస్థాన్‌పై ఏకపక్ష విజ యం, మహిళల ప్రీమియర్ లీగ్‌లో కోట్ల వర్షం ఉత్సాహంలో ఉన్న భారత మహిళల క్రికెట్ జట్టు.. నేడు మరో సవాల్ కు సిద్ధమైంది. ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ గ్రూప్-2 దశలో నేడు వెస్టిండీస్‌తో భారత్ తలపడనుంది. వెస్టిండీస్‌తో గత ఐదు మ్యాచుల్లో ఓలమెరుగని టీమ్ ఇండియా నేడు కేప్‌టౌన్‌లో అదే రికార్డు కొనసాగిం చేందుకు చూస్తుంది. గత మ్యాచ్‌లో అనారోగ్యంతో బెంచ్‌కు పరిమితమైన స్టార్ బ్యాటర్ స్మృతీ మంధాన నేడు కరీబియన్ అమ్మాయిలపై బ్యాట్ ఝులి పించేందుకు సిద్ధమవుతోంది. ఒత్తిడితో కూడిన పాకిస్థాన్ మ్యాచ్‌లో టీమ్ ఇండియా ఛేదన విమర్శకుల మెప్పు పొందింది. జెమీమా రొడ్రిగస్, రిచా ఘోష్, షెఫాలీ వర్మలు రాణించారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ నుంచి జట్టు మెగా ఇన్నింగ్స్ ఆశిస్తోంది. దీప్తి శర్మ, రాధ యాదవ్ బంతితో గొప్ప ఫామ్‌లో ఉన్నారు. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో భారత్ పటిష్టంగా కనిపిస్తోంది. హేలే మాథ్యూస్, కాంప్‌బెలె, ఫ్లెచర్‌లు వెస్టిండీస్‌కు కీలకం కాను న్నారు. నేడు సాయంత్రం 6.30 గంటలకు భారత్, వెస్టిండీస్ ప్రపంచకప్ మ్యాచ్ ఆరంభం కానుంది.

రెండో టెస్టుకు శ్రేయస్

ఫిట్‌నెస్ సాధించిన బ్యాటర్



ముంబయి : పిట్‌నెస్ సమస్యలతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తొలి టెస్టుకు దూరమైన టీమ్ ఇండియా మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ రెండో టెస్టుకు అందుబాటులో ఉండ నున్నాడు. బెంగళూర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీలో నిపుణుల పర్యవేక్షణలో ఫిట్‌నెస్‌పై దృష్టి నిలిపిన అయ్యర్.. ఫిబ్రవరి 17 నుంచి న్యూఢిల్లీలో ఆరంభం కానున్న రెండో టెస్టుకు తిరిగి జట్టులోకి వచ్చాడు. ఈ మేరకు బీసీసీఐ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. శ్రేయస్ అయ్యర్ గైర్హాజరీలో ఆస్ట్రేలియాతో నాగ్‌పూర్ టెస్టులో సూర్యకుమార్ యాదవ్ అరంగేట్రం చేశాడు. అయ్యర్ పునరాగమనంతో ఢిల్లీ టెస్టులో సూర్యకుమార్ బెంచ్‌కు పరిమితం కావాల్సి ఉంటుంది. భారత్‌కు ఏడు టెస్టులు ఆడిన అయ్యర్ 56.72 సగటుతో 624 పరుగులు చేశాడు. స్పిన్‌పై ఎదురుదాడి చేయటం అయ్యర్ ప్రధాన బలం. ఆసీస్‌తో సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ కీలకం కానున్నాడు.

మగవాళ్ళ బాధలను చూపించే సినిమా



హీరో శర్వానంద్‌తో 'హ్యాష్‌టాగ్ మెన్ టూ' చిత్ర బృందం

నరేష్ అగస్త్య, బ్రహ్మాజీ, హర్ష చెముడు, సుదర్శన్, మౌర్య సిద్ధవరం, రియా సుమన్, ప్రియాంక శర్మ తదితరులు ప్రధాన తారాగణంగా నటించిన చిత్రం 'మెన్ టూ'. లాన్‌థ్రెన్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై శ్రీకాంత్ జి.రెడ్డి దర్శకత్వంలో మౌర్య సిద్ధవరం ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర టీజర్‌ను హీరో శర్వానంద్ లాంచ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'ప్రొడ్యూసర్, హీరో మౌర్యకి కంగ్రాజులేషన్స్. 'రణరంగం' సినిమాలో ఇద్దరం కలిసి నటించాం. ప్రతి స్టెప్ నాకు చెప్పేవాడు. తను ప్రొడ్యూస్ చేస్తున్నానని చెప్పినప్పుడు ఎందుకు ప్రొడక్షన్ అని చెప్పా. అతను స్క్రిప్ట్ నచ్చి సినిమా చేశాడు. యంగ్‌స్టర్స్ కొత్తగా ఇలా చేస్తుంటే బాగా అనిపించింది. మౌర్య తండ్రి కూడా చాలా హెల్ప్ చేశారు. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ప్రొడ్యూసర్‌గా కూడా మౌర్య సక్సెస్ అయ్యాడని, బిజినెస్ బాగా జరిగిందని విన్నా' అని తెలిపారు. 'ఏదో ఆడవాళ్లని తక్కువ చేసి చూపించాలనే ఉద్దేశంతో చేసిన సినిమా కాదు. లేడీస్ వల్ల జెంట్స్ ఎంత బాధపడుతున్నారు.. వాళ్ల వల్ల వచ్చే సమస్యలను జెన్యూన్‌గా చూపించే ప్రయత్నం చేశారు. మగవాళ్ల బాధలను చూపించే చిత్రం. జెంట్స్‌కే కాదు.. లేడీస్‌కి కూడా సినిమా నచ్చుతుంది' అని నటుడు బ్రహ్మాజీ చెప్పారు. దర్శకుడు శ్రీకాంత్ జి.రెడ్డి మాట్లాడుతూ, "హ్యాష్ ట్యాగ్ మెన్స్ టూ సినిమా స్టోరీతో సినిమా చేయాలనుకుంటే వీడెవరో కాంట్రవర్సీ చేయాలనుకుంటున్నాడని అందరూ అనుకున్నారు. అయితే మౌర్య నమ్మకంతో ఒప్పుకున్నారు' అని అన్నారు. 'యంగ్ టీమ్‌తో కలిసి మంచి సినిమా చేశామని అనుకుంటున్నాను' అని నిర్మాత మౌర్య సిద్ధవరం చెప్పారు.

జీవిత పాత్రలో రాధిక



రాధిక


"స్వాతి ముత్యం, స్వాతి కిరణం' లాంటి అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రాల తరువాత దర్శకుడు వెంకట సత్య చెప్పిన 'ఆపరేషన్ రావణ్' స్క్రిప్ట్ నచ్చి నటనకి ప్రాధాన్యం ఉన్న, ఎంతో హృద్యమైన జీవిత పాత్ర చేశాను' అని సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ చెప్పారు.

'పలాస 1978' చిత్రంతో విమర్శకుల ప్రశంసలు అందుకున్న హీరో రక్షిత్ అట్లూరి కొత్త చిత్రం 'ఆపరేషన్ రావణ్'. మంగళవారం జరిగిన క్యారెక్టర్ లుక్ పోస్టర్ రిలీజ్ ఈవెంట్‌లో రాధికా శరత్ కుమార్ మాట్లాడుతూ, 'దర్శకుడికి ఇది తొలి చిత్రం అయినప్పటికీ నా పాత్రని మలిచిన తీరు, చిత్రాన్ని తీర్చిదిద్దిన విధానం ఎంతగానో ఆకట్టుకుంది. తెలుగుతో పాటు ఏక కాలంలో తమిళంలో విడుదలవుతున్న ఈ చిత్రంలో పని చేయడం చాలా సంతోషంగా ఉంది' అని చెప్పారు. సుధాస్ మీడియా బ్యానర్ మీద ధ్యాన్ అట్లూరి నిర్మిస్తున్న ఈ న్యూ ఏజ్ ఏక్షన్-సస్పెన్స్ థ్రిల్లర్‌లో రక్షిత్ అట్లూరి సరసన సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటించారు. షూటింగ్ పూర్తి చేసుకుని, నిర్మాణంతర కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.

ఆర్ఆర్ఆర్ సూపర్ - జోనాథన్ మేజర్స్

ఇప్పుడు సినీ ప్రపంచంలో ఎక్కడ విన్నా.. ఆర్ఆర్ఆర్ తెలుగు సినిమా గురించే అందరూ మాట్లాడుకుంటున్నారు. ఆస్కార్ బరిలో ఉన్న ఈ సినిమాపై హాలీవుడ్ ప్రముఖులు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు. మన తెలుగు సినిమా ఖ్యాతిని శిఖరం పై కూర్చోబెట్టి, భారతీయ సినిమా సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పిందీ సినిమా. తాజాగా ఈ సినిమా చాలా బాగుందంటూ ప్రముఖ హాలీవుడ్ కథానాయకుడు జోనాథన్ మేజర్స్ కితాబివ్వడం హాట్ టాపిక్‌గా నిలిచింది.

'యాంట్-మ్యాన్ అండ్ ది వాస్ప్: క్వాంటుమానియా'లో సూపర్ విలన్ కాంగ్ ది కాంకరర్ పాత్రను పోషించిన జోనాథన్ మేజర్స్ భారతీయ చిత్రాల గురించి ఆసక్తికరమైన విషయాలను షేర్ చేసుకోవడం



'యాంట్-మ్యాన్ అండ్ ది వాస్ప్: క్వాంటుమానియా' చిత్రంలో ఒక దృశ్యం

సమ్‌థింగ్ స్పెషల్‌గా నిలిచింది. ఇటీవల భారతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, 'నేను భారతీయ సినిమాకు అభిమానిని. ఇటీవల బ్లాక్ బస్టర్ చిత్రం 'ఆర్ఆర్ఆర్' సినిమా చూశాను. ఈ సినిమా కాంగ్ ది కాంకరర్ దృష్టిని 'జయించిందని' చెప్పగలను (నవ్వుతూ). ఈ సినిమాను మూడుగంటల పాటు ఆస్వాదించగలిగాను. ఇద్దరు నటులను (జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్) తెరపై చూడటం నాకు చాలా నచ్చింది. ఇంకా అద్భుతమైన భారతీయ సినిమాలను చూడటానికి సిద్ధంగా ఉన్నాను' అని చెప్పారు.

జోనాథన్ మేజర్స్ చేసిన ఈ ప్రకటన ప్రపంచ స్థాయిలో భారతీయ సినిమాకు గౌరవాన్ని, ప్రజాదరణను పెంచిందని అనడానికి నిదర్శనం. 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని నాటు..నాటు పాట బెస్ట్ ఒరిజినల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ బరిలో నిలిచిన విషయం తెలిసిందే.

ఈనెల 17న ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషలలో 'యాంట్-మ్యాన్ మరియు ది వాస్ప్: క్వాంటుమేనియా' యాన్ ఎపిక్, సైన్స్ ఫిక్షన్ అడ్వెంచర్‌ను మార్వెల్ స్టూడియో ఇండియా ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనుంది.



బన్నీవాసు, కిరణ్ అబ్బవరం, కశ్మీర

అఖిల్ ముఖ్య అతిథిగా ప్రీ రిలీజ్

అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న సినిమా 'వినరో భాగ్యము విష్ణు కథ'. బన్నీ వాసు నిర్మాత. 'భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, 18 పేజెస్' లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జీఏ2 పిక్చర్స్ బ్యానర్లో వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై అందరిలోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

యువ కథానాయకుడు కిరణ్ అబ్బవరం హీరోగా నటించిన ఈ చిత్రంలో కశ్మీర హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రం నుండి రిలీజైన సాంగ్స్, టీజర్ అన్ని మంచి అంచనాలను క్రియేట్ చేశాయి. అలానే రీసెంట్‌గా రిలీజ్ చేసిన ట్రైలర్ ఈ సినిమాపై మరింత అంచనాలను పెంచింది. నెంబర్ నైబరింగ్ కాన్సెప్ట్‌తో వస్తున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. మహాశివరాత్రి కానుకగా ఈనెల 18న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదల కానుంది. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర బృందం మంగళవారం ప్రెస్‌మీట్‌లో చిత్రానికి సంబంధించి పలు విశేషాలను షేర్ చేసింది. ఇందులో భాగంగా సినిమా చాలా బాగా వచ్చిందని, ఈ సినిమాలో ప్రేమ, కామెడీ , థ్రిల్లింగ్ .. ఇలా అన్ని అంశాలు మిళితమై ఉన్నాయని పేర్కొంది. అలాగే కేవలం ఒక సెక్షన్ ఆడియన్స్‌ని మాత్రమే కాకుండా అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ మూవీ ఆకట్టుకుంటుందని ధీమా వ్యక్తం చేసింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఈనెల 16న నిర్వహించబోతున్నామని, ఈ వేడుకకు ముఖ్య అతిథిగా అక్కినేని అఖిల్ హాజరు కాబోతున్నట్లు ఈ సందర్భంగా చిత్ర యూనిట్ తెలియజేసింది. 'ఓ మంచి కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాం. మా బ్యానర్‌లో రాబోతున్న మరో సూపర్‌హిట్ సినిమా అనే నమ్మకంతో ఉన్నాం' అని నిర్మాత బన్నీవాసు తెలిపారు.

నవచిత్రం

ఫీల్ గుడ్ లవ్‌స్టోరీ




దివ్యాభావన, క్రిష్, ఆర్యన్ గౌర

లవ్ సాంగ్స్, పైగా మెలోడీ ట్యూన్స్‌తో ఉంటే ప్రేక్షక లోకానికి ఇట్టే నచ్చేస్తుంటాయి. అలాంటి చక్కటి మెలోడి గీతాలతో, మంచి ప్రేమ కథతో 'ఓ సాథియా' అనే చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమాకు దర్శక, నిర్మాతలిద్దరూ మహిళలే కావడం విశేషం. తన్విక జశ్విక క్రియేషన్స్ బ్యానర్‌పై చందన కట్టా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, దివ్యా భావన దర్శకత్వం వహిస్తున్నారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా డైరెక్టర్ క్రిష్ ఈ సినిమాలోని 'వెళ్లిపోయే..' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'వెళ్లిపోయే.. పాపా వెళ్లిపోయే..' అంటూ సాగిపోయే ఈ బ్రేకప్ సాంగ్‌లో యూత్ ఆడియన్స్ కనెక్ట్ అయ్యే లిరిక్స్ ఆకట్టుకుంటున్నాయి. భాస్కరభట్ల రాసిన పదాల కూర్పులో నిజమైన ప్రేమికుడి భావాలు మనసుకు హత్తుకుంటున్నాయి. రాహుల్ సిప్లిగంజ్ ఆలపించిన తీరు, సాంగ్‌కి తగ్గట్టుగా బాబా భాస్కర్ కొరియోగ్రఫీ ఈ పాటలో హైలెట్ అయ్యాయి. వినోద్ కుమార్ (విన్ను) అందించిన మ్యూజిక్ ఈ సాంగ్‌కి మేజర్ అట్రాక్షన్‌గా నిలిచింది. ఈ సాంగ్ రిలీజ్ చేసిన దర్శకుడు క్రిష్ ఈ చిత్ర యూనిట్ మొత్తానికి బెస్ట్ విషెస్ చెప్పారు. సాంగ్ చాలా బాగా వచ్చిందని, ఈ సినిమా సక్సెస్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు.

'ఓ సాథియా' అంటూ ఫీల్ గుడ్ లవ్ స్టోరీతో రాబోతున్న ఈ సినిమాలో ఆర్యన్ గౌర, మిష్టి చక్రవర్తి హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. గతంలో రచయిత విజయేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్, మణిశర్మ విడుదల చేసిన 'ఓ సాథియా' టైటిల్ సాంగ్‌కు సోషల్ మీడియాలో విశేషమైన స్పందన లభించగా, లేటెస్ట్‌గా డైరెక్టర్ క్రిష్ వదిలిన 'వెళ్లిపోయే' సాంగ్ యూత్ ఆడియన్స్‌కి ఎంతో బాగా కనెక్ట్ అవుతూ యమ స్పీడుగా వ్యూస్ రాబడుతోంది. అతిత్వరలో ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు.

మనసు మనసుతో..



పార్వతీశం, జష్విక

'కేరింత' ఫేమ్ పార్వతీశం, జష్విక జంటగా నటిస్తున్న చిత్రం 'తెలుసా మనసా'. న్యూ ఏజ్ ప్లాటోనిక్ లవ్‌స్టోరీగా ఈ చిత్రాన్ని శ్రీ బాలాజీ పిక్చర్స్ బ్యానర్‌పై వర్షా ముండాడ, మాధవి నిర్మించారు. వైభవ్ దర్శకుడు. పార్వతీశం పల్లెటూర్లో బెలూన్స్ అమ్ముకునే కుర్రాడు మల్లి బాబు పాత్రలో నటించారు. హెల్త్ అసిస్టెంట్ సుజాత పాత్రలో జష్విక నటించింది. వారిద్దరికీ ఒకరంటే ఒకరికి చెప్పలేనంత ప్రేమ ఉంటుంది. కానీ దాన్ని బయటకు చెప్పుకోలేరు. మరీ ముఖ్యంగా మల్లిబాబు అయితే పలు సందర్భాల్లో సుజాతకు తన ప్రేమను చెప్పటానికి ప్రయత్నించి చెప్పలేకపోతాడు. అయితే ఇద్దరూ అనుకోని కారణాలతో దూరమవుతారు. మరి వాళ్లిద్దరూ కలుసుకున్నారా? లేదా అనేది ఈ సినిమా కథాంశం.

మంగళవారం ఈ సినిమా నుంచి 'మనసు మనసుతో..' అనే మెలోడి సాంగ్ విడుదలైంది. 'వాల్తేరు వీరయ్య'తో సెన్సేషనల్ హిట్ కొట్టిన దర్శకుడు బాబీ కొల్లి ఈ పాటను విడుదల చేసి, సినిమా మంచి విజయం సాధించాలని చిత్ర యూనిట్‌కి అభినందనలు తెలిపారు.

గోపీ సుందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మరోసారి ఈ పాటలో ఆయన తనదైన మార్క్ చూపించారు. వాలెంటైన్స్ డే సందర్భంగా.. నిజమైన ప్రేమలోని లోతును ఆవిష్కరించేలా, హృదయానికి హత్తుకునేలా ఈ పాట ఉంది. వనమాలి రాసిన ఈ పాటను శ్రీకృష్ణ అద్భుతంగా ఆలపించారు. ప్రసాద్ ఈదర సినిమాటోగ్రఫీ ఈ పాటకు మరింత అందాన్నిచ్చింది. డెబ్యూ డైరెక్టర్ వైభవ్ ఈ చిత్రాన్ని న్యూ ఏజ్ లవ్‌స్టోరీగా అద్భుతంగా మలుస్తున్నారని, త్వరలోనే మరిన్ని విషయాలను తెలియజేస్తామని మేకర్స్ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.